ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త


ఇజ్రాయెల్ దాడుల్లో హెజ్బుల్లా చీఫ్ హతం

నేరం రుజువైతే మాజీ ప్రిన్సిపాల్‌కు ఉరిశిక్షే.. 5


హైదరాబాద్ fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

29-9-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 242 పేజీలు: 10+4 వెల: 8.00


# ఏఐతో సత్వర 'న్యాయం'



శనివారం నల్సార్ వర్సిటీ స్నాతకోత్సవంలో విద్యార్థులకు మెడల్స్ అందజేస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము. చిత్రంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సిఎం రేవంత్, హైకోర్టు సిజె అలోక్ అరాధే, వర్సిటీ విసి శ్రీకృష్ణదేవరావు

## అఘాయిత్యాల నివారణకు మహిళా లాయర్లతో నేషనల్ నెట్‌వర్క్

## నల్సార్ వర్సిటీ స్నాతకోత్సవంలో ప్రసంగించిన రాష్ట్రపతి ముర్ము

## కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, సిఎం రేవంత్, హైకోర్టు సిజె అలోక్ అరాధే, నల్సార్ విసి శ్రీకృష్ణదేవరావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్28:** ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం సాంకేతికంగా ఎన్నోమార్పులు వస్తున్నాయని న్యాయ వ్యవస్థ కూడా కృతిమ మేథ(ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)ను మరింత ఉపయోగించుకొని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ధనికుడితో పోలిస్తే పేదవాడు న్యాయం పొందడం లేదని మెరుగైన సమాజం కోసం ఈ విధానంలో మార్పు రావాలని రాష్ట్రపతి అన్నారు. దేశంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టడంతో >>2



శనివారం సచివాలయంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డులపై నిర్వహించిన సమీక్షలో మాట్లాడుతున్న సిఎం రేవంత్. చిత్రంలో మంత్రులు ఉత్తమ్ కుమార్, దామోదర, పొంగులేటి

# కుటుంబ 'కార్డు'లో మహిళే యజమాని

## ఒకే కార్డులో రేషన్, ఆరోగ్య, ఇతర పథకాల వివరాలు

## ప్రస్తుత డేటా ఆధారంగా కుటుంబాల నిర్ధారణ

## అక్టోబర్ 3 నుంచి పైలట్‌గా క్షేత్రస్థాయి పరిశీలన

## ఫ్యామిలీ డిజిటల్ కార్డులపై సిఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబర్ 28:** కుటుంబ డిజిటల్ కార్డులో మహిళనే ఇంటి యజమానిగా గుర్తించాలని, ఇతర కుటుంబ సభ్యుల పేర్లు,వారి వివరాలు కార్డు వెనుక ఉంచాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డులకు(ఎఫ్‌డిసి) సంబంధించి సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ >>2



## పార్టీ సభ్యత్వ లక్ష్యం

# 15 రోజుల్లో పూర్తి చేయాలి

## పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలకు బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా దిశానిర్దేశం

**హైదరాబాద్, సెప్టెంబరు 28 ప్రభాతవార్త:** తెలంగాణలో సభ్యత్వ నమోదును లక్ష్యానికి మించి చేరుకోవాలని బిజెపి జాతీయ అధ్యక్షులు, కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి జెపి నడ్డా పార్టీ శ్రేణులకు దిశా నిర్ధేశనం చేశారు. శనివారం బేగంపేట హరిత ప్లాజాలో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు అయ్యారు. పార్టీ సభ్యత్వ నమోదుపై దేశ వ్యాప్తంగా పర్యటనలు చేస్తున్న నడ్డా శనివారం సాయంత్రం రాష్ట్రానికి వచ్చారు. పాట్నా నుంచి ప్రత్యేక విమానంలో బేగంపేట విమానశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా విమానశ్రయంలో నడ్డాకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌తో పాటు పలువురు నేతలు ఘనస్వాగతం పలికారు. అనంతరం పార్టీ ఎంపిలు, ఎమ్మెల్యేలు, పోటీ చేసిన ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులతో పాటు రాష్ట్ర పధాధికారులతో భేటి అయ్యారు. రాష్ట్రంలో జరుగుతున్న పార్టీ సభ్యత్వ నమోదుపై ఆరా తీశారు. తెలంగాణలో 50లక్షలసభ్యత్వ నమోదును >>2

## 2026 జూన్ లోపు మూసీలో

# మంచినీరు

## ఈ నదికి పూర్వవైభవం తెస్తాం

## నీటి శుద్ధికి రూ.3,800 కోట్ల ఖర్చు

## బాధితులకు డబుల్‌బెడ్ ఇళ్లు: దానకిషోర్

## చెరువులు, నాలాలను కాపాడటమే హైడ్రా లక్ష్యం

## అమీన్‌పూర్‌లో వేలాది ఎకరాలు ఆక్రమణ: రంగనాథ్



శనివారం హైదరాబాద్‌లో మూసీ ప్రాజెక్టు వివరాలను మీడియాకు వెల్లడిస్తున్న దాన కిషోర్, రంగనాథ్

**హైదరాబాద్, సెప్టెంబరు 28 ప్రభాత వార్త:** 2026 జూన్ నాటికి మూసీలో మంచి నీళ్లు ప్రవహించేలా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని పురపాలక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ,మూసీరివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరక్టర్(ఎండి) దానకిషోర్ స్పష్టం చేశారు. మూసీ నీటిశుద్ధికోసం రూ.3800 కోట్లు ఖర్చు చేయ నున్నామని, మూసీ నిర్వాసితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని దాన కిషోర్ తెలిపారు. శనివారం సచివాలయంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో కలిసి మూసి ప్రాజెక్టు సంబంధించిన వివరాలు, నిర్వాసితుల తరలింపు, బాధితుల ఆందోళన తదితర అంశాలపై మీడియాతో మాట్లాడారు. గతంలో మూసికి వరదలు భారీగా వచ్చేవి, అప్పట్లోనూ నిర్వాసితులను తరలించాలన్నారు. గతంలో మూసి సుందరీకరణకు సంబంధించి ఇంజనీరింగ్ నిపుణులు మోక్షగుండం విశ్వేశ్వరయ్య పలు సూచనలు చేశారన్నారు. ఇటీవల ఖైరతాబాద్‌లో 20 నిమిషాల్లో తొమ్మిది సెంటీమటర్ల వర్షపాతం నమోదు అయిందన్నారు. చిన్న వర్షాలకే హైదరాబాద్ ముంపుకు గురౌతుందన్నారు. నగరంలో ప్రస్తుత జనాభా కోటికిపైగా ఉందన్నారు. మూసి పరివాహక ప్రాంతం మురికికూపలంగా మారిందన్నారు. దాన్ని మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మూసికి వరదలు వస్తే ఇబ్బందులు పడేది ప్రజలేనని, కుంచించుకుపోయిన మూసిని విస్తరించడమే తమ లక్ష్యం అన్నారు. మూసి సుందీరకరణ ద్వారా ఉద్యోగాలు వస్తాయన్నారు. మూసి పరిధిలోని ఎమ్మెల్యేలను తీసుకుని క్షేత్ర స్థాయిలో పర్యటనలు చేయనున్నట్లు వెల్లడించారు. 2030 నాటికి హైదరాబాద్ ఆర్థిక వ్యవస్థ >>2



# కమిషన్‌కు తప్పుడు సమాచారమా?

## ఇంగ్లీషు రాకుండానే పెద్దపోస్టుల్లోకి వచ్చారా?

## తప్పుదోవపట్టిస్తే సహించను

## కాళేశ్వరం మాజీ ఇఎన్‌సి వెంకటేశ్వర్లుపై జస్టిస్ ఘోష్ తీవ్ర ఆగ్రహం


## విచారణలో వెంకటేశ్వర్లు సరైన సమాధానం ఇవ్వలేదన్న ఘోష్

**హైదరాబాద్, సెప్టెంబర్ 28,ప్రభాతవార్త:** సిడిఒ సిఇ సలహామేరకు సీకెంట్ పైల్స్ పద్ధతిలో మేడిగడ్డ బ్యారేజి పునాది నిర్మాణాలు చేపట్టామని కాళేశ్వరం మాజీ ఇఎన్‌సి నల్ల వెంకటేశ్వర్లు చెప్పడంతో కాళేశ్వరంపై విచారణ జరుపుతున్న జస్టిస్ ఘోష్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం బిఆర్‌కెభవన్‌లో మేడిగడ్డ ఆనకట్ట నిర్మాణంలో జరిగిన అవకతవకలపై జస్టిస్ పిసి ఘోష్ జరపుతున్న విచారణకు మాజీ ఇఎన్‌సి నల్ల వెంకటేశ్వర్లు హాజరై సుందిళ్ళ అన్నారం సైట్లు గ్రావీటిద్వారా నీరు ఇచ్చేందుకోసం మార్పుచేశామని వివరించారు. ఇ ఎన్ సి వెంకటేశ్వర్లు విచారణ ప్రారంభం నుంచి తడబడుతూ సమాధానం ఇచ్చారు.మేడిగడ్డకు సంబంధించిన సాంకేతిక అంశాలపై ఆయనను అడిగిన ప్రశ్నలకు వెంకటేశ్వర్లు నేరుగా సమాధానం ఇవ్వకుండా జస్టిస్‌ను అయోమయంకు గురిచేశారు.దీనితో ఒక దశలో జస్టిస్ జోక్యం >>2






# చదువు మహా 'భారం'!




## ఇంటర్‌కే లక్షల్లో ఖర్చు

## ఆస్తులు అమ్ము'కొంటే'నే కాలేజీలోకి!

## హైదరాబాద్ కార్పొరేట్ కాలేజీల్లో మరింత ఘోరం

## భారీ ఫీజులు మోసే కొత్తకొత్త కోర్సులు

**హైదరాబాద్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్మీడియట్ విద్య చాలా కాస్టలీగా మారిపోయింది. ఇంటర్ విద్య పూర్తి కావడానికి లక్షల్లోన ఖర్చు చేయాల్సి వస్తోంది. ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీల్లో ఇంటర్మీడియట్ కోర్సు పూర్తి చేయడానికి సుమారు రూ. 10 లక్షల వరకు ఖర్చు అవుతోంది. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మాత్రం పైసా ఖర్చు లేకుండా ఇంటర్ విద్యను ప్రభుత్వం అందిస్తుంటే.. ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీల్లో చదివించాలంటే లక్షలు ఖర్చు చేయాల్సి వస్తోంది. వాస్తవానికి ప్రభుత్వం ఇంటర్మీడియట్ విద్యకి సంబంధించిన ట్యూషన్ ఫీజును నిర్ణయించినప్పటికీ.. దానిని ఏ ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీ కూడా అమలు చేయడంలేదు. రాష్ట్రంలో ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీలు సుమారు 1450కి పైగా ఉంటాయి. వాటిలో 350 వరకు కార్పొరేట్ కాలేజీలు కొనసాగుతుండగా.. మరో 1100 వరకు ప్రైవేటు జూనియర్ కాలేజీలు కొనసాగుతున్నాయి. ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో ఏడాదికి ఫీజులు రూ. 30వేల నుంచి రూ. లక్ష వరకు కొనసాగుతున్నాయి. అదే కార్పొరేట్ కాలేజీల్లో డే స్కాలర్ అయితే రూ.1.20 లక్షల నుంచి రూ.2 లక్షల వరకు వసూలు చేస్తున్నారు. ఇక రెసిడెన్షియల్ పేరుతో కొనసాగుతున్న ప్రైవేటు, కార్పొరేటన జూనియర్ కాలేజీల్లో ఇంటర్ విద్యను చదివించాలంటే.. తల్లిదండ్రులు తమ ఆస్తులను అమ్ముకోవల్సిన పరిస్థితి నెలకొంది. రెసిడెన్షియల్ పేరుతో కొనసాగే కార్పొరేట్ జూనియర్ కాలేజీల్లో ఫీజులు ఏడాదికి రూ. 2లక్షల నుంచి 5 లక్షల వరకు వసూలు చేస్తున్నారు. వాటిలో >>2

## భద్రతా మండలిలో భారత్ శాశ్వత సభ్యత్వ డిమాండ్‌కు పెరుగుతున్న మద్దతు 5



శనివారం బొల్లారం రాష్ట్రపతి నిలయంలో ఏర్పాటు చేసిన హస్తకళలను తిలకిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# ఎఐతో సత్వర 'న్యాయం'

>> పాటు అలాంటి ఉదంతాల్లో... కేసుల సత్వర పరిష్కారం దిశగా జాతీయ స్థాయిలో నెట్‌వర్క్ ఉండాలని ఆమె స్పష్టం చేశారు. నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన 21 స్నాతకోత్సవంలో ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ న్యాయవాదులు అట్టడుగు వర్గాలకు సామాజిక న్యాయం అందించడంపై ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. నిబద్ధత,పారదర్శకంగా పనిచేస్తే న్యాయవాద వృత్తిలో ఎంతో ఎత్తుకు ఎదగొచ్చని ముర్ము తెలిపారు. చంద్రగుప్త మౌర్య కాలంలోనే ఆయన మంత్రి చాణక్యుడు తన ప్రసిద్ధ గ్రంథం అర్థశాస్త్రంలో ప్రతి 10 గ్రామాలకు ముగ్గురు న్యాయమూర్తుల బెంచ్ ఉండాలని చెప్పారని, అర్థశాస్త్రంలో సామాజిక న్యాయం గురించి ఎన్నో అంశాలు ప్రస్తావించారన్నారు. కేసులు పరిష్కారం అయ్యే వరకు జడ్జీలు,పిటిషనర్ల మధ్య ఎలాంటి ప్రైవేట్ సంభాషణలు ఉండకూడదని చెప్పారన్నారు. మన దేశంలో న్యాయ సంప్రదాయాలు ఎంతో ఉన్నతమైన్నదని, న్యాయం కోసం మహాత్ముడు పోరాటం చేశారన్నారు. పేద రైతులకు ఇండిగో వ్యాపారుల నుంచి జరుగుతున్న అన్యాయాన్ని వ్యతిరేకిస్తూ చంపారన్ ఉద్యమాన్ని చేపట్టారని గుర్తు చేశారు. స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజి న్యాయబద్ధంగా సత్యాగ్రహ దీక్ష చేసి ఆదర్శంగా నిలిచారని ముర్ము అన్నారు. నల్సార్ విశ్వవిద్యాలయం కృతిమ మేధను ఒక అధ్యయనాంశంగా గుర్తించి, ఈ రంగంపై దృష్టి సారించడం సంతోషదాయకమన్నారు. ఇక్కడ జంతు న్యాయ కేంద్రం(అనిమల్ లా సెంటర్) ఏర్పాటు తనకెంతో సంతోషం కలిగించిందని, దాదాపు రెండు దశాబ్దాల కిందట నేను ఒడిషా మత్స్య-జంతు వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేసిన రోజులు నాకు గుర్తుకొస్తున్నాయన్నారు.

**బేగంపేట ఎయిర్‌పోర్టులో గవర్నర్,సిఎం,మంత్రులు,అధికారులు ఘనస్వాగతం**

నల్సార్ విశ్వవిద్యాలయానికి చేరుకున్న రాష్ట్రపతికి సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పిఎస్ నరసింహ, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, నల్సార్ వైస్ చాన్స్‌లర్ శ్రీకృష్ణదేవరావు స్వాగతం పలికారు. నల్సార్ విశ్వవిద్యాలయంలో పిహెచ్‌డి,ఎల్ఎల్ఎంలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు రాష్ట్రపతి చేతుల మీదుగా బంగారు పతకాలు అందించారు. అంతకు ముందు ఉదయం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్నారు. బేగంపేట విమానాశ్రయంలో రాష్ట్రపతికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ,సిఎం రేవంత్‌రెడ్డి,మంత్రులు పొన్నం ప్రభాకర్,సీతక్క,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డిజిపి జితేందర్,నగర మేయర్ గద్వాల విజయలక్ష్మీ ఘన స్వాగతం పలికారు. తర్వాత బేగంపేట విమానాశ్రయం నుంచి రాష్ట్రపతి నేరుగా శామీర్‌పేటలోని నల్సార్ విశ్వవిద్యాలయానికి బయల్దేరారు.

**రాష్ట్రపతి నిలయంలో భారతీయ కళా మహోత్సవ్**

నల్సార్ స్నాతకోత్సవంలో పాల్గొన్న తర్వాత రాష్ట్రపతి నేరుగా బొల్లారంలోని రాష్ట్రపతి నిలయానికి చేరుకుని సాయంత్రం నాలుగు గంటలకు భారతీయ కళా మహోత్సవ్-2024 కార్యక్రమాన్ని ప్రారంభించారు. సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 6వ తేదీ వరకు ఈ మహోత్సవాలు జరగనున్నాయి. ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖ,సాంస్కృతిక మంత్రిత్వ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కళా మహోత్సవాలను రాష్ట్రపతి ప్రారంభించారు.రాష్ట్రపతితో పాటు పది మందికి పైగా ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈశాన్య రాష్ట్రాల సంస్కృతి,సంప్రదాయాలు అద్దం పట్టేలా రాష్ట్రపతి సమక్షంలో కళాకారులు నృత్య,కళారూపాలు ప్రదర్శించారు. తర్వాత ఆమె బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకుని ప్రత్యేక విమానంలో తిరిగి ఢిల్లీకి వెళ్లారు.

## మహిళే యజమాని

>> సందర్భంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డులపై ఈనెల 25వ తేదీ నుంచి 27వ తేదీ వరకు రాజస్థాన్, హర్యానా, కర్ణాటక, మహారాష్ట్రల్లో పర్యటించిన అధికారులు చేసిన అధ్యయనంపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. కార్డుల రూపకల్పనలో ఆయా రాష్ట్రాలు సేకరించిన వివరాలు,కార్డులతో కలిగే ప్రయోజనాలు,లోపాలను అధికారులు వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,ఫ్యామిలీ డిజిటల్ కార్డుల రూపకల్పనపై అధికారులకు పలు ఆదేశాలు,సూచనలు ఇచ్చారు. ప్రస్తుతం ఉన్న రేషన్,రాజీవ్ ఆరోగ్యశ్రీ,ఇటీ,వ్యవసాయం,ఇతర సంక్షేమ పథకాల్లోని డాటా ఆధారంగా కుటుంబాల నిర్ధారణ చేయాలని సూచించారు.ఇతర రాష్ట్రాల కార్డుల రూపకల్పన జారీలో ఉన్న మేలైన అంశాలను స్వీకరించాలని,లోపాలను పరిష్కరించాలన్నారు. బ్యాంకు ఖాతాలు, పాన్‌కార్డుల వంటి అనవసర సమాచారం సేకరించాల్సిన పని లేదన్నారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డులకు సమాచార సేకరణ,వాటిల్లో ఏం పొందుపర్చాలి. అప్‌డేట్‌కు సంబంధించిన వివరాలను నివేదిక రూపంలో ఆదివారం సాయంత్రంలోగా మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి,దామోదర రాజనరసింహాలతో కూడిన మంత్రివర్గ ఉపసంఘానికి అందజేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మంత్రివర్గ ఉపసంఘం సూచనల మేరకు అందులో జత చేయాల్సిన,తొలగించాల్సిన అంశాలను సమగ్ర జాబితా రూపొందించాలని సూచించారు. 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో రెండు ప్రాంతాలు ఒక గ్రామీణ,ఒక పట్టణ ప్రాంతాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయాలని సిఎం సూచించారు. పూర్తిగా గ్రామీణ ప్రాంతాలున్న నియోజకవర్గాలలో రెండు గ్రామాలు,పూర్తిగా పట్టణ,నగర ప్రాంతాలు ఉన్న నియోజకవర్గాలలో రెండు వార్డులు, డివిజన్లను ఎంపిక చేస్తారు) కుటుంబాల నిర్ధారణ, ఫ్యామిలీ డిజిటల్ కార్డుల వివరాలకు సంబంధించి అందుబాటులో ఉన్న డాటా ఆధారంగా అక్టోబర్ 3వ తేదీ నుంచి పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి (డోర్ టు డోర్) పరిశీలన చేయించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. ప్రతి ఉమ్మడి జిల్లాకు ఇటీవల వరదల సమయంలో వేసిన సీనియర్ అధికారులను పర్యవేక్షకులుగా నియమించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. సమీక్షలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దామోదర రాజనరసింహ, పొన్నం ప్రభాకర్,ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి,రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శులు అజిత్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సిఎం కార్యదర్శులు సంగీత సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మూసీలో మంచినీరు

>> 250 బిలియన్ డాలర్లకు చేరుతుందన్నారు. మూసిలోకి వచ్చే నీటిని శుద్ధి చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. మూసి రివర్ ఫ్రంట్ పక్కనే పార్కులు, పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేస్తామన్నారు. 55కిలోమీటర్ల పొడవైన ఈస్ట్‌వెస్ కారిడార్లు నిర్మిస్తామన్నారు. దీంతో నగరంలోన ట్రాఫిక్ తగ్గుతుందన్నారు. మూడు నెలల క్రితం మూసి రివర్ ఫ్రంట్ కార్పోరేషన్ అధికారులు 55 కిలోమీటర్ల డ్రోన్ సర్వే చేసి దాదాపు 10,600 ఇళ్లు, నిర్మాణాలు, బఫర్ జోన్, రివర్‌బెడ్‌లో ఉన్నాయని గుర్తించాయన్నారు. ఏదో ఒక రోజు వారిని ఖాళీ చేయించాల్సిందే అన్నారు. నిర్వాసితుల కోసం హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశామన్నారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు కేటాయిస్తామన్నారు. ఒక్కో కుటుంబానికి రూ.25లక్షల నుంచి రూ.30లక్షల విలువ చేసే ఇళ్లు ఇస్తున్నామన్నారు. నిర్వాసితులను ఎవరిని బలవంతంగా తరలించడం లేదన్నారు. వారితో సామరస్యంగా మాట్లాడే డబుల్ బెడ్ రూం ఇళ్లకు తరలిస్తున్నామన్నారు. నిర్వాసితుల్లో 90శాతం మంది ఖాళీ చేసేందుకు సుముఖత వ్యక్తం చేస్తున్నామన్నారు. మూసి నిర్వాసితుల్లో ఎవరికైనా పట్టాలు ఉంటే రెట్టింపు ధర ఇస్తున్నామన్నారు.

**ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించే బాధ్యత హైడ్రాకు ఉంది : కమిషనర్ రంగనాథ్**

ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించే బాధ్యత హైడ్రాకు ఉందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. కొన్ని కట్టడాలు కూల్చితే హైడ్రా బాగా పనిచేస్తుందని అన్నారు. ఇప్పుడు మాత్రం తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. తాము అక్రమ కట్టడాలను మాత్రమే కూల్చామన్నారు. అమీన్‌పూర్‌లో ప్రభుత్వం భూములు పెద్దఎత్తున అన్యాక్రాంతం అయ్యాయన్నారు. అమీన్‌పూర్‌లో ఒక ఆసుపత్రిపై అధికారులు గతంలో చర్యలు తీసుకున్నా మళ్లీ నిర్మించారన్నారు. ఆ ఆసుపత్రిని కూల్చిన సమయంలో అందులో రోగులు ఎవరూ లేరు అన్నారు. వీడియోను కూడా రికార్డు చేశామన్నారు. ఎన్‌కన్వెన్షన్ కూల్చివేశామని, దాని పక్కన ఉన్న గుడిసెలను కూల్చలేదన్నారు. ప్రలజు నివసిస్తున్న భవనాలను ఎక్కడా కూల్చలేదన్నారు. ముందస్తు సమచారం ఇచ్చినా కొందరు ఖాళీ చేయడంలేదన్నారు. సరైన సమయం ఇచ్చిన తరువాత ఆక్రమణలను కూల్చివేస్తున్నామన్నారు. ఇటీవల కుకట్‌పల్లి నల్ల చెరువులో ఆక్రమణలు కూల్చివేశామన్నారు. పేదలు, మద్యతరగతి ప్రజలు చెరువులు ఆక్రమించరు. అక్రమ కట్టడాల వెనుక పెద్దవాళ్లు ఉన్నారన్నారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకే ముఖ్యమంత్రి హైడ్రాను తీసుకునివచ్చారన్నారు. చెరువులు, నాలాలు కబ్జా చేస్తుంటే చూస్తూ ఊరుకోం అన్నారు. ఇప్పుడు కాకపోతే, ఇకెప్పుడు చెరువులు, నాలాలను కాపాడుకోలేం అన్నారు. పేదలకు ఇబ్బంది చేయాలనేది హైడ్రా అభిమతం కాదన్నారు. ఓవైసి, మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డికి చెందిన కాలేజీలపై ఫిర్యాదుల వచ్చాయి. విద్యాసంవత్సరం నష్టపోతారనే వాటిపై చర్యలు తీసుకోవడం లేదన్నారు. విపత్తు నిర్వహణ, ఆస్తుల పరిరక్షణ హైడ్రా బాధ్యత అన్నారు. హైడ్రాను బూచిగా చూపించి ప్రజలను భయపెడితే భవిష్యత్తు తరాలకు నష్టం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు హైడ్రా వల్ల ఎవరూ ఆత్మహత్య చేసుకోలేదన్నారు. కొందరి తప్పుడు ప్రచారం చేయడం వల్లే బుచ్చమ్మ అనే మహిళా ఆత్మహత్య చేసుకుతందన్నారు. తాము ఇప్పటి వరకు బుచ్చమ్మ జోలికి వెళ్లలలేదన్నారు. హైడ్రాపై చెరువులు, ప్రభుత్వ భూములను కాపాడలేరు అన్నారు. జన్వాడం ఫాంహౌజ్ స్పందించారు. జన్వాడపై తాను మాట్లాడబోనని, అది 111 జిఓ పరిధిలో ఉందని, 111జిఓ హైడ్రా పరిధిలోకి రాదు అన్నారు. జన్వాడ ఫాంహౌజ్‌ను కూల్చడం లేదన్నారు.హైడ్రాను, ప్రభుత్వాన్ని ఓవైసీ ఛాలెంజ్ చేస్తున్నారని మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు నో కామెంట్ అంటూ సమాధానం ఇచ్చారు. తమ టార్గెట్ పెద్దవాళ్లేనని, విల్లాస్‌లలో ఉన్నది చిన్నవాళ్లే కావోచ్చు, కానీ వాటి వెనుక పెద్ద వాళ్లు ఉన్నారన్నారు. బ్యాంకు వాళ్లు ఫీల్డ్ వెరిఫికేషన్ లోన్లు ఇచ్చారని, అక్రమార్కులను వదిలేస్తే సిటీలో కోటి మంది మునిగే ముప్పు ఉందన్నారు. రోజుకు లక్ష రూపాయల బిజినెస్ చేసే వ్యక్తి బాధితుడిలా చెప్పుకుంటున్నారన్నారు. నోటీసులు ఇచ్చిన తరువాత పట్టించుకోవడం లేదని, కూల్చిన తరువాత నోటీసులు ఇవ్వడం లేదని ఆందోళనలు చేస్తున్నారన్నారు.

## బొజ్జా రాహుల్ మాతృమూర్తి విజయభారతి కన్నుమూత

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబర్28:** ప్రముఖ రచయిత్రి,ఐఎఎస్ అధికారి బొజ్జా రహుల్ మాతృమూర్తి,పౌరహక్కుల నేత బొజ్జాతారకం సతీమణి బి.విజయభారతి కన్నుమూశారు. విజయభారతి మరణంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంతాపం తెలిపారు. ప్రముఖ రచయిత దివంతగత బోయి భీమన్న కుమార్తె అయిన విజయభారతి తెలుగు ఆకాడమీ డిప్యూటీ డైరెక్టర్‌గా సేవలు అందించడంతో పాటు ప్రాచీన సాహిత్య కోశం,ఆధునిక సాహిత్య కోశం వెలువరించారని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. సాహితీ రంగానికి ఆమె చేసిన సేవలు అపారమైనవని సిఎం తెలిపారు. రాహుల్ బొజ్జాతోపాటు వారి కుటుంబ సభ్యులకు సిఎం సానుభూతిని తెలియజేశారు. బిఆర్ఎస్ అధినేత,మాజీ సిఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావు కూడా విజయభారతి మరణంపై సంతాపం తెలిపారు.

## పార్టీ సభ్యత్వ లక్ష్యం 15 రోజుల్లో పూర్తి చేయాలి

>> లక్ష్యంగా నిర్ధారించుకోగా, లక్ష్యానికి మించి సభ్యత్వ నమోదు కావాలని సూచించారు. లోకసభ ఎన్నికల్లో రాష్ట్రం నుంచి 77లక్షల ఓట్లు, 8 సీనట్లు వచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. 77లక్షల ఓట్లు వచ్చినప్పుడు 50లక్షల సభ్యత్వ నమోదు అంత కష్టం కాదన్నారు. అన్ని వర్గాలను కలిసి సభ్యత్వం తీసుకోవాలన్నారు. అత్యధిక సభ్యత్వం నమోదు చేయించిన వారికే పదవులు దక్కుతాయని స్పష్టం చేశారు. 15 రోజుల్లో నిర్దేశించుకున్న సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. సభ్యత్వ నమోదుతో పాటు స్థానిక సమస్యలపై పోరాటం చేయాలని దిశానిర్దేశనం చేశారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితి, పార్టీ బలోపేతం తీసుకోవాల్సిన అంశాలపై జెపి నడ్డా ఆరా తీశారు.



జమ్మూలో శనివారం జరిగిన ఎన్నికల సభలో ప్రధాని మోడీకి జ్ఞాపికను అందజేస్తున్న దృశ్యం

# చదువు మహా 'భారం'!

>> నీట్ పేరుతో, జేఈఈ మెయిన్, అడ్వాన్స్‌డ్ పేరుతో, సీఈవో పేరుతో, ఏసీ ఉందనే పేరుతో లక్షలు వసూలు చేస్తున్నారు. ఇలా ఇంటర్ కోర్సు పూర్తి చేసే సరికి రూ. 10 లక్షలు ఖర్చు చేయాల్సి వస్తోంది. దేశంలోనే ఇంటర్ విద్యకు ఎక్కువగా ఫీజు వసూలు చేస్తున్నది హైదరాబాద్‌లోని కార్పొరేట్ కాలేజీలేవనే వాదన ఉంది.

**ట్యూషన్ ఫీజును నిర్ణయించిన ప్రభుత్వం..**

రాష్ట్రంలోని జూనియర్ కాలేజీల్లో ట్యూషన్ ఫీజు ఎంతవసూలు చేయాలనేది చాలా ఎళ్ల క్రితం నిర్ణయించింది ఇంటర్ బోర్డు. ఇంటర్ మొదటి సంవత్సరం వారికి రూ.1940.. ద్వితీయ సంవత్సరం వారికి రూ. 1980 వసూలు చేయాలని నిర్ణయించారు. ఇలా నిర్ణయించిన తరువాత ప్రతి ఏడాది ఈ ఫీజును 10 శాతం పెంచాలని ఇంటర్‌బోర్డు నిబంధనల్లో ఉంది. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు 10శాతం పెంపును అమలు చేయడం లేదు. అయితే రాష్ట్రంలోని ఏ ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీలు కూడా వీటిని వసూలు చేయడం లేదు. ఇంటర్ బోర్డు నిర్ణయించిన ఫీజును వసూలు చేస్తే తమ కాలేజీలను కొనసాగించలేమని కాలేజీల యాజమాన్యాలు చెబుతున్నాయి. అందుకే తమ ఇష్టానుసారం ఫీజులను వసూలు చేస్తున్నాయి. అయితే ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో మాత్రం ఇంటర్ విద్యను పూర్తిగా ఉచితంగా అందిస్తున్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చేరిన విద్యార్థులకి ఉచితం పుస్తకాలను అందించడమే కాకుండా.. వారి పరీక్ష ఫీజును సైతం ప్రభుత్వమే భరిస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో 424 ప్రభుత్వ జూనియర్ కాలేజీలు కొనసాగుతున్నాయి. వాటిలో 1.60 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం చదువుతున్నారు. ఇక రాష్ట్రంలో ఉన్న 10 లక్షల మంది విద్యార్థుల్లో 1.60 లక్షల మంది పోను మిగిలిన 8.40 లక్షల మంది 1150 ప్రైవేటు, కార్పొరేట్ కాలేజీల్లో చదువుతున్నారు. వారిలో 60 శాతానికి పైగా 350 కార్పొరేట్ కాలేజీల్లో చదువుతుండగా.. మిగిలిన 40 శాతం మంది విద్యార్థులు ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో చదువుతున్నారు.

**ఫీజులపై ప్రతిపాదనలు పెట్టిన ప్రైవేటు జూనియర్ కాలేజీలు..**

రాష్ట్రంలోని ప్రైవేటు జూనియర్ కాలేజీల యాజమాన్యాల సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి ఫీజులపై ప్రతిపాదనలు సమర్పించింది. గ్రామీణ ప్రాంతాల్లోని జూనియర్ కాలేజీలకి ఏడాదికి రూ. 30వేల నుంచి రూ. 40వేలు నిర్ణయించాలని.. మున్సిపాలిటీల్లో ఏడాదికి రూ. 40వేల నుంచి రూ. 50 వేల వరకు ఉండాలని.. అలాగే కార్పొరేషన్ల పరిధిలో అయితే ఏడాదికి రూ. 50వేల నుంచి రూ. 60 వేల వరకు నిర్ణయించాలని.. ప్రస్తుతం నిర్ణయించిన ట్యూషన్ ఫీజు మొదటి సంవత్సరానికి రూ. 1940, ద్వితీయ సంవత్సరానికి రూ. 1980 సరిపోదని యాజమాన్యాలు ప్రభుత్వానికి ప్రతిపాదనలను గత మూడేళ్ల క్రితం సమర్పించాయి. కానీ ఇప్పటి వరకు ప్రభుత్వం వాటిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు.

## తమిళ ఉపముఖ్యమంత్రిగా ఉదయనిధి స్టాలిన్

**చెన్నై, సెప్టెంబరు 29:** తమిళనాడు మంత్రివర్గాన్ని ముఖ్యమంత్రి స్టాలిన్ పునర్వ్యవస్థీకరిస్తున్నారు. కుమారుడు ఉదయనిధి స్టాలిన్‌కు పదోన్నతి లభించింది. ఉప ముఖ్యమంత్రిగా ఉదయనిధికి బాధ్యతలు అప్పగిస్తున్నారు. డిఎంకె రాజకీయాల్లో ఇక స్టాలిన్ వారసునిగా ఉదయనిధి ప్రకాశించనున్నట్లు పార్టీ కేడర్‌భావిస్తోంది. స్టాలిన్‌ప్రతిపాదనలకు గవర్నర్ రవి శనివారం ఆమోదం తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం ఉదయనిధి ప్రమాణస్వీకారంచేస్తారు. మనీలాండరింగ్‌కేసులో జైలుకువెళ్లి రెండురోజులక్రితమే బెయిల్‌పై విడుదలయిన మాజీ మంత్రి సెంథిల్ బాలాజీని కూడా కేబినెట్‌లోకి తీసుకుంటున్నారు. అలాగు డా,గొవి చెలియన్, ఆర్ రాజేంద్రన్;ఎస్ఎం నాజర్‌లను కూడా కేబినెట్‌లోకి తీసుకుంటున్నారు. మనో తంగరాజ్‌సహ ముగ్గురు మంత్రులను మంత్రివర్గంనుంచి తప్పించారు.

## వారం - వర్జ్యం

తేది : 29-09-2024, ఆదివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
ద్వాదశి సా.4.48
మఖ పూర్తి
వర్జ్యం : సా.4.57-6.44
దు.సా.4.27-5.15
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** దీర్ఘకాలిక కోర్టుకేసుల నుండి బయటపడతారు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**వృషభం:** కళా, రాజకీయ రంగాల వారు సన్మానాలు, సత్కారాలు పొందుతారు.

**మిథునం:** బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. కొత్త కార్యక్రమాలకు శ్రీకారంచుడతారు.

**కర్కాటకం :** దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు. మానసిక ప్రశాంతత పొందుతారు. ఆరోగ్యంపట్ల జాగ్రత్త అవసరం.

**సింహం:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. ఉద్యోగులలో ఇంక్రిమెంట్లు పొందుతారు.

**కన్య :** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తిచేస్తారు. కుటుంబంలో శుభ కార్యాల ప్రస్తావనవుంటుంది.

**తుల :** వృత్తి, వ్యాపారాలలో ఆటుపోట్లు ఎదురై చికాకులు పెడతాయి. కీలక నిర్ణయాలలో తొందరపాటు వద్దు.

**వృశ్చికం:** అన్ని పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్విఘ్నంగా జరుగుతాయి.

**ధనుస్సు:** ఆర్థికపరమైన ఇబ్బందులు తొలుగుతాయి. ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న అవకాశం మీ చెంతకువస్తుంది.

**మకరం:** దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు. రుణవత్తిడులు తొలుగుతాయి.

**కుంభం:** సోదరుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. గృహం, వాహనాల కొనుగోలు యత్నాలు నిదానంగా ఫలిస్తాయి.

**మీనం :** ప్రముఖులతో ముఖ్య విషయాలపై ఉత్తర ప్రత్యుత్తరాలు సాగిస్తారు. అనుకోని విధంగా డబ్బు చేతికందుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## కమిషన్‌కు తప్పుడు సమాచారమా?

>> చేసుకొని "నా వద్ద ప్లాన్ డిజైన్స్ అన్ని ఉన్నాయని కమిషన్‌కు తప్పుడు సమాచారం ఇస్తావా అని నల్లా వెంకటేశ్వర్లును నిలదీశారు. తనకు ఇంగ్లీషుపై పూర్తి పట్టులేదని మరోమారు వెంకటేశ్వర్లు బుకాయించే ప్రయత్నం చేశారు. దీనితో జస్టిస్ సీరియస్ అయి ఇంగ్లీషుభాషపై పట్టులేకుండానే సిఇ,ఇఎన్‌సి వంటి పెద్ద పెద్ద పోస్టులు ఎలా నిర్వహించావని జస్టిస్ మండిపడ్డారు. సాంకేతిక పరమైన అనేక అంశాలకు ఆయన సమర్పించిన అఫిడవిట్‌కు క్రాస్ ఎగ్జామినేషన్‌లో మౌఖికంగా చెప్పిన ప్రశ్నలకు పొంతన కుదరకుండా వాగ్మూలం అందించారు. కమిషన్ తప్పుదోవపట్టించే ప్రయత్నం చేయవద్దని జస్టిస్ హెచ్చరించారు. తన సమాధానాన్ని సరిచూసుకునే అవకాశం ఇవ్వాలని నల్లవెంకటేశ్వర్లు కోరారు. కాళేశ్వరం మేడిగడ్డ సంబంధించిన మొత్తం ఫైళ్లు నాకు అందిసేనత సవరించుకొనే అవకాశం ఇస్తానని జస్టిస్ మెలికపెట్టారు. సీకెంట్ ఫైల్‌తో పునాది నిర్మించాలని ఎవరు సూచించారు అనే ప్రశ్నకు ఆయన అనేక రకాలైన జవాబులు ఇచ్చారు. డిపిఆర్ ఆమోదం తరువాత డిజైన్లలో మార్పులు ఎందుకు జరిగాయని ప్రశ్నించారు. గేట్ల సంఖ్య, సైజ్ , రాఫ్ట్,పిల్లర్ల సంఖ్యలో మార్పు ఎందుకు వచ్చిందని జస్టిస్ పిసిఘోష్ ప్రశ్నించాగా పెద్దాయన కోరికపై మార్చినామని తెలిపారు. బ్యారేజిపొడవు మాత్ప ఎందుకు వచ్చిందని కమిషణ్ అడిగితే సిడిఓ నిర్ణయం మేరకు మార్పు చేశామని ఇఎన్‌సి వెంకటేశ్వర్లు సమాధానం ఇచ్చారు. మేడిగడ్డ వ్యయ అంచనాలు ఎప్పుడు ఎవరు ఎలా చేశారని ఘోష్ అడిగారు. వెంకటేశ్వర్లు దీనికి సమాధానం ఇస్తూ మొదట 19మే 2018లో రెండో సవరణ 6సెప్టెంబర్ 2021లో చేశారని వెంకటేశ్వర్లు వివవరించారు. ఆనకట్టనిర్మాణంకు 11 అనుమతులు తీసుకున్నట్లు జస్టిస్‌కు వెంకటేశ్వర్లు వాగ్మూలం ఇచ్చారు. వెంకటేశ్వర్లు ఘోష్ అడిగిన ప్రశ్నలకు ఉక్కిరి బిక్కిరి అఆయ్యారు. బ్యారేజి నిర్మాణం ఎంత ? వ్యాప్కో నివేదికను ఎవరు ఆమోదించారు? సవరించిన అంచాలు ఎవరు చేశారు? వ్యాప్కొ నివేదికను 2016లో ఉన్నతస్థాయి కమిటి ఆమోదించింది అని వెంకటేశ్వర్లు తెలుపగా ఉన్నతస్థాయి కమిటీలో ఉండే వారి గురించి ఘోష్ కమిషన్ మళ్లీ వెంకటేశ్వర్లను ప్రశ్నించింది. సిఎంఓ కార్యదర్శులు, నీటిపారుదలశాఖ కార్యదర్శులు, వ్యాప్కోస్ సభ్యుడు ఉంటారని వెంకటేశ్వర్లు సమాధానంఇచ్చారు. పిల్లర్లు దెబ్బతినడానికి నీటి త్వరణవేగం నిర్దేశించిన దానికంటే ఎక్కువ ఉండటమే అని తెలిపారు. భూసేకరణసమస్య,విద్యత్ వ్యయం,అన్నారం సుందిళ్ళ సైటుల గ్రావిటీద్వారా నీటిసరఫరా కోసం మార్చినట్లు అఫిడిట్లో ఉన్న విషయాలను మాత్రమే క్రాస్ ఎగ్జామినేషన్ సమయంలో చూసి చెప్పడంతో జస్టిస్ ఘోష్ అసహనం వ్యక్తం చేశారు..

## THE GOVERNMENT OF BODOLAND
Results of 28/09/2024
M.R.P. ₹.2/-

**FUTURE SERIES Dr No:13**
1st Prize Rs.100000/- 415804
2nd Prize Rs.7000/- 17620
3rd Prize Rs.3500/-
06177 09376 16489 20070 42519
46599 51297 70360 72578 95558
4th Prize Rs.200/-
0313 2050 3301 3534 4140
4528 7073 7298 9927 9967
5th Prize Rs.100/-
0019 0033 0653 1405 2803
5210 5892 5927 7154 7925
6th Prize Rs.50/-
0236 1835 2937 4469 6927 8646
0247 1860 2955 4773 6956 8695
0352 1863 2999 4854 6978 8725
0473 1984 3098 5559 7062 8838
0489 2030 3121 5717 7344 9089
0663 2113 3226 5856 7372 9102
0685 2158 3302 5911 7484 9105
0805 2169 3308 5956 7919 9136
0846 2179 3343 6052 7927 9301
0857 2216 3426 6302 7970 9307
1182 2375 3545 6427 8167 9312
1188 2652 3612 6551 8209 9681
1287 2721 3658 6562 8474 9707
1434 2759 3664 6594 8499 9868
1574 2761 3951 6684 8539 9871
1768 2805 4055 6685 8559
1829 2900 4228 6702 8574

**SINGAM SERIES Dr No:13**
1st Prize Rs.100000/- 554931
2nd Prize Rs.7000/- 54021
3rd Prize Rs.3500/-
01774 11485 12040 12820 15979
21243 32082 55742 62109 88314
4th Prize Rs.200/-
0807 2561 4423 4882 6033
6216 7908 8242 9267 9791
5th Prize Rs.100/-
0995 2105 2916 3374 3506
3573 4728 5969 7155 9061
6th Prize Rs.50/-
0009 1473 3195 5500 7270 8974
0117 1639 3419 5573 7288 9042
0153 1904 3555 5733 7309 9046
0290 2098 3564 6120 7428 9048
0501 2151 3787 6236 7528 9159
0618 2189 3795 6434 7652 9258
0693 2296 3993 6519 7703 9364
0703 2375 4308 6587 7814 9374
0831 2388 4452 6667 7879 9516
0847 2458 4457 6792 7990 9705
1030 2530 5020 6932 8014 9722
1035 2705 5033 6951 8092 9743
1237 2754 5070 6996 8278 9771
1297 2963 5148 7045 8523 9855
1356 3015 5290 7080 8626 9871
1358 3071 5450 7082 8721
1398 3175 5488 7165 8752

**KUIL SERIES Dr No:13**
1st Prize Rs.100000/- 273210
2nd Prize Rs.7000/- 35126
3rd Prize Rs.3500/-
06708 35512 35650 40441 41487
42907 49052 56324 86192 99444
4th Prize Rs.200/-
1652 3430 3910 4633 5589
6103 6388 7366 7479 8928
5th Prize Rs.100/-
2036 3660 4491 4851 5162
5242 6193 6565 7226 8688
6th Prize Rs.50/-
0030 2383 3755 5428 6918 8519
0580 2475 3905 5503 6955 8600
0670 2476 3982 5573 7045 8684
0700 2601 4009 5836 7098 8719
0845 2602 4113 5864 7293 8830
0859 2687 4144 5943 7410 8910
0863 2835 4158 6002 7441 8914
0869 2840 4334 6156 7519 8954
1125 2862 4470 6280 7687 9321
1207 2941 4658 6317 7699 9425
1450 3067 4672 6453 7905 9456
1485 3143 4937 6554 7996 9527
1585 3291 5057 6568 8058 9685
1643 3294 5222 6575 8284 9893
1774 3313 5253 6686 8394 9905
1895 3334 5305 6733 8457
2324 3622 5375 6870 8495

**ROSA SERIES Dr No:13**
1st Prize Rs.100000/- 117843
2nd Prize Rs.7000/- 52504
3rd Prize Rs.3500/-
00225 00692 11874 26374 56238
60891 74328 81765 88143 96460
4th Prize Rs.200/-
0408 1590 1739 3408 5286
6636 7857 8227 8812 9775
5th Prize Rs.100/-
1138 1388 1957 2199 2336
2894 4103 4918 6524 9071
6th Prize Rs.50/-
0024 1859 3263 5046 6562 8216
0278 1983 3558 5147 6740 8248
0306 2105 3624 5327 6881 8291
0355 2180 3698 5409 7036 8437
0493 2381 3846 5427 7046 8566
0610 2437 3981 5549 7083 8787
0629 2530 4063 5580 7148 8793
0750 2532 4092 5599 7188 8848
0805 2540 4159 5774 7308 8990
0844 2703 4340 5827 7353 9194
0951 2977 4400 5912 7358 9274
0964 3010 4546 5992 7647 9492
1455 3025 4582 6033 7668 9559
1465 3117 4663 6170 7787 9721
1577 3154 4694 6282 7874 9929
1679 3224 4858 6440 8123
1724 3242 4996 6512 8131

**KUMARAN SERIES Dr No:13**
1st Prize Rs.100000/- 524561
2nd Prize Rs.7000/- 81855
3rd Prize Rs.3500/-
08037 20116 20292 33545 34947
42084 43946 64390 91309 95310
4th Prize Rs.200/-
2544 3252 4346 4821 5744
6227 6300 7102 7647 9600
5th Prize Rs.100/-
0268 1650 2747 3025 3290
5588 5614 6565 7970 8492
6th Prize Rs.50/-
0039 0991 1938 3884 6080 7939
0062 1017 1944 4046 6249 7976
0123 1093 1965 4081 6321 8081
0145 1170 2155 4394 6348 8087
0220 1191 2181 4516 6664 8115
0311 1220 2526 4562 6700 8420
0512 1275 2534 4794 6713 8641
0524 1449 2823 4950 6721 8676
0532 1611 3007 5017 6922 9043
0533 1612 3283 5417 7013 9181
0550 1708 3392 5423 7112 9240
0619 1749 3682 5637 7140 9341
0670 1765 3718 5660 7218 9488
0841 1824 3736 5706 7235 9587
0856 1890 3785 5835 7296 9809
0889 1895 3836 5865 7323
0892 1927 3869 5938 7415

**VISHNU SERIES Dr No:13**
1st Prize Rs.100000/- 148755
2nd Prize Rs.7000/- 57092
3rd Prize Rs.3500/-
10152 15633 19964 21405 26235
33379 34167 42580 56953 58144
4th Prize Rs.200/-
0049 2461 3816 3932 4464
6671 6874 8803 9267 9511
5th Prize Rs.100/-
2185 2290 4484 5112 5948
7084 7342 9097 9125 9688
6th Prize Rs.50/-
0034 1214 2988 5000 6715 8705
0137 1215 3037 5047 6780 8810
0209 1227 3210 5119 7088 8847
0272 1232 3501 5249 7390 8877
0430 1263 3709 5289 7477 9122
0536 1302 3995 5294 7633 9208
0633 1344 4053 5350 7723 9244
0663 1413 4335 5429 7787 9297
0916 1603 4385 5571 7820 9322
0932 1715 4429 6238 7962 9515
0934 1819 4515 6331 8021 9542
0956 2297 4518 6340 8218 9769
0979 2327 4529 6403 8259 9845
1034 2332 4681 6428 8269 9935
1047 2433 4719 6589 8308 9997
1071 2763 4863 6679 8463
1096 2771 4980 6696 8583

## THE GOVERNMENT OF BODOLAND
Results of 28/09/2024
M.R.P. ₹.2/-

**DEAR SERIES Dr No:13**
1st Prize Rs.100000/- 548262
2nd Prize Rs.7000/- 25167
3rd Prize Rs.3500/-
04453 13253 22400 26050 26926
30148 35188 38428 58737 68795
4th Prize Rs.200/-
0601 2067 2923 3030 4464
5974 6651 7048 7663 7894
5th Prize Rs.100/-
2344 2673 4920 5129 5502
5559 5652 5724 7202 8225
6th Prize Rs.50/-
0447 2157 3643 5423 6849 8513
0455 2305 3668 5581 6878 8610
0509 2364 3699 5710 6898 8892
0621 2542 3822 5768 6907 8910
0779 2564 4070 5801 6923 8927
0843 2582 4248 5831 7189 8996
1051 2594 4331 5884 7196 9016
1064 2630 4442 5922 7394 9047
1173 2666 4471 6113 7412 9054
1300 2788 4474 6131 7543 9072
1316 2917 4523 6182 7777 9556
1408 2949 4546 6185 7796 9564
1672 3055 4765 6237 7883 9729
1787 3232 4798 6244 7980 9737
1789 3386 4830 6477 8158 9811
1914 3445 5021 6585 8203
1981 3567 5159 6827 8454

**THANGAM SERIES Dr No:13**
1st Prize Rs.100000/- 126616
2nd Prize Rs.7000/- 27177
3rd Prize Rs.3500/-
20906 33093 34248 35577 55146
74772 76297 76873 78899 83752
4th Prize Rs.200/-
1153 2017 2947 4837 6844
7241 7572 7598 8341 9949
5th Prize Rs.100/-
0053 1170 2094 4091 5029
5130 6457 6585 8777 9301
6th Prize Rs.50/-
0417 1984 3947 5361 6747 7855
0600 1993 4076 5438 6788 8073
0669 2027 4156 5472 7003 8120
0715 2033 4170 5509 7017 8178
0727 2065 4204 5588 7076 8218
0736 2262 4480 5681 7100 8415
0756 2463 4653 5686 7104 8602
0800 2543 4704 5735 7140 8681
0848 2569 4810 5934 7145 8859
0942 2997 4862 6085 7238 8979
0990 3010 4961 6162 7259 9209
1034 3163 4975 6333 7564 9401
1201 3186 4986 6339 7618 9828
1293 3243 5052 6430 7626 9884
1340 3317 5077 6493 7638 9897
1529 3596 5106 6535 7641
1953 3908 5320 6592 7659

**ABBLE SERIES Dr No:13**
1st Prize Rs.100000/- 482133
2nd Prize Rs.7000/- 14627
3rd Prize Rs.3500/-
02140 10950 13731 16483 26971
42696 43243 46521 48355 80644
4th Prize Rs.200/-
0214 0859 0860 2159 3415
3739 4634 5695 6403 9034
5th Prize Rs.100/-
0094 2254 3149 3810 5098
5631 5861 6368 6855 7070
6th Prize Rs.50/-
0061 1334 2385 4516 6560 8176
0129 1337 2559 4828 6570 8194
0201 1347 2644 4932 6593 8207
0459 1373 2670 4984 6827 8334
0508 1402 2930 5063 6924 8451
0561 1423 3020 5104 6941 8785
0768 1587 3052 5144 6953 8827
0819 1700 3082 5167 7139 8836
0823 1752 3199 5194 7166 8932
0825 1753 3327 5344 7473 9256
0922 1883 3425 5391 7516 9468
0952 1950 3437 6009 7636 9690
0980 1964 3491 6023 7648 9793
1039 2009 3735 6089 7748 9835
1129 2036 3820 6170 7791 9998
1152 2054 3952 6441 8169
1288 2115 3987 6461 8174

**NALLANERAM SERIES Dr No:13**
1st Prize Rs.100000/- 984686
2nd Prize Rs.7000/- 75105
3rd Prize Rs.3500/-
02832 06642 07229 11841 39009
59247 68501 84421 90138 98819
4th Prize Rs.200/-
0518 1244 2481 2625 3885
5611 5889 5924 7203 7865
5th Prize Rs.100/-
0814 1058 1097 2117 2319
2571 5321 7777 8985 9638
6th Prize Rs.50/-
0045 2233 4114 5286 7331 8783
0241 2519 4199 5394 7450 8792
0297 2602 4376 5556 7480 8813
0416 2685 4441 5582 7666 8815
0782 3040 4444 6009 7750 9097
0953 3056 4459 6200 7873 9294
1064 3221 4502 6440 7890 9455
1074 3387 4671 6525 8059 9529
1075 3471 4736 6536 8241 9534
1190 3608 4789 6554 8250 9633
1392 3628 4790 6562 8251 9648
1450 3828 4903 6801 8373 9666
1558 3853 4920 6848 8409 9706
1697 3889 4936 6940 8557 9876
1736 4047 4997 7015 8563 9997
1894 4051 5171 7039 8646
2049 4068 5243 7242 8778

**SWARNALAXMI SERIES Dr No:13**
1st Prize Rs.100000/- 843771
2nd Prize Rs.7000/- 65603
3rd Prize Rs.3500/-
19543 21195 32562 32963 54412
65451 76215 87419 98211 98375
4th Prize Rs.200/-
0617 4003 4310 6015 6858
7025 8065 8788 9169 9411
5th Prize Rs.100/-
0205 0555 2980 3751 3809
4814 5420 6592 8699 9728
6th Prize Rs.50/-
0324 1808 2952 4189 6473 8755
0341 1892 3177 4473 6480 8778
0506 2029 3207 4825 6522 8823
0567 2057 3485 4879 6606 8870
0660 2101 3495 4980 6796 8923
0744 2332 3530 5415 6824 9162
0793 2398 3545 5508 6916 9215
1018 2458 3644 5535 7035 9273
1188 2513 3661 5642 7354 9304
1260 2601 3676 5752 7519 9382
1268 2615 3722 5800 7577 9445
1321 2644 3850 5802 7755 9550
1336 2767 3920 6031 7864 9886
1489 2794 3948 6115 8283 9987
1585 2844 3970 6216 8404 9990
1617 2866 4039 6307 8574
1686 2900 4120 6416 8702

**LION SERIES Dr No:13**
1st Prize Rs.100000/- 929100
2nd Prize Rs.7000/- 53437
3rd Prize Rs.3500/-
18407 18915 29539 31606 42580
64265 64834 86178 86854 97838
4th Prize Rs.200/-
0283 0299 0693 1971 3102
4608 5721 8024 8319 9973
5th Prize Rs.100/-
0013 0715 2895 4637 4907
5147 5652 5915 7289 8747
6th Prize Rs.50/-
0101 1358 2551 4561 6714 8979
0404 1469 2607 4649 6756 9020
0413 1536 2662 4728 6828 9023
0456 1618 2688 4915 6844 9044
0490 1635 2823 4948 6887 9048
0675 1800 2937 4987 6889 9066
0829 1881 3076 5115 7191 9376
0892 1890 3152 5306 7406 9585
0906 1939 3412 5573 7825 9631
0943 1964 3598 5606 8007 9699
0956 2010 3627 5745 8033 9711
1026 2147 3658 6035 8261 9715
1071 2271 3887 6042 8274 9793
1101 2306 4055 6243 8405 9884
1122 2308 4261 6383 8521 9929
1134 2338 4278 6429 8569
1161 2463 4414 6474 8795

# మక్తలో చోరీకి పాల్పడిన 8 మందినిందితుల అరెస్టు

## 84 లక్షల నగదు, కారు, బైక్, ఆటో స్వాధీనం

**ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఘట్‌కేసర్ మండలంలోని మక్త గ్రామంలో ఈనెల 22 వ తేదిన చోరీకి పాల్పడి నగదును తస్కరించిన 8 మంది దొంగలను అరెస్టు చేసి వారి వద్ద నుండి 84 లక్షల రూపాయలు రికవరీ చేసినట్లు పోచారం ఐటీ కారిడార్ పోలీసులు తెలిపారు. మరోక నిందితుడు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. చోరీకి పాల్పడిన నిందితులను చాకచక్యంగా పట్టుకుని కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్‌కు తరలించినట్లు సీఐ రాజు వర్మ తెలిపారు. సంఘటన వివరాలు సీఐ రాజు వర్మ తెలిపిన కథనం ప్రకారం ఇలా ఉన్నాయి.

పోచారం ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మక్త గ్రామానికి చెందిన బైనగారి నాగభూషణం ఇంట్లో ఈ నెల 22 వ తేదిన చోరీ జరిగింది. చోరీలో రెండు కోట్ల నగదు పోయినట్లు అప్పట్లో కుటుంబ సభ్యులు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సంఘటనలో ప్రాథమిక విచారణలో భాగంగా బాధితుడి వద్ద గత పదేండ్లు కారు డ్రైవర్‌గా పనిచేస్తున్న రవిని అదుపులోకి పోలీసులు విచారించగా ఎలాంటి ఫలితం కనిపించలేదు. దీంతో సంఘటన జరిగిన రోజున సీసీ పుటేజీలను పోలీసులు పరిశీలించారు. రెండు బృందాలుగా ఏర్పడిన పోలీస్ బృందం నిందితుల కొరకు 350 సీసీ పుటేజీలను పరిశీలించగా కారుడ్రైవర్ రవి దగ్గరి స్నేహితుడు ఠాగూర్ పవన్‌కల్యాణ్ సింగ్ (27)ను పోలీసులు అదుపులోకి ప్రశ్నించగా విషయం బయటపడింది.

# మెగాస్టార్‌కు 'ఔట్‌స్టాండింగ్ కంట్రిబ్యూషన్ ఇన్ ఇండియన్ సినిమా' పురస్కారం



## అబూదాబిలో ఘనంగా ఐఫా 2024 వేడుకలు

**అబూదాబి, సెప్టెంబరు 28:** చలనచిత్ర రంగంలో ఎంతోప్రతిష్టాత్మకంగా భావిసునతన్న ఐఫా 2024 అవార్డుల వేడుక ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో రెండోరోజు సమంత, రానా, ఎఆర్‌రెహమాన్, వెంకటేశ్, బాలకృష్ణలు హాజరై సందడిచేసారు. టాలివుడ్, కోలివుడ్, బాలివుడ్ నటీనటులు పలు జాబితాల్లో అవార్డులు సాధించారు. చిరంజీవి ఈ వేడుకల్లో మరో ప్రతిష్టాకర అవార్డును సొంతంచేసుకున్నారు. ఔట్‌స్టాండింగ్ అచీవ్‌మెంట్ ఇన్ ఇండియన్ సినిమా పురస్కారం అందుకున్నారు. ఎంపిక చేసిన అన్నిరంగాల్లోను అన్ని విభాగాల్లోను మణిరత్నం తెరకెక్కించిన పొన్నియన్ సెల్వన్2కు అనేక అవార్డులు లభించాయి. వుమెన్ ఆఫ్‌ది ఇయర్ అవార్డును నటి సమంత గెలుచుకుంది. కాగా ఔట్‌స్టాండింగ్ కంట్రిబ్యూషన్ ఇన్ ఇండియన్ సినిమా ప్రియదర్శన్, ఉమెన్ ఆఫ్‌ది ఇయర్ సమంత, గోల్డెన్ లెగసీ అవార్డు బాలకృష్ణలను వరించాయి. కన్నడ రంగంలో ఔట్‌స్టాడింగ్ ఎక్సలెన్స్ అవార్డు రిషబ్‌శెట్టికి రాగా తమిళంలో ఉత్తమ చినరతంగా జైలర్‌నిలిచింది. తెలుగు ఉత్తమ చిత్రంగా దసరాను ఎంపికచేసారు. తెలుగులో ఉత్తమ నటుడుగా నాని, తమిళతంలో పొన్నియన్‌సెల్వంమ్‌లో నటించిన విక్రమ్ ఎంపికయ్యారు.

తమిళ పొన్నియన్ సెల్వన్2లోన టించిన ఐశ్వర్యారాయ్ ఉత్తమ నటిగాను, తమిళ చిత్రం పొన్నియన్‌సెల్వన్ ఉదర్శకుడు మణిరత్నానికి ఉత్తమ దర్శకుడి అవార్డు లభించింది. అదేచిత్రానికి ఉత్తమ సంగీత దర్శకుని అవార్డు ఎఆర్‌రెహమాన్‌కు లభించింది. తమిళంలో ఉత్తమ విలన్‌గా ఎస్‌జైసూర్య ఎన్నికయ్యారు. మార్క్ ఆంటోని సినిమాలో ఆయన నటనకుగాను ఈ అవార్డు లభించింది. తెలుగులో ఉత్తమ విలన్‌గా దసరాలో నటించిన షైన్‌టామ్ చాకోకు వచ్చింది. కన్నడరంగంలో ఉత్తమ విలన్‌గా జగపతిబాబు ఎంపికయ్యారు. ఉత్తమ సహాయనటుడు తమిళరంగంలో పొన్నియన్ సెల్వన్‌లో నటించిన జయరామ్‌కు లభించగా ఉత్తమ సినిమాటోగ్రఫీకిగాను మిస్‌శెట్టి మిస్టర్ పోలిశెట్టి చిత్రం ఎంపికయాంది. ఉత్తమ సాహిత్యం ఉన్న సినిమాగా జైలర్ (హుకుం) ఎంపికయింది. పొన్నియన్ సెల్వన్ గాయకుడు చిన్నంజిరు ఉత్తమ నేపథ్య గాయకుడిగా ఎంపికకాగా ఉత్తమ నేపథ్య గాయనిగా అదే చిత్రంలోప ఆడిన శక్తిశ్రీ గోపాలన్‌నిలిచింది. మళయాళంలో ఉత్తమ విలన్‌గా అర్జున్ రాధాకృష్ణన్ నిలిచారు.

# ముగిసిన కొరియోగ్రాఫర్ జానీమాస్టర్ కస్టడీ

## కోర్టులో హాజరుపరిచిన నార్సింగి పోలీసులు

### కొరియోగ్రాఫర్ పనికోసం వచ్చి నా భర్తను ట్రాప్ చేసింది : ఆయేషా ఆరోపణ

**హైదరాబాద్ (నార్సింగి), సెప్టెంబరు 28, ప్రభాతవార్త :** లైంగిక వేధింపుల కేసులో ఆరోపణలు ఎదుర్కొంటు జైలుకెళ్లిన కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ పోలీసు కస్టడీ శనివారంతో ముగిసింది. నాలుగు రోజుల పాటు నార్సింగి పోలీసు స్టేషన్‌లో న్యాయవాది సమక్షంలోనే యువతి ఇచ్చిన ఫిర్యాదుపై



విచారణ జరిపి పలు కీలకమైన అంశాలను రాబట్టారు. లైంగిక వేధింపుల అంశంలో పోలీసులు అడిగిన కొన్ని అంశాలను జానీ మాస్టర్ అంగీకరించి, మరికొన్ని ప్రశ్నలకు సమాధానం దాట వేస్తూ, మౌనం దాల్చినట్లు తెలిసింది. కస్టడీ గడువు ముగియడంతో శనివారం సాయంత్రం జానీ మాస్టర్‌ను పోలీసులు కోర్టులో హాజరు పరిచారు. కోర్టు నుంచి అతడిని చంచల్‌గూడా జైలుకు తరలించారు. కోర్టు అక్టోబర్ 3వరకు అతడికి రిమాండ్ విధించింది.

**జానీమాస్టర్ కేసులో కొత్త ట్విస్టు**

జానీ మాస్టర్ కేసులో కొత్త ట్విస్టు వెలుగు చూసింది. శనివారం జానీ మాస్టర్ భార్య ఆయేషా సదరు యువతి సినిమాల్లో అవకాశం కోసం వచ్చి, అసిస్టెంట్ కొరియో గ్రాఫర్‌గా పని ఇవ్వాలని నా భర్తను కోరి, అవకాశం ఇచ్చాక గత ఐదేళ్లుగా ట్రాప్ చేసిందని ఫిలీం చాంబర్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. తమ వద్ద ఆ యువతి పని కోసం వచ్చిన తరువాత నా భర్తను నానుండి దూరం చేసిందని, నాకు నరకం చూపిందని, ఓ దశలో ఆత్మహత్యాయత్నం కూడా చేశానని తన ఫిర్యాదులో పేర్కొంది. నాకు నా పిల్లలకు న్యాయం జరిగేల చూడాలని, యువతి ఫిర్యాదులో పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని డిమాండ్ చేసింది. ఆ యువతికి నా భర్తతోనే కాకుండా చాలామందితో ఆ యువతికి శారీరక సంబంధం ఉందని ఆయేషా ఆరోపిం చినట్లు తెలిసింది. నా కుటుంబానికి ఏమైనా అన్యాయం జరిగితే ఆ యువతి, ఆమె తల్లిదే బాధ్యత అని ఫిర్యాదులో పేర్కొంది.

# ప్రజలు ఏడిస్తేనే రేవంత్‌రెడ్డికి నిద్రపడుతున్నట్టుంది !

## మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్

**మేడ్చల్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** ప్రజలు ఏడుస్తేనే రేవంత్‌రెడ్డికి నిద్ర పడుతున్నటున్నదని, ఇది సైకో లక్షణమని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలోని నారం చెరువు వద్ద హైడ్రా బాధితుల వద్దకు వెళ్లి ఎంపీ పరామర్శించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన మాటలు నమ్మి రేవంత్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించిన పాపానికి ప్రజలు నిత్యం ఏడుస్తున్నారని ఆయన ఆరోపించారు. శని, ఆదివారాలు వస్తుందంటే ఎక్కడ ఏమి జరుగుతుందోనని ప్రజలు బయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు.

గుండ్లపోచంపల్లి చెరువు సమీపంలో 30 సంవత్సరాల క్రితం ఇతర ప్రాంతాల నుంచి ప్రజలు వలస వచ్చి నివాసం ఏర్పర్చుకుని ఇళ్లు కట్టుకుంటే హైడ్రా వచ్చి ఎఫ్‌టీఎల్ అని అంటే వారు నిద్రపోవడం లేదన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు మేలు చేస్తామని ఆరు పథకాల గ్యారంటీలు ఇస్తే సంబురపడిన ప్రజలు నిత్యం ఏడ్చే పరిస్థితి వచ్చిందని ఆరోపించారు. కూకట్‌పల్లి బుచ్చమ్మ మృతి కారణం తెలంగాణ ప్రభుత్వానిదేనని, ఇది ప్రభుత్వ హత్యే అని, సీఎం రేవంత్‌రెడ్డి అహంకానికి పరాకాష్ట అని అన్నారు. హైదరాబాద్ నగరంలో ఆవాస ప్రాంతాల్లో ఉన్న చెరువులను మురికి కూపంగా మారాయని దమ్ముంటే వాటిని సుందరంగా తీర్చిదిద్దాలని హితువు పలికారు.

# 30 కోట్ల ప్రభుత్వ భూమికి వీడిన కబ్జా చెర

## అక్రమ నిర్మాణాలు నేలమట్టం.. 5 ఎకరాల ప్రభుత్వభూమి స్వాధీనం

### మొయినాబాద్ తహసీల్దార్ గౌతమ్‌కుమార్

**మొయినాబాద్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త :** కబ్జాకోరుల చెర నుండి 30 కోట్ల రుపాయల విలువైన ప్రభుత్వ భూమిని కబ్జాదారులనుండి విడిపించి, 5 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోని విముక్తిచేసిన మొయినాబాద్ రెవెన్యూ సిబ్బంది, వివరాల్లోకి వెళితే, మొయినాబాద్ మండలంలోని కనక మామిడి గ్రామంలో ఉన్నటువంటి సర్వెనేం 510 లో ఐద ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జాచేసి రాత్రికి రాత్రి చుట్టు ఫెన్సింగ్, ప్రికాస్ట్ నిర్మించి, అందులో రాత్రికి రాత్రి భవనాలు నిర్మిస్తున్నారని చుట్టుపక్కల గ్రామస్తుల సమాచారం అందిన వెంటనే మొయినాబాదన తహసిల్దార్ గౌతమ్ కుమార్, ఆర్ఐ సుజీత్ రెడ్డి, సర్వెయర్ జలజ ను వెంటనే సర్వే నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసి, హద్దులు ఏర్పాటు చేయించి పూర్తి విచారణ చేయించగా పక్కనే ఉన్న 261 పట్టాభూమి పేరుతో ప్రభుత్వ భూమిలోకి అక్రమంగా ప్రవేశించి అట్టి భూమిని కబ్జాచేసి చుట్టు ప్రహరి ఫ్రికాస్ట్‌ను నిర్మించి రాత్రివేల శరవేగంగా గదులు నిర్మిస్తున్నారని తెలుసుకున్న తహసీల్దార్



దాదాపు 30 కోట్లు విలువచేసే ప్రభుత్వభూమిని కబ్జాకోరుల నుండి విడిపించి అక్రమ నిర్మానాలను నేలమట్టంచేసారు, ఈ సందర్బంగా తహసిల్దార్ గౌతమ్ కుమార్ మాట్లాడుతూ కబ్జాకాబడిన భూమి ప్రభుత్వ భూమి అని రెవెన్యూ సిబ్బంది నిర్ధారించిన వెంటనే అక్కడ జేసిబితో కూల్చివేసామని, కబ్జాదారుల నుండి విడిపించామని అన్నారు, అనంతరం ప్రభుత్వ భూముల జోలికి ఏవరైనా వస్తే చూస్తు ఉరుకోమని, వారిపై కేసులు పెట్టి, కఠినచర్యలు తీసుకుంటామని, ఎలాంటి వారైనా జైలుకు పంపుతామని హెచ్చరించారు. కార్యాక్రమంలో తహసీల్దార్ గౌతమ్ కుమార, గిర్దావార్ సుజిత్, రెవెన్యూ స్బింది, భాస్కర్, భరత్, మహేష్, అమర్ తధితరులు పాల్గోన్నారు,

# పిఇటి పోస్టుల నియామక ప్రక్రియ తర్వగా పూర్తిచేస్తాం

## పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరబాద్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** పిఇటి పోస్టుల నియామక ప్రక్రియ తర్వలోనే పూర్తి చేసేందుకు కాంగ్రెస్‌పార్టీ పరంగా ప్రభుత్వంకు సూచనలు చేస్తామని టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ హామి ఇచ్చారు. శనివారం టిజిపిఎస్ తెలంగాణ గురుకుల నోటిఫికేషన్ 16/2017 పేర్కొన్న 616 పిఇటి పోస్టుల రిక్రూట్‌మెంట్‌ను త్వరగా పూర్తి చేయాలని గాంధీభవన్‌లో మహేష్‌కుమార్‌ను నిరుద్యోగులు కలిశారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇవ్వడంతోనే సంతృప్తి చెందినదని పోటీ పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడిందిన ఆయన ఆవేదనచెందారు. 2017లో నోటిఫికేషన్ ఇచ్చి వారి ప్రభుత్వపాలన ముగిసిపోయేవరకు రిజల్ట్ ప్రకటించకుండా నిరుద్యోగు పిజికల్ ఎడ్యుకేషన్ టీచర్లను త్రిశంకు స్వర్గంలో అనిశ్చితికి గురిచేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల సమస్యలపై ముఖ్యంగా యువత సమస్యలపై దృష్టిపెట్టిందని అన్నారు. ఈనెల 19లో మెరిట్ లిస్ట్ తయారు చేశారని తెలిపారు. మెరిట్ లిస్టులో లేని వారు కొంత మంది కోర్టుకు వెళ్ళినారని దీనితో పై తర్వగా టిజిపిఎస్‌సి ప్రభుత్వం చొరవ తీసుకొని సమస్య పరిష్కారం చేసుందుకు తన వంతు కృషిచేస్తానని తెలిపారు. మెరిట్‌లిస్టులో ఉన్న అభ్యర్థులు మాట్లాడుతూ మెరిట్ సాధించలేని వారు కోర్టుకు వెళ్ళి అక్రమంగా రిక్రూట్‌మెంట్ ఆపాలని చూస్తున్నాని టిపిసిసి మహేష్‌కుమార్‌కు వివవరించారు. త్వరగా న్యాయం చేయాలనివారు కోరారు.

# ఆర్థిక ఇబ్బందులతో కానిస్టేబుల్ ఆత్మహత్య

**ఆదిభట్ల, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** రంగారెడ్డి కలెక్టరేట్ కార్యాలయంలో ఏఆర్ కానిస్టేబుల్ తుపాకితో కాల్చుకుని ఆత్మ హత్య చేసుకున్న ఘటన ఆదిభట్ల పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఆదిభట్ల పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. మంచాల మండలం కేంద్రంలోని దూసపల్లి బాలకృష్ణ (28) కొంగరక లాన్ లోని కలెక్టరేట్ కార్యాలయం వద్ద ఏఆర్ కానిస్టేబుల్ గార్డుగా పనిచేస్తున్నారు. గత కొంత కాలంగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న దూసరి బాలకృష్ణ శనివా రం ఉదయం నాలుగు గంటల ప్రాంతంలో బాత్రూంలోకి వెళ్లి తన



సొంత ఆయు ధంతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. బాలకృష్ణ ఆత్మ హత్య చేసుకున్న సమయంలో తన సహ ఉద్యోగులు ఇద్దరు సమాచారం ఇచ్చా రు. మృతుడు ఆన్లైన్ గేమ్‌లకు బానిసై ఆత్మహత్యకు పాల్పడినట్లు సహ ఉద్యో గులు తెలిపారు. దూసరి బాలకృష్ణ రెండు సంవత్సరాల క్రితమే ఆత్మహత్యకు పాల్పడినట్లు ఇబ్రహీంపట్నం లిమ్స్ హాస్పిటల్‌లో చేరినట్లు బాలకృష్ణ తండ్రి దూ సరి సత్తయ్య వెల్లడించారు. అనంతరం మృతదేహాన్ని నగరంలోని ఉస్మానియా హాస్పిటల్‌కు తరలించారు. ఆదిభట్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అక్టోబర్ 1న డిఇఇసెట్-2024 అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్

## జిల్లా డైట్ కాలేజీల్లో హాజరుకావాలి

### డిఇఇ సెట్ కన్వీనర్ శ్రీనివాసాచారి

**హైదరాబాద్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** డీఈఈ సెట్-2024లో అర్హత సాధించిన అభ్యర్థులకి అక్టోబర్ 1న సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను పాఠశాల విద్య డైరక్టర్ వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు డీఈఈసెట్-2024 కన్వీనరన శ్రీనివాసాచారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. డీఈఈ సెట్‌లో అర్హత సాధించి ఇప్పటి వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కి హాజరు కాని విద్యార్థులు అక్టోబర్ 1న సంబంధిత జిల్లా డైట్ కాలేజీల్లో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కి హాజరు కావాలని సూచించారు. డిప్లమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్(డీఈఐఈడీ) మరియు డిప్లమా ఇన్ ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్(డీపీఎస్ఈ)లో రెండు సంవత్సరాల డీఈఈ కోర్సులో చేరే వారి కోసం డీఈఈ సెట్-2024ను నిర్వహించిన విషయం తెలిసిందే. 2024-26 బ్యాచ్‌కి చెందిన అడ్మిషన్లను కొనసాగిస్తున్నట్టు శ్రీనివాసా చారి తెలిపారు. ఇప్పటికే మూడు విడతల్లో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించగా.. అభ్యర్థుల అభ్యర్థన మేరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కి హాజరు కానీ వారికోసం అవకాశం కల్పించినట్టు అధికారులు చెబుతున్నారు.

# చుక్కలంటుతున్న ధరలు

**హైదరాబాద్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణలో నిత్యావసర వస్తువుల ధరలు నింగికెగశాయి. పండుగల సీజన్ వేళ భారీగా పెరిగిన నిత్యావసర ధరలతో సామాన్యుడు విలవిల్లాడుతున్నాడు. వంట నూనె, పప్పులు, వెల్లుల్లి, అల్లం తదితర వాటికి రెక్కలొచ్చాయి. హోల్‌సేల్, సూపర్ మార్కెట్లు, మాల్స్‌లోనూ సరకుల ధరలు మండిపోతున్నాయి. ఇక రిటైల్ మార్కెట్లలో అయితే పెరిగిన రేట్లు గూర్చి చెప్పాల్సిన పనేలేదు. కేంద్రం వంట నూనెలపై దిగుమతి సుంకాన్ని 20 శాతం వరకూ పెంచేసింది. కేవలం పామాయిల్, సోయా, పొద్దుతిరుగుడుపై మాత్రమే సుంకం పెంచినా, వాటితో పాటు మిగిలిన అన్ని వంట నూనెల ధరలను కంపెనీలు, వ్యాపారులు పెంచేశారు. పట్టణాలు, నగరాల్లోనే కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో సతం నూనెల ధరలు పెరిగిపోయాయి. సాధారణ సమయాల్లో రాష్ట్రంలో రోజుకు 100 టన్నుల నూనె వినియోగిస్తుండగా, పండుగుల సమయాల్లో దాదాపు 160 టన్నులకు అది చేరుకుంటోంది. రాష్ట్రంలో పామాయిల్ ధర కిలో రూ.100 ఉండగా, రూ.115 నుండి రూ.120 వరకూ, సన్‌ఫ్లవర్ రూ.115 ఉండగా, దాన్ని రూ.130 నుండి రూ.145 వరకూ, రూ.155 రూపాయలు ఉండే వేరుశెనగ నూనె రూ.170 నుండి రూ.210 వరకూ అమ్ముతున్నారు. ఇదే అదనుగా భావించిన కొందరు వ్యాపారులు బ్లాక్ చేస్తున్నారు. స్టాక్ లేదంటూ బోర్డులు పెట్టి అధిక ధరలకు అమ్ముకుంటున్నారు. ఇక వారం రోజుల వ్యవధిలో అల్లం, వెల్లులి ధరలు రూ.60 చొప్పున పెరిగాయి. అల్లం కిలో రూ.100 ఉండగా, ఇప్పుడు 160, మాల్స్‌లో రూ.360, వెల్లులి రూ.300 నుండి 360, మాల్స్‌లో రూ.400 చొప్పున అమ్ముతున్నారు. ఎండు మిర్చి రూ.200 నుండి 250కు పెరిగింది. ఇక రూ.140 ఉండే కందిపప్పు 175, పెసరపప్పు రూ.30 పెరిగి రూ.160 లకు, మినపప్పు రూ.35 పెరిగి రూ.150, సెనగపప్పు రూ.110కి భారీగా పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇంపోర్ట్ టాక్స్ పెంపుతో వంట నూనెల ధరలు ఒక్కసారిగా భారీగా పెరిగాయి. మొత్తంగా ముడి నూనెలపై సుంకం 5.5 శాతం నుండి 27.5 శాతానికి, రిఫైన్డ్ నూనెలపై సుంకం 13.75 శాతం నుండి 35.75 శాతానికి పెరిగింది. ఈ విధంగా కేంద్రం దిగుమతి సుంకాన్ని 20 శాతం పెంచడంతో అన్ని రకాల వంట నూనెల ధరలు లీటరుపై ఒక్కసారిగా రూ.15 నుండి రూ.25 వరకూ పెరిగాయి.

# విద్యుదుత్పత్తిలో కొత్త పుంతలు

## ఎపి సిఎం చంద్రబాబు సమక్షంలో ఎపి జెన్‌కో, నేషనల్ పవర్ కార్పొరేషన్ భాగస్వామ్య ఒప్పందం

### దాని ద్వారా రానున్న రూ. 100106 కోట్ల పెట్టుబడులు

### కొత్తగా 5070 మె.వా. విద్యుత్ అందుబాటులోకి

**విజయవాడ సెప్టెంబరు 28, ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యుత్తు ఉత్పత్తిరంగంలో ఏపీ ప్రభుత్వం పలు మార్పులు చేపట్టింది. రాష్ట్రంలో పంప్డ్ స్టోరేజి విద్యుత్ ప్రాజెక్టు ల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన విద్యుత్ ఉత్పత్తి సంస్థ ఏపీ జెన్‌కో, నేషనల్ హైడ్రోఎలక్ట్రిక్ పవర్ కార్పొరేషన్ ప్రైవేట్ లిమిటెడ్ లు భాగస్వామయ్య ఒప్పందం పై సీఎం చంద్రబాబు సమక్షంలో సంతకాలు చేశాయి. దీనిద్వారా మొత్తంగా రూ.100106 కోట్ల పెట్టుబడులు రానున్నాయి. ప్రతిపాదిత పీఎస్పీలను రెండుదశల్లో పూర్తి చేయనున్నారు. వీటిద్వారా కొత్తగా 5070 మెగావాట్ల విద్యుత్ అందుబాటులోకి రానుంది. సచివాలయంలో శుక్రవారం సాయంత్రం సీఎం చంద్రబాబు సమక్షంలో ఎన్‌హెచ్‌పీసీ వీసీ, ఎండీ రాజ్‌కుమార్ చౌదరీ, జెన్‌కో ఎండీ చక్రధర్ బాబు ఈ అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం రాష్ట్రంలో పీఎస్పీలు పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులను రెండు సంస్థలు సంయుక్తంగా అభివృద్ధి చేస్తాయి.

ప్రాజెక్టుల ఏర్పాటు వ్యయాన్ని సమానంగా భరిస్తాయి. రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రాథమిక అనుమతులు నీటి కేటాయింపులు ప్రాజెక్టు ఏర్పాటుకు భూసేకరణ నిపుణులైన సిబ్బంది నిర్మాణానికి అవసరమైన నిధులను ఒప్పందంలోని వాటా మేరకు ఏపీ జెన్‌కో సమకూరుస్తుంది కేంద్ర ప్రభుత్వ సంస్థలు సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ పర్యావరణ అటవీ శాఖల నుంచి ప్రాజెక్టులకు అనుమతులు తీసుకురావడం, సాంకేతిక సిబ్బంది. తన వాటా కింద పెట్టుబడి మొత్తాన్ని ఎన్‌హెచ్‌పీసీ సమకూరుస్తుంది. పెట్టుబడి వ్యయం కింద అవసరమైన మొత్తాన్ని జాతీయ, అంతర్జాతీయ సంస్థల నుంచి సమకూర్చేలా సంప్రదింపులు జరుపుతుంది.

ప్రతి ఐదేళ్లకు రొటేషన్ విధానంలో చైర్మన్ ఎండీ నియామకం, జేవీ కంపెనీ మొదటి చైర్మన్‌గా ఏపీ జెన్‌కో వ్యవహరిస్తుంది. ఒక సంస్థ నుంచి చైర్మన్ ఉంటే మరో సంస్థ అధికారిని ఎండీ సీఎఫ్ఓగా జేవీ కంపెనీ నామినేట్ చేస్తుంది. రాష్ట్రంలో అందుబాటులో ఉన్న వనరులను పూర్తి స్థాయిలో వినియోగించుకునే వెసులుబాటు, ప్రాజెక్టు వ్యయంలో భాగస్వామ్యం. ప్రాజెక్టులను వేగంగా పూర్తి చేయడం ద్వారావచ్చే అదనపు విద్యుత్‌తో గ్రిడ్ భద్రత . కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల నుంచి వేగంగా అనుమతులు, అంతర్జాతీయ సంస్థలు బ్యాంకులు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీల నుంచి తక్కువ వడ్డీ రేటుకు రుణం పొందే అవకాశం. పీఎస్పీలకు సుమారు 11200 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టులను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. దీనికోసం సుమారు 50395 ఎకరాల భూమి సేకరించాలని అధికారుల అంచనా వేస్తున్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా డిజెల వాడకంపై నిషేధం?

## రాజకీయ వేడుకలు, పండగలు, ర్యాలీల సందర్భంగా నిబంధనల మేరకు

### మైక్‌బాక్స్‌ల అనుమతి

**హైదరాబాద్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇటీవల ముగిసిన గణేష్ ఉత్సవాలు, మిలాద్-ఉన్-నబి వేడుకల సందర్బంగా దాదాపు అన్ని ప్రాం తాలలో సమస్యగా మారిన అంశం డిజెల వాడకం. ముఖ్యంగా 11 రోజుల పాటు సాగిన గణేష్ వేడుకల్లో వీటి వినియోగం విపరీతంగా వుండడం గమనార్హం. గణేష్ వేడుకలతోపాటు నిమజ్జనం రోజున ఊరేగింపులో డిజెల వాడకంపై నిషేధం ఉన్నా ఇది ఎక్కడా అమలు కాలేదు. ఇతర ప్రాంతాల విషయం ఎలావున్నా వేల మంది పోలీసు ప హారా వున్న హైదరాబాద్‌తో పాటు సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లలోనే నిషేధం బేఖాతరయ్యింది. ఈ విషయమై పోలీసు అధికారులు ఎందుకు అనవసర గొడవ అని మిన్నకున్నారు. అయితే డిజిల వినియోగం వల్ల తొలిసారిగా రాష్ట్ర వ్యాప్తంగా వేల సంఖ్యలో పోలీసులకు ఫిర్యాదులు అందాయి. డిజెల వల్ల తాము పడుతున్న బాధలను ఆయా ప్రాంతాల ప్రజలు పోలీసులకు ఏకరువు పెట్టారు. దీంతో డిజెల వాడకంపై వున్న నిషేధాన్ని ఇకముందు తప్పనిసరిగా అమలు చేయాలని నిర్ణయించి న పోలీసు ఉన్నతాధికారులు దీనిపై మత పెద్దలతో సమావేశం నిర్వహించి, వీటి వల్ల వస్తున్న ధ్వని కాలుష్యం కారణంగా ప్రజలతో పాటు విధుల్లో వున్న పోలీసులు ఇతర అధికారులు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలను వివరించారు. భవిష్యత్తులో డిజెల వాడకంపై నిషేధం అమలయ్యేలా సహకరించాలని కోరారు. హైదరాబాద్‌లో నిర్వహించిన సమావేశంలో పోలీసుల సూచనలకు మత పెద్దలు అంగీకరించారని సమాచారం. ఇదే రీతిన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల పోలీసు అధికారులు తమ తమ ప్రాంతాలలో మత పెద్దలు, రాజకీయ నేతలలో సమావేశాలు నిర్వహించి డిజెల వినియోగం వల్ల తలెత్తుతున్న దుష్పరిణామాలను వివరించి వాటి నిషేధం కోసం సహకారాన్ని కోరేందుకు రెడీ అవుతున్నారు. అంతకు ముందు లౌడ్ స్పీకర్లు వుండగా వాటిపై పోలీసులు నిషేధం విధించి వాటి స్థానంలో మైక్ బాక్స్‌లను ఏర్పాటు చేశారు.

చాలా కాలంగా గణేష్ ఉత్సవాలతో పాటు మతపరమైన వేడుకల్లో వీటి వినియోగమే వుంటోంది. అయితే నాలుగైదేళ్లుగా వున్నట్లుడి హైదరాబాద్‌లో డిజెల సంస్కృతి విపరీతంగా పెరిగిపోయింది. విదేశీ సంగీక కచ్చేరి బృందం, ఉత్తర భారత కళాకారుల కార్యక్రమాలకు వీటి వినియోగం వుండడంతో ఇది కాస్త నగర ంలో బాగా పాపులర్ అయ్యింది. గ్రేటర్ పరిధిలో ఇటీవల కాలంలో జరిగిన అనేక సాంస్కృతిక కార్యక్రమాల్లో డిజెల హవా ఒక రేంజిలో వుంటోందంటే అతిశయోక్తి కాదు. ఆఖరుకు డిజెల వాడకం ఎంతవరకు వచ్చిందంటే జంట నగరాలు, శివార్లలో గల క్రీడా మైదానాలలో జరిగే చిన్నపాటి క్రీడల ప్రారంభ, ముగింపు ఉత్సవాల లో కూడా ఆయా ప్రాంతాల ప్రజలు భయపడేంతగా శబ్ద కాలుష్యం వెదజల్లే విధంగా డిజెల వాడకం పెరిగింది. వీటిపై అనేక పోలీసు స్టేషన్లలో ఫిర్యాదులు రావడం, పోలీసులు దాడులు చేసి, నిర్వాహకులపై కేసులు నమోదు చేయడం, కొన్నిసార్లు అరెస్టుల వరకు వెళ్లడం, డిజెలను జప్తు చేసేవరకు వెళ్లాయి.

అయితే నేతలతో పాటు ప్రముఖుల ఒత్తిళ్ల వల్ల పోలీసు కేసులు రాజీలతో ముగిశాయి. అయితే ఈ విషయంలో పోలీసుల వైఖరి మాత్రం స్పష్టంగానే వుందని చెప్పాలి. ప్రజల నుంచి ఫిర్యాదులు అందగానే వారు రంగంలో దిగి నిర్వాహకులను మందలించి డిజెలను నిలిపి వేస్తున్నారు. ఇంతవరకు జరుగుతున్న వ్యవహారం ఇది. అయితే డిజెల వల్ల తలెతు త్తున్న సమస్యలపై తొలిసారిగా ప్రభుత్వం రంగంలో దిగి దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించింది. దీనిపై మొదట డిజిపి జితేందర్ మీడియాతో మాట్లాడుతూ డిజెల వల్ల గణేష్ వేడుకలతో పాటు మిలాద్ వున్నబి సందర్భంగా ఎదురైన సమస్యలను వివరించి వీటికి త్వరలోనే మార్గదర్శకాలు రూపొందిస్తామని తెలిపారు. దీని తరువాత ఇ దే అంశమై సిటీ కొత్వాల్ ఆనంద్ మత పెద్దలతో భేటీ అయ్యారు. దీని తరువాత ఇతర ప్రాంతాల పోలీసు అధికారులు కూడా ఇదే తరహాలో మత పెద్దలు, ఇతర ప్ర ముఖులతో భేటీ అవసాగారు. డిజెల వాడకం వల్ల ఇబ్బందులను వివరించసాగారు. ఇలా అందరి ఆమోదం తరువాత డిజెల వాడకంపై నిషేధం దిశగా పోలీసు శాఖ చర్యలకు సిద్ధమవుతోంది. ర్యాలీలు, వేడుకల్లోనూ డిజెలపై నిషేధం విధించనున్నారు. దీనిపై త్వరలోనే అధికారికకంగా నోటిఫికేషన్ వెలు వడనుందని సమాచారం.

**బాణాసంచా కాల్చడంపైనా నిషేధం అమలుదిశగా చర్యలు?**

డిజెల వల్ల తలెత్తుతున్న ఇబ్బందుల కారణంగా వాటి నిషేధం పక్కాగా అమలుకు రంగం సిద్ధం చేస్తున్న అధికారులు ఇదే సమయంలో బహిరంగ ప్రాంతాలలో బా ణా సంచా కాల్చడంపై వున్న నిషేధాన్ని కూడా పక్కాగా అమలు చేసేందుకు రెడీ అవుతున్నారు. రాజకీయ వేడుకలు, పండగలు, ఉత్సవాలలో వీటి వినియోగం ఉండగా వీటిపై నిషేధం వున్నా అనేక కారణాల వల్ల అమలు కాలేదు.

### ఒకే రాష్ట్రం.... ఒకే డిజిటల్‌కార్డు

రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ డిజిటల్ కార్డు జారీకి సన్నాహాలు తెలంగాణ ప్రభుత్వం చేస్తున్నది. రాష్ట్రంలోని ప్రతి శాసనసభ నియోజకవర్గంలోని ఒక పట్టణం, ఒక గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసుకొని కుటుంబసభ్యుల హెల్త్ ప్రొఫైల్‌తో కూడిన డిజిటల్ కార్డు జారీ చేయాలని కసరత్తు చేస్తున్నది. అందులో భాగంగా డిజిటల్ కార్డులు జారీచేసిన కర్ణాటక, రాజస్థాన్, హరియానా రాష్ట్రాలలో తెలంగాణ అధికారులు సమగ్ర అధ్యయనం చేస్తున్నారు. ఒకే రాష్ట్రం ఒకే డిజిటల్ కార్డు విధానంతో ముందుకు పోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రేషన్ కార్డుల జారీకి దిశా నిర్ధేశనం చేశారు. అర్హులందరికి సంక్షేమ పథకాలు అందేలా డిజిటల్ కార్డు ఉండాలి. వీటితో లబ్దిదారులు



రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ ఆరోగ్యసేవలు పొందేలా ఉండాలి. డిజిటల్ కార్డులో ఆయా కుటుంబాల్లో కొత్త సభ్యులు చేరిక, తొలగింపు సంబంధించినవి ఎప్పటికప్పుడు కార్డులను అప్‌డేట్ చేసుకొనేలా కొత్తగా జిల్లాల కేంద్రాలలో పర్యవేక్షకులను ఏర్పాటు చేసేందుకు కూడా సన్నాహాలు చేస్తున్నారు. కుటుంబాల సమగ్ర వివరాల నమోదుతో ఇప్పటికే కర్ణాటక, రాజస్థాన్, హరియానాలు కార్డులు ఇచ్చాయి. అందులో ఉన్నమంచి చెడు బేరీజు వేసుకొని దానికంటే మెరుగైన డిజిటల్ కార్డులు తీసుకొని వచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం చొరవ తీసుకొంటే అది సత్ఫలితాలను ఇస్తుంది. డిజిటిల్ కార్డు చిప్‌లో కుటుంబ వివరాలు నిక్షిప్తమవుతుంది.

# తెలుగు రాష్ట్రాల్లో 'రేషన్' పరేషాన్

**భాగ్యనగర్ భాస్కర్‌కుమార్**

తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాలు, ప్రజలు రేషన్ కోసం నిత్యం పరేషాన్ అవడం సర్వసాధారణంగా మారింది. బియ్యం పథకంతోనే బోగస్ కార్డులు పుట్టాయి. అంతిమ లబ్దిదారు రేషన్ బియ్యం కోసం కార్డుకోసం కళ్లుకాయలు కాసేలా ఎదురుచూస్తుంటే, మరోవైపు బోగస్ లబ్దిదారులను కట్టడి చేయక ప్రభుత్వాలు ఆపసోపాలు పడుతూ పరేషాన్ అవుతున్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి అక్రమంగా సరఫరా అయ్యే చౌకబియ్యం కొనేందుకు తెలుగు రాష్ట్రాలను ఆనుకొని ఉన్న పొరుగు రాష్ట్రాలలో సరిహద్దుల్లోనే దళారులు కొనుగోలు కేంద్రాల దుకాణాలు తెరిచి ఇక్కడి అక్రమార్కులకు రాచబాటలు వేస్తూ సహకరిస్తున్నారు. రేషన్ బియ్యం వందల లోడ్‌ల లారీలు రీసైకిల్ చేసి పొరుగు రాష్ట్రాలకు తరలిపోతున్నాయి. బీరు ఫ్యాక్టరీలకు పశువుల దాణాకో, కోళ్ల దాణాకో వాటిని ఉపయోగించుకొంటున్నారు. ఎన్టీఆర్ నేతృత్వంలోని తెలుగు దేశం ప్రభుత్వం ఏప్రిల్ 1983లో రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టిన తరువాత రేషన్‌కార్డులకు తెలుగు నేలపై డిమాండ్ పెరిగింది. పౌరసరఫరాలశాఖ సంవత్సరానికి తొలుత 22లక్షల టన్నుల బియ్యం అవిభక్తఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పేద ప్రజలకు పంపిణీ చేసింది. రెండు రూపాయలకు కిలో బియ్యం లబ్దిపొందాలంటే అప్పుడు వార్షిక ఆదాయం మూడువేల కంటే తక్కువ ఉండాలని నియమముండేది. వారికి గ్రీన్‌కార్డు ఇచ్చారు. ఆకుపచ్చ రేషన్ కార్డు కోసం 1985లో వార్షిక ఆదాయం ఆరువేలకు పెంచారు ఫలితంగా 10.2మిలియన్‌కు లబ్దిదారుల కుటుంబాలు చేరుకున్నాయి. ఆదాయపరిమితి ఆరువేలకు ఎక్కువ ఉన్నవారికి రూ.2.75 కిలో బియ్యాన్ని అందజేశారు. రాష్ట్రంలోని 34వేల చౌకధరల దుకాణాలకు బియ్యం రవాణా చేసేందుకు అప్పుడు ఏటారూ. 24కోట్ల రూపాయలు ఖర్చుచేసేవారు. వార్షిక ఆదాయం మూడువేలు ఉన్నప్పుడు సంవత్సరానికి 13.7లక్షల టన్నులు మాత్రమే బియ్యం సరిపోయేవి. ఎప్పుడైతే వార్షిక ఆదాయం పెరిగిందో 1985 -86లో బియ్యం కోటాను 21.95లక్షల కోట్ల టన్నులకు పెంచారు. 1983లో బియ్యం కోసం 80కోట్లు పేద లకు రెండు రూపాయలకు కిలోబియ్యం సరఫరాకు ఖర్చుచేస్తే 1986-87నాటికి 230కోట్లకు ఆ వ్యయం పెరిగింది. పిడి ఎస్ బియ్యం భారం పెరగడంతో ఎపిఎస్‌సిఎస్‌సి బియ్యం ధరను 2:50కు పెంచాలని సూచించినా ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు ససెమిరా అన్నారు. ఆంధ్రప్రదేశ్‌పై భారం తగ్గించుకోవడానికి బోగస్ కార్డుల ఏరివేత చేసినా అంతగా ఫలితం ఇవ్వలేదు. అవిభక్త ఆంధ్రప్రదేశ్ రెండురాష్ట్రాలుగా 2014న విడిపోయినా ఇప్పటికీ బోగస్ కార్డులు బియ్యం అక్రమరవాణా మాత్రం ఆగిపోలేదు.



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2011 జనాభా లెక్కల ప్రకారం 2,10,22,588 కుటుం బాలలో 8,45,80,777 మంది జనాభా ఉంది. ప్రస్తుతం ఒక్క తెలంగాణలో 89,96,083 కుటుంబాలు ఫుడ్‌సెక్యూ రిటి కార్డులు కలిగిఉన్నారు. 2.83కోట్లు కుటుంబ సభ్యులకు యూనిట్‌కు 6కిలోల చొప్పన బియ్యం పంపిణీ చేస్తారు. నెలకు లక్షా79వేల మెట్రిక్ టన్నులు చొప్పున సంవత్సరానికి 21.48 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం పేదలకు పంపిణీ చేస్తున్నారు. దీనికోసం ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం 3586 కోట్ల రూపాయలు ఖర్చుచేస్తున్నది. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ లో 1.49 రేషన్ కార్డుదారులు ఉన్నారు వారికి సరఫరా చేసే బియ్యంకు ఏటా 3580కోట్ల రూపాయలు వ్యయం చేస్తున్నది. ఇంటిముందుకే బియ్యం సరఫరా చేసే పథకం గతంలో వైఎస్ జగన్ అమలు చేసేవారు దీనికోసం 530 కోట్లరూపాయలు ఆనాటిప్రభుత్వం ఏటా ఖర్చుచేసేది. 9260మంది వాహనమిత్రులు ఉపాధి కూడా పొందేవారు. వైట్ రేషన్‌కార్డు తో ఉచిత వైద్య పథకం ముడిపడి వుండటంతో వైద్యం కోసం బియ్యం కార్డులు తీసుకొంటున్నారు. దారిద్ర్యరేఖకు ఎగువన ఉన్నవారు కూడా రేషన్‌కార్డులు కలిగి ఉంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో వాహన మిత్ర బియ్యం అక్రమరవాణాకు ఉపయోగించడానికి మార్గం మరింత సులభతరం చేశాయని ప్రస్తుత ప్రభుత్వం వాటిని రద్దుచేసింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో రేషన్ బియ్యం పక్కదారి పట్టడం సర్వసాధారణమైన అంశంగా మారింది. తెలంగాణలో రేషన్ కార్డుల జారీ విషయంలో క్యాబినెట్ సబ్ కమిటి వేశారు. అక్టోబర్ నెల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని సెప్టెంబర్16 జరిగిన క్యాబినెట్ సబ్‌కమిటి ప్రకటన చేసింది. అయితే సోమవారం ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి మంత్రులు రాజనర్సింహ, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సిఎస్ శాంతికుమారి, పౌరసరఫరాలశాఖ కమీషనర్ డిఎస్‌చౌహాన్ డిజిటల్ కార్డు జారీచేయాలని నిర్ణయించారు. తెలంగాణ ప్రభుత్వం ఒకే కార్డు ఒకే రాష్ట్రంతో సరికొత్త ప్రయోగం చేయడంతో కొత్తగా రేషన్‌కార్డు కోసం ఎదురు చూసేవారికి ఆశాభంగం అవుతున్నది. అక్టోబర్ నుంచి దరఖా స్తులు స్వీకరిస్తారని భావించిన ఔత్సాహికు ఉత్సాహంపై నీళ్ల చల్లినట్లు అయింది. సెప్టెంబర్ 16న జలసౌధలో సమావేశమైన మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైన అనంతరం సివిల్ సప్లయ్ శాఖమంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రెవెన్యూమంత్రి కొత్తగా అక్టోబర్ నుంచి దరఖాస్తు చేసు కొనేవారికి ఆదాయ పరిమితి నిబంధనలపై కూడా పరిశీలన చేస్తున్నామని తెలిపారు. గ్రామీణప్రాంతాల్లో లక్షన్నర ఆదాయం లేదా మూడున్న ఎకరాల తరి, ఏడు ఎకరాలఖుష్కి ఉన్నవారు ఆహారభద్రత కార్డు పొందటానికి దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. పట్టణ ప్రాంతాలవారికి రెండు లక్షల వార్షిక ఆదాయం తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన నాటి నుంచి రేషన్ కార్డులు జారీచేస్తామని ఊరిస్తూనే ఉన్నారు. ప్రజాభవన్‌లో రేషన్ కార్డుల కోసం వేలాది దరఖాస్తు చేసుకున్నారు. అంతే కాదు డిసెంబర్ 20,21,22 తేదిల్లో మీ సేవ కేంద్రాల వద్దకు పెద్దఎత్తున రాష్ట్ర వ్యాప్తం గా దరఖాస్తు చేసుకోవడానికి లబ్దిదారులు తరలివచ్చారు. ఆరుగ్యారెంటీలు రేషన్ కార్డుల కోసం దర ఖాస్తు చేసుకోవడానిని అని ప్రజలు పోటిపడ్డారు. రేషన్‌కార్డు వైద్యంకు సంబంధించిన కార్డులు వేరువేరుగా ఉంటాయని ప్రభుత్వం నుంచి లీక్‌లు వచ్చాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పా టైన తరువాత ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినకెసిఆర్ రేషన్‌కార్డుల జారీకి ఒక విధానం ఆచరించలేదు. ఉప ఎన్నికలు ఉన్న ప్రాంతాల్లో మాత్రమే రేషన్‌కార్డులు ఇచ్చి గెలుపుబాటలో పయనించేవారు. ఆయన హయాంలో 49,476 ఫుడ్‌సెక్యూరిటి కార్డులు జారీ చేశారు. మొత్తం పదిసంవత్సరాలలో కేసిఆర్ కారణంగా కొత్తగా విడిపోయిన కుటుంబాలకు రేషన్‌కార్డులు లభించలేదు. చివరకు పెండ్లి చేసుకుని ఇంటికి వచ్చిన ఇల్లాలు పేరు కూడా రేషన్ కార్డులోకి చేర్చడానికి అనుమతి ఇచ్చే అవకాశం కూడా ఇవ్వలేదు. ఫలితంగా అనేకమంది పేదలకు యూనిట్‌కు ఆరు కిలోల బియ్యం అందకుండాపోయింది. ఇంట్లో పిల్లలు పుట్టినా వారి పేరుకూడా కుటుంబ జాబితాలో లేకుండాపోయింది. ●

---

# చిక్కుల్లో 'రామయ్య'!

కర్ణాటక

**ఎ.వి.వి ప్రసాద్**

ముడా కుంభకోణం కోరలు కర్ణాటకలో మరింతగా పరచుకొంటున్నాయి. ముఖ్యమంత్రి సిద్దరామయ్య మెడకు బలంగా చుట్టుకొంటున్నాయి. ఆయన రాజీనామా డిమాండ్ చేస్తూ విధానసౌధ (అసెంబ్లీ) వద్ద, బెంగళూరు నగరంలోని మరికొన్ని ప్రాంతాలలో బిజెపి పెద్దఎత్తున ఆందోళనలు జరుపుతుండడంతో కర్ణాటక రాజకీయం గతవారం మరింత వేడెక్కింది. మైసూరు పట్టణాభివృద్ధి ప్రాధికార సంస్థ (ముడా) స్థలాల కేటాయింపుల్లో భారీగా అక్రమాలు జరిగాయనీ, వాటిలో ముఖ్యమంత్రి సిద్దరామయ్య కుటుంబ సభ్యుల హస్తం ఉన్నదనీ ఆరోపణలు రావడంతో అవి అటు తిరిగి, ఇటు తిరిగి ఆయన మెడకే బలంగా చుట్టుకోవడం ఆరంభించాయి. గతవారం ఆయనపై విచారణకు హైకోర్టు అనుమతించడంతో అవి ఇప్పుడు మరింతగా బిగియడం మొదలు పెట్టాయి. అటు ముడా కుంభకోణం, ఇటు వాల్మీకి కుంభకోణం రెండూ బిగియడంతో సిద్దరామయ్యకు ఊపిరి సలపని పరిస్థితి ఏర్పడింది. ఆయన సీటు కోసం నిరీక్షిస్తున్న ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్‌కు ఈ వ్యవహారం ఊతమిచ్చినట్లయింది. ముఖ్యమంత్రిని అవినీతి కేసులో ప్రాసిక్యూట్ చేసేందుకు గవర్నర్ తవర్ చంద్ గెహ్లోట్ ఇది వరకే అనుమతి ఇచ్చారు. దాని రద్దుకోసం సిఎం సిద్దరామయ్య హైకోర్టులో వేసిన పిటిషన్ వీగిపోవడంతో ఆయనకు గట్టి దెబ్బే తగిలింది. ముడా లేఔట్ల ద్వారా సిఎం సతీమణి పార్వతి, ఆయన బావమరిది ప్రధానంగా లబ్ది పొందారన్నది ప్రధానమైన ఆరోపణ. దానితో తనకు సంబంధం లేదని సిద్దరామయ్య అంటున్నప్పటికి ఎవరైనా ఎలా ఒప్పుకోగలరు? ముడా కుంభకోణంలో సిద్దరామయ్య కుటుంబం భారీగానే లబ్ధిపొందిందన్నది ప్రత్యర్థుల వాదం. ముఖ్యమంత్రి భార్య పార్వతి నుంచి కెసరె అనే గ్రామంలో 'ముడా' 3.16 ఎకరాలుసేకరించింది. ఈ స్థలాన్ని పార్వతి సోదరుడు మల్లికార్జున ఓ రైతు వద్ద 2004లో కొనుగోలు చేశారనీ, 2005 లో పార్వతికి బహుమతిగా ఇచ్చారనీ రికార్డులు తెలుపుతున్నాయి. కాగా, ఆస్థలం అసలు యజమాని అయిన రైతుకు కేవలం రూ.5.95లక్షలు మాత్రమే ఇచ్చి కొనుగోలు చేశారు. ఈ భూమిని మూడాకు ఇచ్చి, ప్రతిగా ఖరీదైన ప్రాంతంలో పార్వతిఅందుకున్న స్థలాల విలువ ఇప్పుడుదాదాపు 65కోట్లు. ఎక్కడ స్థలం కావాలో తెలుపుతూ తన భార్య 'ముడా'ను కోరలేదనీ, ఆమెకువాటిని ఎలా రాబట్టుకోవాలో తెలుసుననీ సిద్దరామయ్య చేసిన ఓ ప్రకటన కూడా తాజాగా సంచలనం సృష్టిస్తోంది. ముఖ్యమంత్రి చేసే ప్రకటనలకు, వెలుగులోకి వస్తున్న విషయాలకు మధ్యపొంతన కుదరడం లేదని కూడా భావిస్తున్నారు. తనకు భూములు ఎక్కడ కావాలో పేర్కొంటూ భార్య సిద్దరామయ్యకు 2014 లోనే ఓ లేఖరాశారనీ, ఆ లేఖలో ఇంకా చాలా విషయాలు ఉన్నాయనీ అంటున్నారు. ఆ లేఖ ప్రకారమే అప్పట్లో ఎసింగా ఉన్న సిద్దరామయ్య భూములు కేటాయించారనీ, వాట విలువచాలా అధికంగా ఉన్నా, సిఎం నుంచి



సిద్దరామయ్య

ఆదేశాలు రావడంతో అధికారులు ఆమెకు స్థలాలు కేటాయించారనీ తెలుస్తోంది. పార్వతికి స్థలాన్ని కేటాయించడానికి 3,500ప్రదేశాలు ఉన్నప్పటికీ, ఖరీదైన విజయనగర్‌లోనే ముడా కేటాయించిందనే విషయం ఆర్‌టిఐ ద్వారా వెలుగులోకి వచ్చింది. అంతేగాక, సిద్దరామయ్య కుమారుడు యతీంద్ర ఎమ్మెల్యే హోదాలో ముడా సమావేశంలో పాల్గొన్న విషయం కూడావెలుగులోకి వచ్చింది. దానితో విచారణ జరపవలసిందిగా గవర్నర్ గెహ్లోట్ ఆదేశించడం, దానిపై ముఖ్యమంత్రి హైకోర్టుకు వెళ్లడం, తర్వాత కోర్టు కూడా గవర్నర్ ఆదేశాలను బలపరుస్తూ తీర్పునివ్వడంజరిగాయి. గత మంగళవారం (24, సెప్టెంబరు) హైకోర్టు గవర్నర్ ఉత్తర్వులు చట్టబద్ధమే అనిస్పష్టం చేయడంతో సిద్దరామయ్య పరిస్థితి ముందు నుయ్యి, వెనుక గొయ్యిలా మారింది. నెల రోజుల క్రితం ఆగస్టు16న గవర్నర్ ఉత్తర్వులు వెలువడినప్పటి నుంచి కర్ణాటక రాజకీయం వేడెక్కినా, తాజాగా హైకోర్టు ఆదేశాలతో మరింత వేడెక్కింది. విచారణకు తాను వెనుకాడడం లేదనీ, అయితే రాజీనామా చేసే ప్రసక్తికూడా లేదనీ, ఆయన అంటుండడంతో వ్యవహారం మరింత ఆసక్తికరంగా మారింది. పార్టీ పరువును దృష్టిలో ఉంచుకొని ఆయన రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ నేతలనుంచి కూడా డిమాండ్ రావడంతో ప్రత్యర్థి బిజెపికి మరింత బలం చేకూరినట్లయింది. మైసూరు జిల్లా కెసెరెగ్రామంలో సిఎం భార్యపార్వతికి ఉన్న మూడుఎకరాల 16 గుంటల భూమిని దేవనార్ లేఔట్‌కోసం ముడా సేకరించింది. పరిహారంగా 50:50 పథకం కింద 2021లో మైసూరులోని ఖరీదైన విజయనగర ప్రాంతంలో ఏకంగా 14ఖాళీ ప్లాట్లను కేటాయించింది. పార్వతి నుంచి తీసుకున్న భూమి కంటె వీటివిలువ రూ. 45 కోట్లు ఎక్కువ. ఆమె సోదరుడు మల్లికార్జున స్వామి ఆ భూమిని ఆమెకు బహుమతిగా ఇచ్చారని సిద్దరామయ్య చెప్పగా, ఇతరుల భూమిని అక్రమంగా లాక్కున్నట్లు విపక్షాలు ఆరోపిస్తున్నాయి. ముఖ్యమంత్రి హోదాలో సిద్దరామయ్య స్వయంగా అన్నిప్లాట్లు ఆమెకు కేటాయించేట్లు చేశారనీ, అందుకు అనేక లిఖిత సాక్ష్యాలున్నాయనీ విపక్షాలుంటున్నాయి. ఈ వివాదం తేలాలంటే విచారణ ఒక్కటేమార్గం. హైకోర్టు నుంచిఆదేశాలు రాగానే ప్రజాప్రతినిధుల ప్రత్యేకకోర్టు న్యాయాధికారి సంతోష్ భట్ ఉత్తర్వులిస్తూ లోకాయుక్త పోలీసులు ఆరోపణలపై విచారణ జరపాలనీ, దర్యాప్తు నివేదికను డిసెంబరు24లోగా సమర్పించాలనీ పేర్కొన్నారు. లోకాయుక్త పోలీసులు అవసరమైతే ఆయన్ని అదుపులోకి తీసుకుని కూడా విచారణ జరపవచ్చు. ఇటువంటి సంక్లిష్ట స్థితిలో ఆయన అధికారానికి దూరంగా ఉంటేనే విచారణ సజావుగా సాగడానికి అవకాశం ఉంటుంది. కోర్టు ఆదేశించే వరకు ఆగకుండా నైతిక విలువలను దృష్టిలో ఉంచుకొని విచారణ కాలంలో ఆయన అధికారం చెలాయించకపోవడమే ఉత్తమం. విచారణలో నిర్దోషిగా రుజువైతే ఆయన అభిమానులకు అంతకంటె కావలసింది ఏముంటుంది. ●

---

# నిత్య అసమ్మతినేతకు పట్టం!

జపాన్

**గన్ని మోహన్**

అంతర్జాతీయంగా ఆసియా దేశాల్లో జపాన్‌కు ఉన్న ప్రాధాన్యం ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఆర్థికంగా కానీ, సాంకేతికపరంగా కానీ, పారిశ్రామిక రంగంలోను భారీస్థాయిలో పెట్టుబడులతో ప్రపంచ దేశాల్లో సైతం తన ఉనికిని చాటుకున్న దేశం. అభివృద్ధి చెందిన దేశాల్లో అగ్రగామిగా వెలుగొందుతున్న ఈ దేశంలో రాజకీయ అనిశ్చితి ఒక ప్రధాన మంత్రిని సాక్షాత్తూ బహిరంగ సభలోనే కాల్చివేసిన సంఘటనలతో అట్టుడికిన తరుణంలో ప్రస్తుత ప్రధాని ఫుమియో కిషిడా రాజకీయ వారసుడి ఎంపిక అనివార్యం అయింది. ఈ నేపథ్యంలో జరిగిన ప్రధాని ఎంపిక ఇప్పుడు ప్రపంచ దేశాలను ఆకర్షించింది. జపాన్‌లోని అధికారంలో ఉన్న లిబరల్ డెమొక్రటిక్ పార్టీ ఎల్డీపీ నిర్వహించిన ఓటింగ్‌లో ఒకప్పుడు రక్షణ మంత్రిగా పనిచేసిన 67ఏళ్ల షిగేరు ఇషిబా ఎంపికయ్యారు. ప్రస్తుత ప్రధానమంత్రి ఫుమియో కిషిడా పదవీకాలం సెప్టెంబరు నెలాఖరుతో పూర్తవుతుంది. అవినీతి ఆరోపణలు ఆయన్ను వెంటా డటంతో ఎన్నికల్లో పోటీకి ఆయన ఆసక్తి చూపించలేదు. దీనితో ఎల్డీపికి అనివార్యంగా కొత్త అభ్యర్థి ఎంపిక చేపట్టాల్సి వచ్చింది. పార్లమెంటులో మెజార్టీ ఉన్న పార్టీ నాయకుడే ప్రధానిగా ఎన్నికవుతూ వస్తుండటం జపాన్‌లోని రాజకీయ సాంప్రదాయంగా వస్తుంది. అందుకు అనుగుణంగానే ఎల్డీపీ పార్లమెంటు సభ్యులతో పాటు పది లక్షలమంది పార్టీ ప్రతినిధులు ఓటింగ్‌లో పాల్గొన్నారు. ప్రధానమంత్రి పదవి కోసం ఇద్దరు మహిళలు సహా మొత్తం తొమ్మిది మంది ఎంపిలు పోటీ పడ్డారు. ఇషిబాతోపాటు ఆర్థిక భద్రత మంత్రి సనాయెతకైచి చివరివరకూ పోటీలో నిలిచినా ఇషిబాకే పార్టీ కేడర్, ఎంపిలు పట్టం కట్టారు. ప్రధాన ప్రత్యర్థిగా నిలిచిన తకైచి గెలిస్తే జపాన్ మొట్టమొదటి మహిళా ప్రధానిగా రికార్డుసాధించి ఉండేవారు. ఎంపిల ఓట్లు 368, స్థానిక ప్రభుత్వాల్లోని ఓట్లు 47వరకూ ఉన్నాయి. ఇషిబాకు అనుకూలంగా 215 ఓట్లు, తకైచికి అనుకూలంగా 194ఓట్లు వచ్చాయి. కొందరు ఎంపిలు ఓటింగ్‌కు గైర్హాజరయ్యారు. ప్రస్తుత జపాన్ ప్రధాని కిషిడా, ఆయన కేబినెట్ మంత్రులు ఇక ప్రభుత్వం నుంచి తప్పుకోవా ల్సిందే. అక్టోబరు ఒకటవ తేదీ వారు రాజీనామా చేసిన తర్వాత అదేరోజు పార్లమెంటరీ ఓటింగ్‌లో ఇషిబాను ప్రధానిగా ఎన్నుకోవడం ఇక లాంఛనప్రాయమేనని చెప్పాలి. 1957 ఫిబ్రవరి నాలుగో తేదీ జన్మించిన ఇషిబా టోక్యోలోని చియోడావవార్డులో జన్మించారు. తండ్రి జిరో ఇషిబబా కూడా ప్రభుత్వంలో నిర్మాణరంగ వైస్‌మినిస్టర్‌గా పని చేసారు. ఆ తర్వాత తండ్రి జిరో తట్టోరి ప్రిఫెక్చర్‌కు గవర్నర్‌గా కూడా పని చేసారు. దీనితో కుటుంబం తట్టోరికే తరలి వెళ్లింది. 67ఏళ్ల షిగేరు ఇషిబా న్యాయ విద్యను అభ్యసించిన తర్వాత పిన్న వయసులోనే రాజకీయ అరంగేట్రంచేసారు. 29 ఏళ్ల వయసులో 1986 లో ఎల్డీపి టికెట్‌పై



షిగేరు ఇషిబా

తొలిసారిగా పార్లమెంటుకు ఎన్నికయ్యారు. 38 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎన్నో కీలక పదవులు చేపట్టారు. ఎల్డీపీ సెక్రటరీ జనరల్‌గా కూడా వ్యవహరించారు. వ్యవసాయం రక్షణశాఖల మంత్రిగా పనిచేసారు. ప్రధానికావాలని ఎప్పటి నుంచో తన ఫోకస్‌ను పెంచుకుంటూ వచ్చారు. గతంలో కూడా నాలుగు పర్యాయాలు శక్తి వంచన లేకుండా ప్రయత్నించి విఫలమయ్యారు. ఐదోసారి ప్రయత్నించి విజయం సాధించారు. షింజో అబేతో కూడా ఆయన పార్టీ అధ్యక్ష పదవికి పోటీపడ్డారు. అయితే స్వల్ప మెజార్టీతో అబే చేతిలోఓటమి చవిచూసారు. ఇషిబా తండ్రి కూడా రాజకీయ నాయకుడే. ఆయన కేబినెట్ మంత్రిగా కూడా పనిచేసారు. కిషిడాకు, ఇషిబాకు ఉన్న భేదాభిప్రాయాల వల్లనే ఎల్డీపీలో ఇషిబాకు ప్రాధాన్యం తగ్గింది. అందువల్లనే ఇషిబాకు అధికార పార్టీలో ఉంటూనే అంతర్గత నిరంతర అసమ్మతి నేతగా ముద్రపడింది. అందువల్లనే ఇషిబాకు గత ప్రభుత్వంలో మంత్రి పదవి లభించలేదు. తరచూ తన విమర్శలతో ప్రభుత్వాన్ని ఇరుకున పెడుతున్న ఇషిబాను కిషిడా ప్రభుత్వం పక్కన పెట్టింది. అయినా కూడా తన నిరసన గళాన్ని వినిపిస్తూనే వచ్చారు. ప్రజలపట్ల తనకు ఎంతో నమ్మకం ఉందని ధైర్యం, నిజాయితీతో ఎల్లప్పుడూ నిజాలే మాట్లాడతానని అందుకే తాను అధికార పార్టీపెద్దలకు మింగుడుపడనని చెపుతుంటారు. ఎల్డీపీ అధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాత ఇషిబా మాట్లాడుతూ జపాన్‌ను సురక్షితమైన, సౌభాగ్యవంతమైన దేశంగా మార్చివేస్తానని చెప్పుకొచ్చారు. ద్రవ్యోల్బణం, అధిక ధరల నుంచి ప్రజలకు విముక్తి కల్పించడమే తన లక్ష్యంగా వెల్లడించారు. ప్రజల జీవనప్రమాణాలు పెరిగితే దేశం ఆర్థికంగా మరింత అభివృద్ధిలోకి వస్తుందని, పునరుత్పాదక ఇంధన వనరులకు ప్రాధాన్యం ఇస్తామంటూ చెప్పారు. కొత్తప్రధాని వ్యాఖ్యలను బట్టి చూస్తుంటే అణుఇంధన వినియోగం తగ్గించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఇంధనంపై ఆధారపడే తత్వం తగ్గాలని చెపుతున్నారు. అలాగే నాటో తరహా కూటమి ఆసియా ఖండంలో కూడా ఏర్పాటు కావాలన్నదే తన ఆకాంక్ష అని చెపుతున్న ఇషిబా ధోరణి అమెరికా ఇతర అగ్రరాజ్యాలకు వ్యతిరేక దిశగా వెళుతున్నారా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. అంతేకాకుండా సహజంగా పెళ్లయిన మహిళలకు అటు అత్తింటి ఇంటిపేరు లేదా పుట్టింటి వారి ఇంటి పేరు ఉంటుంది. కానీ ఇషిబా రెండు ఇంటిపేర్లతో కొనసాగేలా చట్టం తీసుకు రావాలని భావించారు. ఇలాంటి చట్టం అవసరమని ఆయన ఎప్పటినుంచో డిమాండ్ చేయడమే కాదు ప్రభుత్వంపై ఒత్తిడి కూడా తెచ్చేవారు. అలాగే స్వలింగ వివాహాలపట్ల కూడా ఆయన సానుకూలంగా ఉన్నారు. ఈనేపథ్యంలో ఇషిబా అనుసరించే విదేశాంగ విధానం, దేశ ఆర్థికవృద్ధికి చేపట్టే ప్రణాళికలు ఇరుగుపొరుగు సంబంధాలపై షిగేరు అనుసరించే విధివిధానాలు ఇప్పుడు జపాన్ ఆర్థిక వృద్ధికి దిక్సూచిగా మారతాయని చెప్పాలి. ●

---

# ప్రజాభిప్రాయాన్ని మారుస్తున్న సోషల్ మీడియా!



శ్రీనివాస్ గుండోజు

సోషల్ మీడియా.. ఇప్పుడు దీని ప్రభావం సమాజంపై తీవ్రంగాఉందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఓవైపు రీల్స్ పిచ్చితో యువత, మహిళలు వెర్రెక్కిపోతున్నారు. మరోవైపు ఫేక్ న్యూస్‌తో ప్రజలు కన్ఫ్యూజన్‌కు గురవుతున్నారు. ప్రపంచాన్ని అరచేతిలో ఉంచుతూ ఎన్నో ఉపయోగాలను సామాన్యునికి చేరువ చేసింది సోషల్ మీడియా. సాంఘిక, అసాంఘిక కార్యకలాపాలకు సోషల్ మీడియా వినియోగం గణనీయంగా పెరిగిపోయింది. విఐపీల నుంచి సామాన్య నిరక్షరాస్యుని వరకు సోషల్ మీడియా టూల్స్ వాడుతుండటంతో సమాజంలో, రాజకీయాల్లో మార్పులు తీసుకురాగలిగే శక్తిగా సోషల్ మీడియా అవతరించింది. ముఖ్యంగా ఫేస్‌బుక్, యూట్యూబ్, వాట్సాప్‌లు మేధావుల నుంచి నిరక్షరాస్యుల వరకు ప్రభావితం చేస్తున్నాయి. సమాజంలో మార్పులకు సోషల్ మీడియా యాప్స్‌లో కంటెంట్ విస్తృతంగా వ్యాప్తి చెందిందనే చెప్పవచ్చు. దీనితో సోషల్ మీడియాలో వ్యాప్తి చెందే కంటెంట్ ఆధారంగా పౌరులు ఆయా ప్రభుత్వాల పనితీరునుఅంచనా వేసే పరిస్థితులు ప్రస్తుతం నెలకొన్నాయి. ముఖ్యంగా రాజకీయ పార్టీల భవితవ్యాన్ని ప్రస్తుతం సోషల్ మీడియా వేదికలు నిర్ణయిస్తున్నాయని భావించవచ్చు. రెండు తెలుగు రాష్ట్రాల్లో తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను పరిశీలిస్తే ఈ విషయం బోధపడుతుంది. తెలంగాణలో రాజకీయ పరిస్థితిని పరిశీలిస్తే 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ఘన విజయం సాధించి రెండోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అయితే, అప్పటికే బిఆర్ఎస్‌పై సోషల్ మీడియా వేదికల్లో తీవ్రమైన వ్యతిరేక భావజాలం విస్తరించినప్పటికీ అప్పటికి తెలంగాణలో ప్రధాన ప్రత్యామ్నాయ పార్టీ ఏదీ స్ట్రాంగ్‌గా లేకపోవడంతో బిఆర్ఎస్‌కు అడ్డు లేకుండా పోయింది. పైపెచ్చు ప్రత్యర్థి పార్టీలు ఎన్నికలకు సిద్ధం కాకముందే ముందస్తుకు బిఆర్ఎస్ వెళ్లి ముందస్తుగా ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించి వ్యతిరేకతను క్షేత్ర స్థాయిలో చక్కదిద్దుకొని ఎన్నికల్లో విజయం సాధించింది. అయితే, ఆ తరువాత పరిస్థితులు బిఆర్ఎస్ ప్రభుత్వం పట్ల తీవ్రంగా మారాయి. అయినప్పటికీ కేసిఆర్ అందించిన ఉచిత సంక్షేమ పథకాలు, జిల్లా స్థాయి నుంచి తండా స్థాయి వరకు చేసిన అభివృద్ధికి ప్రజలు అనుకూలంగానే ఉన్నప్పటికీ యూట్యూబ్, ఫేస్‌బుక్, వాట్సాప్ లాంటి సోషల్ మీడియా మాధ్యమాల్లో బిఆర్ఎస్ వ్యతిరేక భావజాలం తీవ్రంగా వ్యాప్తి చెందుతూ వచ్చింది. అయినప్పటికీ ఫేస్‌బుక్, యూట్యూబ్ లాంటి సామాజిక మాధ్యమాల్లో బిఆర్ఎస్ వ్యతిరేక భావజాలం తీవ్రంగా వ్యాప్తి చెందింది. తీన్మార్ మల్లన్నతో పాటు పలువురు జర్నలిస్టులు యాంటీ బిఆర్ఎస్ భావజాలాన్ని యూట్యూబ్ ఛానెళ్ల ద్వారా భారీ స్థాయిలో విస్తరించారు. అలాగే, లక్షల సభ్యులు కలిగిన ఫేస్‌బుక్ పేజీలు కూడా యాంటీ బిఆర్ఎస్ కంటెంట్‌తో విస్తరించాయి. ఈ పరిస్థితులను అప్పటి టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి బాగా క్యాష్ చేసుకొని ప్రచార కార్యక్రమాల్లో సోషల్ మీడియా వార్తలు తాలూకు ఉదంతాలను గట్టిగానే లేవనెత్తారు. దీంతో ప్రజల్లో బిఆర్ఎస్ పట్ల తీవ్ర వ్యతిరేకత మొదలైంది. అయితే, కేసిఆర్‌తో పాటు కేటిఆర్ కూడా సోషల్ మీడియా ప్రభావాన్ని తక్కువగా అంచనా వేస్తూ సోషల్ మీడియాలో తీవ్రంగా అవినీతి, భూకబ్జా ఆరోపణలు ఎదుర్కొన్న సిట్టింగ్ ఎమ్మెల్యేలకే మళ్లీ అసెంబ్లీ టికెట్స్ అందించి ముందుకు సాగారు. దీంతో ఎవరిపైనైతే సోషల్ మీడియా వేదికల్లో అవినీతి, భూకబ్జా ఆరోపణలు తీవ్రంగా వచ్చాయో దాదాపు వారందరూ ఓడిపోయారు. ఫలితంగా బిఆర్ఎస్ అధికార పీఠాన్ని కోల్పోవాల్సి వచ్చింది. దీనితో తెలంగాణలో సోషల్ మీడియా వేదికలు ప్రభుత్వ మార్పుకు నాంది పలికినట్టయింది. ఇక ఆంధ్రప్రదేశ్ రాజకీయ పరిస్థితులను పరిశీలిస్తే వైసిపి ప్రభుత్వంపై క్షేత్ర స్థాయిలో ప్రజల్లో అంతగా వ్యతిరేకత లేదనే చెప్పాలి. జగన్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పెన్షన్లు, అమ్మ ఒడి, పేదలకు ఉచిత ఇంటి స్థలం, ఆరోగ్యశ్రీ లాంటి పథకాలతో పాటు, కోవిడ్ సమయంలో



జగన్ పరిపాలన చాలా సమర్థవంతంగా నిర్వహించడం జరిగింది. జగన్ మాత్రం ప్రధాన మీడియా ఛానెళ్లను దిన పత్రికలతో పాటు సోషల్ మీడియాను సైతం పెద్దగా లెక్క చేయలేదనే చెప్పాలి. ప్రధాన మీడియా ఛానెళ్లు, దినపత్రికలను జగన్ విస్మరించినప్పటికీ సోషల్ మీడియాపై దృష్టి సారించి తగు జాగ్రత్తలు తీసుకొని ఉంటే 2024 ఎన్నికల ఫలితాలు మరీ ఇంత దారుణంగా ఉండేవి కావేమో. అసెంబ్లీలో చంద్రబాబు సతీమణిని అవమానించడం, చంద్రబాబు అరెస్ట్ ఉదంతాలు అపర చాణక్యుడైన చంద్రబాబు సోషల్ మీడియా వేదికల ద్వారా సానుభూతిని పొందడమే కాకుండా ఆ ఉదంతాలు జగన్ సర్కార్ పట్ల ఆగ్రహంగా మార్చుకోగలిగారని చెప్పవచ్చు. అలాగే, జగన్ సర్కార్‌లోని మంత్రుల భాష సోషల్ మీడియాలో చాలా ప్రభావం చూపింది. మంత్రులు, ఎమ్మెల్యేల రౌడీయిజం, భూకబ్జా ఆరోపణలు సైతం సోషల్ మీడియా వేదికల్లో అత్యధికంగా విస్తరించాయి. సోషల్ మీడియాలో యాంటీ జగన్ భావజాలం లక్షల సభ్యులున్న ఫేస్‌బుక్ పేజీలు, ట్విట్టర్, వాట్సాప్ వేదికల ద్వారా విచ్చలవిడిగా వ్యాప్తి చెందాయి. అయితే, ఇవేవీ పట్టించుకోకుండా ప్రజలకు ఉచిత పథకాలు అందించాం కాబట్టి తమకు ఓట్లు అనుకూలంగా వేస్తారనే నమ్మకంతో ఎన్నికల్లో ముందుకు సాగడంతో 2024 ఎన్నికల్లో జగన్ అట్టర్ ఫ్లాప్ అయ్యారని చెప్పవచ్చు. నిజానికి 2022 చివరి వరకూ జగన్ సర్కార్ పైన ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత లేదు. 2023 ప్రథమార్థం నుంచే పొలిటికల్ సోషల్ మీడియా క్యాంపెయిన్లు తమ పనిని మొదలుపెట్టి ఎన్నికల నాటికి జగన్ సర్కార్‌పై ప్రజాభిప్రాయాన్ని పూర్తిగా మార్చగలిగాయని చెప్పవచ్చు. రాజకీయాలపై సోషల్ మీడియా ప్రభావాన్ని పరిశీలిస్తే రెండు తెలుగు రాష్ట్రాల్లోని బిఆర్ఎస్, వైసిపి పార్టీలు అధికారం రాకముందు ఒకలా.. అధికారం వచ్చాక ఒకలా వ్యవహరించాయి. ఏపిలో చంద్రబాబు పాలనను పడగొట్టడానికి వైసిపి సోషల్ మీడియాను సమర్థవంతంగా వినియోగించుకొని "బైబై బాబు" అంటూ వీడియోలు ట్రెండ్ చేసి సోషల్ మీడియా వేదికగా భారీగా వ్యాప్తి చేసింది. చంద్రబాబు వ్యతిరేక కంటెంట్‌ను భారీగా వ్యాప్తి చెందించి 2019 ఎన్నికల్లో భారీ విజయం సాధించింది వైసిపి. అయితే, అధికారంలోకి వచ్చాక సోషల్ మీడియాపై శ్రద్ధ తగ్గించి అధికార కార్యకలాపాలకే పరిమితమైంది. దీనితో ప్రతిపక్ష టిడిపి సోషల్ మీడియాపై పట్టు సాధించి జగన్ వ్యతిరేక భావజాలాన్ని భారీగా వ్యాప్తి చెందించింది. ఫలితంగా తాజా ఎన్నికల్లో వైసిపిని చిత్తు చిత్తుగా ఓడించింది. అదేవిధంగా, తెలంగాణసాధన కాలం నుంచి, అధికార పగ్గాలు చేపట్టేదాక నాటి టిఆర్ఎస్‌కుసోషల్ మీడియా అండగా నిలిచింది. అయితే, అధికార పగ్గాలు చేపట్టాక అప్పటి టిఆర్ఎస్, ఇప్పటి బిఆర్ఎస్ సోషల్ మీడియాపై శ్రద్ధ వహించకుండా వ్యవహరిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు, వీడియోలుచేసినవారిని అరెస్టులు కూడా చేయించింది. కానీ, ప్రభుత్వంపై వ్యాప్తిచెందే వ్యతిరేక భావజాలానికి ధీటుగా ప్రభుత్వ అనుకూలాంశాలను సోషల్ మీడియాలో వ్యాప్తి చెందించటంలో విఫలమైంది. దీనితో బిఆర్ఎస్‌పై అభిప్రాయ మార్పు మొదలై అది కాంగ్రెస్‌కు అనుకూలంగామారి ఎన్నికల్లో ఓటమి చవిచూడాల్సి వచ్చింది. మొత్తం మీద రాజకీయాలపై సోషల్‌మీడియా తీవ్రప్రభావం చూపుతోందని చెప్పవచ్చు. క్షేత్రస్థాయిలో ప్రజాభిప్రాయాలను మొదట కృత్రిమంగా మార్చుతూ ఎన్నికలు సమీపించే నాటికి అది సహజ వ్యతిరేకతగా రూపుదాల్చేలా సోషల్ మీడియా చేయగలుగుతోందని రెండు తెలుగు రాష్ట్రాల్లో మారుతున్న ప్రభుత్వాల పరిస్థితులను బట్టి అంచనా వేయవచ్చు. నేటి తీరికలేని సమాజంలో అరచేతిలో వైకుంఠంలా సోషల్ మీడియా ప్రతి ఒక్కరి చేతిలోకి రావడంతో వాస్తవ పరిస్థితులను చూడలేనిస్థితిలో ప్రజలందరూ ఉన్నారు. ఫలితంగా సోషల్ మీడియాలో భారీగా ఎలాంటి భావజాలాన్ని వ్యాప్తి చేయగలిగితే ఆ దిశగానే ప్రజాభిప్రాయం మారుతోందని చెప్పవచ్చు. ఈ క్రమంలోనే తెలంగాణలో బిఆర్ఎస్ వ్యూహాత్మకంగా అడు గులు వేస్తోందని చెప్పవచ్చు. సోషల్ మీడియా ప్రభావాన్ని గుర్తించకుండా గతంలో కేసిఆర్ చేసిన తప్పునే ప్రస్తుతం ముఖ్యమంత్రి చేస్తున్నారని భావించవచ్చు. మరి ఈ పరిస్థితులు ముఖ్యమంత్రికి ఎలాంటి ఫలితాలను ఇస్తాయో వేచి చూడాలి. ●



# ఇజ్రాయెల్ దాడుల్లో హెజ్బుల్లా చీఫ్ హసన్ నస్రల్లా హతం

## డిఫెన్స్ ఫోర్స్ ధ్రువీకరణ

**బీరుట్, సెప్టెంబరు 28:** హెజ్బుల్లా లక్ష్యంగా దాడులు కొనసాగిస్తున్న ఇజ్రాయెల్ శుక్రవారం భీకరంగా విరుచుకుపడింది. ఈ క్రమంలోనే బీరుట్‌లోని హెజ్‌బొల్లా ప్రధాన కార్యాలయంపై విధ్వంసకర బాంబులను ప్రయోగించింది. ఈ దాడుల్లో హెజ్బుల్లా చీఫ్ హసన్ నస్రల్లా మరణించినట్లు తాజాగా ఇజ్రాయెల్ డిఫెన్స్ ధ్రువీకరించింది. ఈ మేరకు తమ 'ఎక్స్' ఖాతాలో పోస్టు చేసింది. 'నస్రల్లా ఇక ఈ ప్రపంచాన్ని ఉగ్రవాదంతో భయభ్రాంతులకు గురిచేయలేడు' అని రాసుకొచ్చింది. అటు ఇజ్రాయెల్ వార్ రూమ్ దీనిపై స్పందించింది. 'ఆపరేషన్ న్యూ ఆర్డర్' మిషన్ విజయవంతమైనట్లు వెల్లడించింది. శుక్రవారం రాత్రి దక్షిణ లెబనాన్‌లోని దాహియాలోని ఇళ్ల కింద నేలమాళిగలో ఉన్న హెజ్‌బొల్లా ప్రధాన కార్యాలయంపై ఐడిఎఫ్ వైమానిక దాడులు చేసిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో నస్రల్లా ఇదే కార్యాలయంలో సమావేశం నిర్వహిస్తున్నట్లు తమకు పక్కా సమాచారం వచ్చిందని ఇజ్రాయెల్ మిలిటరీ వెల్లడించింది. ఈ దాడుల్లో భవనం పూర్తిగా ధ్వంసమైందని, ఇందులో నస్రల్లా సహా ఎవరూ బతికే అవకాశాలు లేవని ఆ తర్వాత ఐడిఎఫ్ అభిప్రాయం వ్యక్తం చేసింది. తాజాగా అతడు మృతి చెందినట్లు ధ్రువీకరించింది. ఈ దాడుల్లో ఆరుగురు మృతి చెందినట్లు లెబనాన్ ఆరోగ్య శాఖ ప్రకటించింది. హసన్ నస్రల్లా మరణ వార్తలపై హెజ్బుల్లా ఇంకా స్పందించలేదు. అయితే, శుక్రవారం రాత్రి అతడు కాంటాక్ట్‌లో లేడని హెజ్‌బొల్లా వర్గాలు వెల్లడించాయి. అటు నస్రల్లా కుమార్తె కూడా ఈ దాడుల్లో చనిపోయినట్లు ఇజ్రాయెల్ మీడియా కథనాలు వెల్లడించిన సంగతి తెలిసిందే. దక్షిణ బీరుట్‌లోని హెజ్బుల్లా స్థావరాలపై జరిపిన వైమానిక దాడుల్లో జైనబ్ నస్రల్లా మరణించినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. ఆమె మృతిని కూడా హెజ్‌బొల్లా గానీ, లెబనాన్ అధికారులు గానీ ధ్రువీకరించలేదు. శనివారం ఉదయం కూడా లెబనాన్‌లోని బెకా వ్యాలీలో ఐడిఎఫ్ వైమానిక దాడులతో విరుచుకుపడింది. ఇందులో హెజ్బుల్లా క్షిపణి యూనిట్ కమాండర్ మహమ్మద్ అలీ ఇస్మాయిల్‌ను తుదముట్టించినట్లు ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. మరోవైపు, బీరుట్‌లో దాడుల నేపథ్యంలో హెజ్బుల్లా ప్రతీకార చర్యలకు దిగింది. ఇజ్రాయెల్ భూభాగాలను లక్ష్యంగా చేసుకొని రాకెట్లతో విరుచుకుపడింది.



# ఆ మూడు కుటుంబాలే నాశనం చేశాయ్..

## జమ్ముకాశ్మీర్ ప్రచారంలో ప్రధాని మోడీ

**శ్రీనగర్, సెప్టెంబరు 28:** కాంగ్రెస్, ఎన్సీ, పిడిపి ఈమూడు కుటుంబ పార్టీలతో జమ్ముకాశ్మీర్‌ప్రజలు విసిగిపోయారని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. మూడో విడత జరిగే ఎన్నికల కోసం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధానిమోడీ అవినీతి, ఉద్యోగాల్లో వివక్షను ఈప్రాంత ప్రజలు కోరుకోవడం లేదన్నారు. ఉగ్రవాదం, వేర్పాటువాదం, రక్తపాతానికి దూరంగా ఉండాలని జమ్ము కాశ్మీర్‌ప్రజలు కోరుకుంటున్నారని ప్రధాని అన్నారు. దేశం కోసం ప్రాణాలు త్యాగంచేసిన జవాన్ల విలువ కాంగ్రెస్‌కు తెలియదంటూ ఆ పార్టీపై తీవ్ర ఆరోపణలు చేసారు. కాంగ్రెస్ హయాంలో సరిహద్దుల్లో కాల్పులు జరిగినప్పుడల్లా ఆ పార్టీ తెల్ల జెండాలను ఎగురవేసింది. కానీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భారత్ ఉగ్రవాదులపై ఎదురుకాల్పులకు దిగింది. 2016 సెప్టెంబరు 28 రాత్రి మెరుపుదాడులు జరిగాయి. శత్రువుల భూభాగంలోకే వెళ్లి దాడిచేసి నవభారతను నేడు ప్రపంచం అంతాచూసిందని మోడీ అన్నారు. దేశ రక్షణకోసం జవాన్లుచేసిన త్యాగం విలువ ఆ పార్టీకి తెలియదని ఎన్నటికీ దేశం గౌరవించదని నాలుగుదశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ సైనికులను మాయమాటలు చెప్పిందని వన్ ర్యాంక్ వన్ పెన్షన్ అమలుచేస్తామంటూ వారికి ఆశలు కల్పించి ఇవ్వలేదని తీవ్ర ఆరోపణలు చేసారు. జమ్ముకాశ్మీర్‌లోని ఏడు జిల్లాల పరిధిలో తొలిదశకింద 24 శాసనసభ నియోజక వర్గాలకు ఎన్నికలు జరిగాయి. ఎన్నికల్లో బిజెపి విజయం సాధిస్తుందని ప్రధాని ధీమా వ్యక్తం చేసారు. ఈ విజయదశమి మనందరికీ ఎంతో ప్రత్యేకమని జమ్ముకాశ్మీర్‌లో తొలిసారిగా బిజెపి ప్రభుత్వం పూర్తి మెజార్టీతో అధికారంలోకి వస్తుందని మోడీ విశ్వాసం ప్రకటించారు.

# 300 యూనిట్ల విద్యుత్ ఉచితం

## రూ.25 లక్షల వరకూ ఉచిత వైద్యం

## 200 గజాల ఇళ్లస్థలం లేదా పక్కా ఇల్లు

## హర్యానాలో కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో



**చండీఘర్, సెప్టెంబరు 28:** హర్యానా అసెంబ్లీ ఎన్నికలకోసం కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోను విడుదలచేసింది. ఉచిత విద్యుత్, ఉచిత వైద్యం, మహిళలకు ఆర్థికసాయం, పంటలకు గిట్టుబాటు ధరలు, ఎంఎస్‌పి, కులగణన నిర్వహణ వంటి అంశాలు మేనిఫెస్టోలో ఉన్నాయి. కాంగ్రెస్ నేత భూపీందర్‌సింగ్ హుడా, రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లోత్, హర్యానా పిసిసి అధ్యక్షుడు ఉదయ్‌భాన్‌లు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. తమ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రతి కుటుంబానికి 300 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందచేస్తామని, 25 లక్షలరూపాయల వరకూ ఉచిత వైద్య సౌకర్యం కల్పిస్తామని వెల్లడించింది. మధ్యప్రదేశ్‌లో ప్రకటించిన లాడ్లీ బెహెన్ యోజన, మహారాష్ట్రలో నలడ్కీబెహెన్ యోజనా పథకాల తరహాలోనే హర్యానాలో కూడా మహిళలకు పథకం ప్రకటించారు. ప్రతి నెలా 18 నుంచి 60 ఏళ్ల మహిళలకు నెలసరి 2000 రూపాయలు అందచేస్తామని చెప్పారు. మేనిఫెస్టోలో గ్యాస్ సిలిండర్లను మహిళలకు 500 కే అందిస్తామనికూడా హామీ ఇచ్చింది. లోక్‌సభ ఎన్నికల తరహాలోనే కాంగ్రెస్ ఎంఎస్‌పికి చట్టబద్ధత కల్పిస్తామని, పంటలకు నష్టపరిహారం వెంటనే అందచేస్తామని వెల్లడించింది. అలాగే రైతు కమిషన్‌ను ఏర్పాటుచేస్తామని, రైతులకు డీజిల్‌పై సబ్సిడీ కూడా ఇస్తామని వివరించింది. అలాగే హర్యానాలోని నిరుపేదలకు 200గజాలస్థలం, ఇల్లు కట్టుకోలేనివారైతే వారికి రెండుగదుల పక్కా ఇల్లు అందిస్తామని వివరించింది. అలాగే ప్రభుత్వం పాలన చేపట్టిన వెంటనే రాష్ట్రంలో కులగణన చేపడతామని ప్రకటించింది. అలాగే క్రీమీలేయర్‌ను పదిలక్షలకు పెంచుతామని వెల్లడించింది. కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుద్యోగ యువతకు రెండులక్షలు ఉద్యోగాలు కల్పిస్తామని, రాష్ట్రాన్ని డ్రగ్‌రహితంగా మారుస్తామని ప్రకటించింది. అలాగే పింఛన్‌దార్లకోసం పాత పింఛన్ వ్యవస్థనే అమలు చేస్తామని, సామాజిక న్యాయం అందిస్తామని చెపుతూ పార్టీ సీనియర్ సిటిజన్లకు ఆరువేల రూపాయలు, వితంతువులు, వికలాంగులకు బుధపా పింఛన్ అందిస్తామని, దివ్యాంగ్ పెన్షన్, విధవా పెన్షన్లను కూడా అందచేస్తామని ప్రకటించింది. కురుక్షేత్రలో యూనివర్సిటీని ఏర్పాటుచేస్తామని, గురుగోవింద్‌సింగ్‌జీ పేరిట వర్సిటీ ఏర్పాటవుతుందని హామీ ఇచ్చింది. అలాగే పంజాబి భాషను గౌరవిస్తామని, మేవత్‌లో ఇందుకోసం ప్రత్యేక వర్సిటీని ఏర్పాటుచేస్తామన్నారు. కాంగ్రెస్ నాయకుడు భూపేందర్‌సింగ్ హుడా మాట్లాడుతూ కఠోరశ్రమతో మేనిఫెస్టోను రూపొందించామని రాజస్థాన్‌తోపాటు అనేక ఇతరరాష్ట్రాల్లో అమలవుతున్న పథకాలను పరిశీలనచేసి కొత్తగా రూపొందించామన్నారు. మేనిఫెస్టో ఛైర్మన్ గీతా, రాజస్థాన్ మాజీ సీఎం అశోక్ గెహ్లోత్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 90 స్థానాలున్న హర్యానా అసెంబ్లీకి వచ్చేనెల ఐదున ఎన్నికలు జరుగుతాయి. ఓట్ల లెక్కింపు అదేనెల 8వ తేదీ జరుగుతుంది. 2019లో బిజెపి ఏకైక అతిపెద్దపార్టీగా వచ్చింది. 40 స్థానాలు గెలుచుకుంది. కాంగ్రెస్ 30 స్థానాలతో రెండో అతిపెద్దపార్టీగా నిలిచింది. మరో ప్రాంతీయ పార్టీ జన్‌నాయక్ జనతాపార్టీ పదిమందితో మూడోస్థానంలో నిలిచింది. అందువల్లనే మనోహర్‌లాల్ ఖట్టర్ ప్రభుత్వం జెజెపి మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

# మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపై సిఇసి ప్రత్యేక సమీక్ష



**ముంబయి,సెప్టెంబరు 28:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సన్నాహకాలను ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ శనివారం సమీక్షించారు. ముంబయికి వచ్చిన ఆయన అన్ని విభాగాల అదికారులతో సమావేశం అయ్యారు. ఎన్నికల కమిషనర్లు జ్ఞానేష్‌కుమార్, ఎస్ఎస్ సంధు, జిల్లా ఎలక్టోరల్ అధికారులు ఎస్పీలు, మున్సిపల్‌కమిషనర్లు, డివిజనల్ కమిషనర్లు పలువురు ప్రభుత్వ సీనియర్ అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ ఏడాది ప్రారంభంలో లోక్‌సభ ఎన్నికల సమయంలో జరిగిన ఎన్నికల నేరాలపై విచారణ వేగవంతంచేయాలని రాష్ట్రపోలీస్‌లకు రాజీవ్‌కుమార్ ఆదేశాలు జారీ చేసారు. తర్వాత జరిగిన మీడియా సమావేశంలో ఎన్నికల తేదీలపై రాజీవ్‌కుమార్ స్పందించారు. మహారాష్ట్రలోని 288 నియోజక వర్గాల్లో 25ఎస్సీ, 29 ఎస్టీ నియోజకవర్గాలు ఉన్నట్లు చెప్పారు. ప్రస్తుత మహారాష్ట్ర అసెంబ్లీ గడువు నవంబరు 26వ తేదీతోముగుస్తున్నదని అందువల్ల ఆ తేదీకి ముందే ఎన్నికలు పూర్తికావాల్సి ఉంటుందని వివరించారు. రాష్ట్రంలో మొత్తం 9.59 కోట్లమంది ఓటర్లు ఉన్నారని, వారిలో 4.59 కోట్లమంది పురుషులు, 4.64 కోట్లమంది స్త్రీలు ఉన్నట్లు తెలిపారు. 18-19 ఏళ్లుకలిగి తొలిసారి ఓటింగ్ హక్కు పొందినవారి సంఖ్య ప్రోత్సాహకరంగా ఉందని సుమారు 19.48 లక్షలమందివరకూ ఉంటారని చెప్పారు. నవంబరు 26వ తేదీతో అసెంబ్లీ గడువు ముగియనుందని ఈసీ వివరించిన నేపథ్యంలో అక్టోబరులో ఎన్నికలు ఉంటాయని రెండు విడతల్లో ఎన్నికలు జరిగే అవకాశం ఉందని మహారాష్ట్రలోని రాజకీయ పార్టీల నాయకులు చెపుతున్నారు.

# ముంబయికి మరోసారి ఉగ్రముప్పు

## నగర వ్యాప్తంగా ముందస్తు జాగ్రత్తలు

**ముంబయి, సెప్టెంబరు 28:** దేశ ఆర్థిక రాజధాని ముంబయిలో భయానక పరిస్థితులు నెలకొన్నాయి. ముంబయి మహానగరానికి మరోసారి ఉగ్రముప్పు పొంచి ఉందని కేంద్ర నిఘా వర్గాలు హెచ్చరించాయి. దీనితో అప్రమత్తమైన నగర పోలీసులు ముంబై వ్యాప్తంగాభద్రతను కట్టుదిట్టంచేసారు. ఎక్కడికక్కడ తనిఖీలుచేపట్టారు. రద్దీప్రాంతాలతోపాటు మతపరమైన ప్రాంతాల్లోసైతం పోలీసులు భారీగా మొహరించారు. ఆయా ప్రాంతాల్లో మాక్‌డ్రిల్స్ కూడా నిర్వహించారు. నగరంలోని డిసిపిలు కూడా తమ తమ జోన్లలో భద్రతా ఏర్పాట్లపై అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేసారు. ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే ముందు జాగ్రత్త చర్యగా వెంటనే పోలీసులకు సమాచారం అందచేయాలని సూచించారు. అయితే పండుగల సీజన్ నేపథ్యంలో నగరంలో భద్రతను కట్టుదిట్టంచేసినట్లు అధికారులు తెలిపారు.



ఈ నెల 10 రోజుల పాటు గణేశ్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకున్న ముంబయి వాసులు ఇపుడు దుర్గాపూజ, దసరా, దీపావళి పండుగలకు సిద్ధం అవుతున్నారు. నవంబరులో మహారాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికలు జరిగే అవకాశం ఉండటంతో ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా భద్రతను కట్టుదిట్టం చేసినట్లు పోలీసు ఉన్నతా ధికారులు వివరించారు.



# ఐఎన్ఎస్ అధ్యక్షుడుగా శ్రేయామ్స్ కుమార్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 28:** ది ఇండియన్ న్యూస్ పేపర్ సొసైటీ అధ్యక్షుడుగా ఎంవి శ్రేయామ్స్ కుమార్ ఎన్నికయ్యారు. ఆయన మాతృభూమి దినపత్రికకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. న్యూఢిల్లీలోని ఐఎన్ఎస్ భవనంలో 85వ వార్షిక సమావేశం విడియోకాన్ఫరెన్స్‌ద్వారా జరిగింది. ఈ సమావేశంలో 2024-25 సంవత్సరానికి అధ్యక్షుడుగా ఎంవి శ్రేయామ్స్‌కుమార్‌ను ఎన్నుకున్నారు. డిప్యూటీ అధ్యక్షుడుగా వివేక్ గుప్తా, ఉపాధ్యక్షుడుగా లోక్‌మత్ ప్రతినిధి కరణ్ రాజేంద్ర దర్డా, అమర్ ఉజాలానుంచి తన్మయ్ మహశ్వరి కోశాధికారిగాను, మేరీపాల్ ప్రధాన కార్యదర్శిగాను ఎన్నికైనట్లు ఇండియన్ న్యూస్ పేపర్ సొసైటీ తెలిపింది. ఇక తెలుగు పత్రికల పరంగా సాక్షి నుంచి కెఆర్‌పి రెడ్డి, ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ నుంచి వివేక్ గోయెంకా, టెలిగ్రాఫ్ నుంచి అతిదేవ్ సర్కార్, దైనిక్ జాగరణ్‌నుంచి మహేంద్రమోహన్‌గుప్తా, ఈనాడు నుంచి ఐ. వెంకట్, మళయాల మనోరమ నుంచి జయంత్ మెమెన్ మాథ్యూలు కార్యవర్గంలో సభ్యులుగా ఎంపికయ్యారు.

# నేరం రుజువయితే మాజీ ప్రిన్సిపాల్‌కు ఉరిశిక్షే

## బెయిల్ నిరాకరించిన సిబిఐ కోర్టు జడ్జి

**కోల్‌కత్తా, సెప్టెంబరు 28:** ఆర్జీకర్ మెడికల్ కళాశాలప్రిన్సిపల్‌పై సిబిఐ నమోదు చేసిన కేసులు విచారణ చేస్తున్న సిబిఐ ప్రత్యేక కోర్టు మాజీ ప్రిన్సిపాల్ సందీప్‌ఘోష్‌కు బెయిల్ నిరాకరించింది. ఆయనపై నమోదయిన అభియోగాలు తీవ్రస్థాయిలో ఉన్నాయని, నేరాలు రుజువయితే ఆయనకు మరణశిక్ష కూడా పడుతుందని న్యాయమూర్తి వ్యాఖ్యలుచేయడంతో ఈకేసు సంచలనంగా మారింది. సిబిఐ ఘోష్‌తోపాటు టాలా పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఒను కూడా అరెస్టుచేసింది. సాక్ష్యాలను తారుమారు చేయడం, ఎఫ్ఐఆర్‌నమోదుచేయడంలో జాప్యం వంటివి చోటుచేసుకున్నాయని, ట్రైనీడాక్టర్ సాక్షాత్తూ ఆసుపత్రిలోనే అత్యాచారానికి గురయి ఆ తర్వాత హత్యకు గురయినా కళాశాల యాజమాన్యం సవ్యరీతిలో కేసును చేపట్టలేదని సిబిఐ చేసిన ఆరోపణలతో కోర్టు ఏకీభవించింది. ఈనెల 25వ తేదీ జారీచేసిన ఈ ఉత్తర్వుల్లో కేసు డైయిరీని పరిశీలిస్తే కేంద్ర దర్యాప్తుసంస్థ చేపట్టిన విచారణ వేగవంతంగానే ఉన్నట్లు విశ్వసించింది. అదనపు చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ఎస్ డే గోష్‌కు బెయిల్ నిరాకరించారు. ఈకేసు అత్యంత అరుదైన కేసు అని ఆరోపణలు రుజువయితే నిందితుడికి మరణశిక్ష ఒక్కటే పడుతుందని ఆయన అన్నారు. కోర్టు ఆయనకు బెయిల్‌మంజూరుచేస్తే న్యాయాన్ని పక్కన పెట్టినట్లే అవుతుందని వానయఖ్యానించారు. మరికొందరితోకలిసి నేరానికి పాల్పడితే ప్రధాన నిందితుడితోపాటు నేరం జరిగిన ప్రాంతంలో ఇతరులు కూడా ఉండాల్సిన అవసరం లేదని చెప్పారు. కోర్టు అభిజిత్ మోండల్‌కు కూడా బెయిల్ నిరాకరించింది. సిబిఐ అభ్యర్థనమేరకు మోండల్‌ను, ఘోష్‌ను ఈనెల 30వ తేదీవరకూ జ్యుడిషియల్ కస్టడీకి అనుమతించింది. ఘోష్‌ను తప్పుడు కేసుల్లో ఇరికించారని ఆయన తరపు న్యాయవాది వ్యాఖ్యలుచేసారు. ఈ నేరం చేసారనడానికి ఆయనపై ఎలాంటి ఆధారాలను సేకరించలేకపోయారని, సాక్ష్యాలు తారుమారు చేసేందుకు కుట్రలు చేసారని కల్లబొల్లి ఆరోపణలు సిబిఐ చేస్తోందని వాదించారు.





# కేంద్ర ఆర్థికమంత్రిపై కేసు నమోదు చేయాలి: గజానన హెగ్డే

**బెంగళూరు, సెప్టెంబర్ 28:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌పై కేసు నమోదుకు చట్టసభ ప్రతినిధుల న్యాయస్థానం బెంగుళూరు తిలక్ నగర్ పోలీసులకు ఉత్తర్వులు జారీ చేసింది. బిజెపికి నిధులు వచ్చేందుకు ఎన్నికల బాండ్ల పేరుతో పలువురు పారిశ్రామికవేత్తలను నిర్మలా సీతారామన్ బెదిరించారని జనాధికార సంఘర్ష పరిషత్తుకు చెందిన ఆదర్శ్ అయ్యర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు దాఖలు చేయటానికి వెళ్లగా, పోలీసులు ఫిర్యాదును తిరస్కరించటంతో ఆయన న్యాయస్థానానికి మొర పెట్టుకున్నారు. విచారణ తర్వాత న్యాయమూర్తి సంతోశ్ గజానన హెగ్డే ఈ కేసుపై ఎఫ్ఐఆర్ నమోదు చేయమని పోలీసులను ఆదేశించారు. అక్టోబర్ 10కి తదుపరి విచారణ వాయిదా వేసినట్లు తెలిపారు.

# కుల్గాంలో ఎన్‌కౌంటర్ ,ఇద్దరు మిలిటెంట్లు హతం

## నలుగురుసైనికులు, అదనపు ఎస్పీకి తీవ్రగాయాలు



**శ్రీనగర్, సెప్టెంబరు 28:** జమ్ముకాశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలో భద్రతా దళాలకు మిలిటెంట్లకు మధ్య జరిగిన కాల్పుల్లో ఇద్దరు మిలిటెంట్లు హతమయ్యారు. తొలుత కాల్పులు ప్రారంభించిన వెంటనే నలుగురు సైనికులు, ఒక పోలీస్ అదికారికి తీవ్ర గాయాలయ్యాయని వారిని వెంటనే ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. తెల్లవారుతుండగానే అడిగమ్ దేవ్‌సర్‌కుల్గామ్ ప్రాంతంలో కాల్పులు ప్రారంభించారు. భద్రతా దళాలు ఈప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టారు. ఉగ్రమూకల కదలికలను గుర్తించాయి. దీనితో వెంటనే కాలునపలుప్రారంభించారు. గాలింపు కాస్తా తర్వాత ఎదురుకాల్పులకు దారితీసింది. సమీపంలో నక్కి ఉన్న ఉగ్రవాదులు వెంటనే కాల్పులుజరిపారు. విచక్షణారహితంగా కాల్పులు జరపడంతో నలుగురు ఆర్మీ సిబ్బంది, పోలీస్ అదనపు ఎస్పీలు గాయపడ్డారు. ఈ కాల్పుల్లో ఇద్దరు మిలిటెంట్లు హతమయ్యారు. ఇద్దరూ కూడా స్థానికులేనని పోలీసులు గుర్తించారు. అవంతిపోరా ప్రాంతంలో పోలీసులు ఆరుగురు అనుమానిత మిలిటెంట్లను అరెస్టుచేయడంతో ఉగ్రవాదులు నక్కి ఉన్నట్లు గుర్తించారు. వారినుంచి అదునాతన పేలుడు సామగ్రి, ఆయుధాలు, ఆయుధ సామగ్రిని స్వాధీనంచేసుకున్నారు. అలాగే మిలిటెంట్ సాహిత్యం కూడా వారినుంచి రాబట్టారు. పాకిస్తాన్‌లోని జైషే ముహ్మద్ సంస్థనుంచి వారికి స్పష్టమైన ఆదేశాలు అందినట్లు మిలిటెంట్లు వెల్లడించారు. స్థానిక యువతకు శిక్షణ ఇచ్చి మనదేశంపైనే దాడులకు పురిగొలుపుతున్నట్లు గుర్తించారు. త్రాల్‌లోని పోలీస్ స్టేషన్‌లో ఈ ఏడుగురిపైనా కేసునమోదు చేసారు. అలాగే ఉగ్రవాదులకు కొంత నగదును కూడా పంపిణీచేసినట్లు తేలింది. ఇప్పటివరకూ ఆరుగురిని అరెస్టుచేసారు. భారీ ఎత్తున ఆయుధాలు ఆయుధ సామగ్రితోపాటు అధునాతన ఐఇడిలు, రిమోట్లు, 30 డిటోనేటర్లు, 17 బ్యాటరీలు 20వేల నగదును కూడా రికవరీ చేసారు.

# భద్రతామండలిలో భారత్ సభ్యత్వ డిమాండ్‌కు పెరుగుతున్న మద్దతు

## తాజాగా భూటాన్, పోర్చుగీస్ ప్రధానుల మద్దతు

**న్యూయార్క్, సెప్టెంబరు 28:** ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వతసభ్యత్వం కల్పించాలన్న డిమాండ్‌కు ప్రపంచ దేశాలనుంచి మద్దతు పెరుగుతోంది. సంస్కరణలు రావాలని ప్రవేశపెట్టిన ప్రతిపాదనకు కూడా ప్రపంచదేశాలు మద్దతిచ్చాయి. ఇప్పటికే అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ దేశాలు భద్రతా మండలిలోసభ్యత్వాన్ని సమిర్థించాయి. ఇపుడు కొత్తగా భూటాన్ ప్రధాని త్సేరింగ్ తోబ్గే, పోర్చుగీస్ ప్రధానమంత్రి లూయిస్ మోంటెనెగ్రోలు కూడా మద్దతు ప్రకటించారు. ప్రస్తుతం సమితి భద్రతా మండలిలో కేవలం అమెరికా, బ్రిటన్, చైనా, ఫ్రాన్స్, రష్యా దేశాలుమాత్రమే శాశ్వతసభ్యదేశాలుగా ఉన్నాయి.



వీటికి మాత్రమే ఏ తీర్మానంపైన అయినా వీటో చేసి వీగిపోయేటట్లు చేసే అధికారాలుంటాయి. ఏళ్లతరబడి ఇప్పటికీ భారత్ వివిధ అంతర్జాతీయ వేదికలపై శాశ్వత సభ్యత్వం కల్పించాలని డిమాండ్‌చేస్తూ వచ్చింది. అయితే చైనా ఇందుకు మొదటినుంచి మోకాలొడ్డుతూ వస్తోంది. ఐక్యరాజ్యసమితిలో సమగ్ర సంస్కరణలు రావాలని ప్రస్తుతపరిస్థితులకు అనుగుణంగా సంస్కరణలు అతనయవసపరమని భూటాన్‌ప్రధాని త్సేరింగ్ తోబ్గే అన్నారు. ప్రస్తుత మండలి గతకాలం నాటి అవశేషాలుమాత్రమేనని స్పష్టం చేసారు. దక్షిణాదిప్రపంచం ఇపుడు ఎంతో ఆర్థికవృద్ధితో ఉందని అందుకు అనుగుణంగా భారత్‌కు శాశ్వతసభ్యత్వం అత్యవసరమని వెల్లడించారు. గ్లోబల్ సౌత్ అంటే ఆర్థికంగా అభివృద్ధిచెందుతున్న దేశాలు, పేదరికం, ఆకలిమంటలు ఎక్కువ ఉన్న దేశాలను మండలి గ్లోబల్ సౌత్‌గా చూస్తోంది. ఉత్తరాది దేశాలకంటే ఈ దేశాల్లో ఆర్థికవృద్ధి తక్కువ అన్న నినాదానికి భారత్ చెక్‌పెట్టింది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా మారుతున్న సంగతి తెలిసిందే. తక్కువ ఆర్థికవృద్ధిచెందిన దేశాల కేటగిరీలో ఉన్న దేశాలకు భారత్ చేయూతనిస్తోందని ఆయన అన్నారు. అందువల్లనే భారత్‌కు విధిగా భద్రతా మండలిలో శాశ్వత సభ్యత్వం ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం భద్రతామండలి కూడిక కాలం చెల్లిందని, పోర్చుగీసు ప్రధాని లూయిస్ మోంటెనెగ్రో అన్నారు. మండలిలో సంస్కరణలు అవశ్యమని తాము భావిస్తున్నామన్నారు. కొన్ని దేశాల ప్రాతినిధ్యమే లేదని విధిగా వాటికిసైతం కల్పించాలని కోరారు. బ్రెజిల్, భారత్ లాంటి దేశాలకు కూడా యుఎన్ఎస్‌సిలో శాశ్వత సభ్యత్వం కల్పించాలని సూచించారు. విచక్షణారహితంగా వీటో అధికారాలు వినియోగించడానికి భవిష్యత్తులో తావీయకూడదని ఆయన అభిప్రాయపడ్డారు. దీనివల్ల సమితి సభ్యదేశాల్లో వివాదాలకు తెరతీసినట్లవుతున్నదని ఆయన అన్నారు.

# లెబనాన్ జనం బీరుట్‌ను విడిచివెళ్లాల్సిందే

## ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ హెచ్చరిక



**బీరుట్, సెప్టెంబరు 28:** హెజుబల్లాపై ఇజ్రాయెల్ దాడుల పరంపర కొనసాగుతుంది. ఈ తరుణంలో బీరుట్‌లోని దాహియాతోపాటు పౌరురు ప్రాంత ప్రజలు తమ ఇళ్లను వదిలివెళ్లాలని ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్స్ హెచ్చరించింది. ఈ మేరకు ఎక్స్‌లో ఓ విడియోని పోస్ట్ చేశారు. 'మా యుద్ధం హెజ్‌బొల్లాతో కానీ.. లెబనాన్ ప్రజలతో కాదు. ఇజ్రాయెల్ పౌరులు లక్ష్యంగా హెజ్‌బొల్లా దాదాపు 1,50,000 రాకెట్లు లెబనాన్‌లో ఉంచింది. వాటిల్లో కొన్ని వ్యూహాత్మకంగా పౌరులు నివసించే ప్రాంతాల్లో ఉంచింది. మేము ఆ ప్రాంతాలను నిర్వీర్యం చేయాలని నిర్ణయించుకున్నాం. కాబట్టి ప్రజలు తక్షణమే ఆ ప్రాంతాలను విడిచివెళ్లండి' అని ఐడిఎఫ్ పేర్కొంది. ఇక, ఉత్తర ఇజ్రాయెల్‌లోని పౌరులను హెజ్‌బొల్లా లక్ష్యంగా చేసుకున్నట్లు ఐడిఎఫ్ అధికారి పేర్కొన్నారు. లెబనాన్ నుంచి ప్రయోగించిన రాకెట్‌తో ఆ ప్రాంతం మొత్తం ధ్వంసమైనట్లు వెల్లడించారు. తమ పౌరులను లక్ష్యంగా చేసుకున్న హెజ్‌బొల్లా నుంచి తమ దేశ ప్రజలతోపాటు గాలి, సముద్రాన్ని రక్షించుకుంటామన్నారు. ఇదిలా ఉండగా.. లెబనాన్ రాజధాని బీరుట్‌పై ఇజ్రాయెల్ శుక్రవారం విరుచుకుపడింది. ఈ దాడిలో 300 మంది మృతి చెందినట్లు అక్కడి మీడియా తెలిపింది. ఈ దాడుల్లో హెజ్‌బొల్లా అధిపతి హసన్ నస్రల్లా కూడా మృతి చెందినట్లు సమాచారం. అయితే ఈ విషయాన్ని హెజ్‌బొల్లా వర్గాలు ధ్రువీకరించలేదు.

# ఒకే ఇంట్లో తండ్రి నలుగురు కుమార్తెల అనుమానాస్పద మృతి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 28:** ఒకే ఇంట్లో నలుగురు కుమార్తెలతో సహా తండ్రి హతుడయి కనిపించడం పోలీసులను విస్మయానికి గురిచేసింది. ఆ వ్యక్తి తన కుమార్తెలను హత్య చేసి ఆ తర్వాత విషం సేవించి ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. నలుగురి మరణంపై కేసులునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. దేశ రాజధాని ఢిల్లీలోని రంగ్‌పురి ప్రాంతంలోని అద్దె ఇంట్లో నివసిస్తున్న ఒక వ్యక్తి ఆతడి నలుగురు కుమార్తెలు సెప్టెంబరు 24నుంచి బయటకు రాలేదు.తలుపులు మూసి ఉన్న ఇంటి నుంచి దుర్వాసన రావడాన్ని భవన యజమాని ముందురోజు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. ఇంటివద్దకు చేరుకున్న పోలీసులు ఫైర్ సిబ్బంది సాయంతో తలుపులు తెరిచి లోనికి వెళ్లారు. కార్పెంటర్‌గా పనిచేసే 46 ఏళ్ల హీరాలాల్‌శర్మ ఒక గదిలో ఆతడి కుమార్తెలయిన 26 ఏళ్ల నీతు, 24 ఏళ్ల నిక్కి, 23 ఏళ్ల నీరూ 20 ఏళ్ల నిధి మరో గదిలో మరణించి ఉండటాన్ని చూసారు. కుమార్తెల నడుము మెడకు ఎర్రటి దారం కట్టి ఉన్నట్లు గమనించారు. అంతేకాకుండా గదిలో మూడు ప్యాకెట్ల విషం, ఐదు గ్లాసులు, అనుమానాస్పద ద్రవంతో కూడిన చెంచా ఆ ఇంట్లో కనిపించాయని పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో తండ్రి మొదట ఆడపిల్లలకు విషం ఇచ్చి చంపి ఆ తర్వాత విషం సేవించి ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని అనుమానిస్తున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఏడాది కిందటే కేన్సర్‌తో భార్య చనిపోవడంతో హీరాలాల్ అప్పటినుంచి కుటుంబాన్ని సరిగ్గా పట్టించుకోవడం లేదని పొరుగువారు పోలీసులకు తెలిపారు. అనారోగ్యంతో ఉన్న కుమార్తెలకు చికిత్సకోసం ఆసుపత్రుల చుట్టూ ఆతడు తిరిగినట్లు బంధువులు చెప్పారు. ఈ నేపథ్యంలో నలుగురి మరణాలకు కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



## యాదాద్రి లక్ష్మీ నరసింహుని ఆలయ విమానగోపురానికి

# బంగారు తాపడం పనులు మొదలు

### మంత్రి కొండా సురేఖ సమీక్షల మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అనుమతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 28:** యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ నిర్వహించిన వరుస సమీక్షలు, సమావేశాలు సత్ఫలితాలనిచ్చినట్లు తెలుస్తోంది. మంత్రి సురేఖ చొరవతో దేవాలయ విమాన గోపురానికి బంగారు తాపడం పనులను ప్రారంభించేందుకు సిఎం రేవంత్‌రెడ్డి అనుమతి ఇచ్చారు. దీంతో వెంటనే పనులు ప్రారంభించాలని మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు బంగారు తాపడం పనుల బాధ్యతను ఎం/ఎస్ స్మార్ట్ క్రియేషన్స్ కంపెనీకి ప్రభుత్వం అప్పగించింది. ఈ పనులను బ్రహ్మోత్సవాల నాటికి ముందే 2025 మార్చిలోపే పూర్తి చేయాలని మంత్రి సురేఖ అధికారులకు సూచించారు. ఈ పనులను నిరంతరం పర్యవేక్షిం చేందుకుగాను దేవాదాయ ధర్మాదాయ శాఖ ముఖ్యకార్యదర్శి శైలజా రామయ్యర్ చైర్‌పర్సన్‌గా,.ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ కన్వీనర్‌గా, ప్రభుత్వ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అండ్ ప్రాజెక్ట్స్ సలహాదారు, వైటిడిఏ వైస్ చైర్మన్ జి.కిషన్‌రావు, యాదగిరిగుట్ట దేవస్థానా ఈవో, విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ సభ్యులుగా ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ బంగారు తాపడం పనులను పర్యవేక్షిస్తూ సూచనలు, సలహాలివ్వనున్నారు. ఈ మేరకు ప్రభుత్వం బంగారు తాపడం పనులు,ఆ పనుల పర్యవేక్షణకు సంబంధించి ప్రత్యేక కమిటీ ఏర్పాటుకు సంబంధించి రెండు వేర్వేరు జీవోలను జారీ చేసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయ అభివృద్ధి,విస్తరణ పనుల నిమిత్తం భూసేకరణకు అనుమతులను మంజూరు చేస్తూ ప్రభుత్వం మరో జీవోను జారీ చేసింది.




బండ్లగూడ కార్పోరేషన్‌లోని శిశుమందిర్ పాఠశాలలో నూతన పాఠశాల భవనంను ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి బండి సంజయ్.



## భగత్‌సింగ్‌కు నివాళులు అర్పించిన సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 28:** ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు భగత్‌సింగ్ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాళులు అర్పించారు. శనివారం ఉదయం జూబ్లీహిల్స్ నివాసంలో ఆయన చిత్ర పటానికి సిఎం నివాళులు అర్పించారు.

## అక్రమ నిర్మాణాలను కూల్చివేయాల్సిందే

### పిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త :** హైదరాబాద్ నగరంలోని మూసి నది పరివాహక ప్రాంతంలో నిర్మించిన కట్టడాలన్నీ అక్రమ నిర్మాణాలే అని వాటినన్నింటిని కూల్చివేయాల్సిందే అని టిపిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు.శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ మూసినది ప్రక్షాళన జరిగి తీరాల్సిందే అని అభిప్రాయపడ్డారు. దీనివల్ల రెండు జిల్లాలకు సాగునీరు పెరుగుతుందని పెరుగుతున్న జనాభాకు ఆహారభద్రత,తాగునీటి లభ్యత ఉండాలన్నా నదులను చెరువులను కాలుష్యరహితంగా చేయాలని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే గతంలో ఎన్నడు లేని విధంగా ప్రజాపాలన జరుగు తోందని ఇందిరమ్మ రాజ్యాన్ని నిర్మించే లక్ష్యంతో ముందుకు పోతున్నామని ఆయన తెలిపారు. మూసి అంశంలో ప్రతిపక్షాలు అనవసర రాద్దాంతం చేయవద్దని హితవు పలికారు. మూసీ ప్రక్షాళనతో హైదరాబాద్ రూపురేఖలు మారుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఆబి-ఎక్స్ గుర్తులు మూసి పరివాహక ప్రాంతంలోని ఇళ్ళపై తాజాగా అధికారులు ముద్రిస్తుంటే దానిని రాద్దంతం చేస్తున్నారని ఆవేదన చెందారు. సర్వే పేరుతో అనేక ఇళ్ళపై ఈగుర్తు వేశారు ముందుసర్వే చేపట్టి ఎఫ్ టిఎల్ బఫర్ జోన్ పరిధిలో వచ్చే ఇళ్ళను కూల్చుడానికి రంగం సిద్దం చేస్తున్నారని ఆయన తెలిపారు,

## హైడ్రా, మూసీ వ్యవహారాల్లో ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం

### కాంగ్రెస్ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ విడియో విడుదల

**హైదరాబాద్,సెప్టెంబరు28,ప్రభాతవార్త:** హైడ్రా, మూసి వ్యవహారాలలో ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నాయని, ఆక్రమణదారులకు మద్దతుగా నిలిచే ప్రయత్నం చేస్తున్నారని ప్రజలు ఎవరు భయాందోళనకు గురికావొద్దని టిపిసిసి అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ అన్నారు. కూల్చివేతపలై" ఎక్స్ " వేదికగా దయాకర్ వీడియో ప్రకటన విడుదల చేశారు. ప్రజలకు నష్టం చేసే యోచనలో ప్రభుత్వం లేదని ప్రతిపక్షాలు సంయమనంతో ఉండాలని ఆయన కోరారు. కొంతమంది వ్యక్తులు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ప్రజల్లో భయాందోళనను సృష్టించడం వారికి అలవాటుగా మారిందిన మండిపడ్డారు. ఎవరు తమ ఆస్తులు పోగొట్టుకున్నా చట్టపరంగా పరిహారం పొందే హక్కు ఉందని ప్రభుత్వం ఇష్టానుసారంగా కూల్చివేతలు చేయవని వివరించారు. అలాగే మూసి పరిసరప్రాంతాల్లో ఐడెంటిఫికేషన్ మాత్రమే జరుగుతంటే అప్పుడే కూల్చివేతలు జరుగుతున్నట్లుగా చేస్తున్నారని విమర్శలు చేశారు. ప్రభుత్వ ఆస్తులను గుర్తించి కూలగొడుతున్నది అంతేకానీ వ్యక్తుల ఆస్తులను కూలగొడితే ప్రభుత్వాని వచ్చే అదనపు ఆదాయం ఎమీ లేదని ఆయన వివరించారు. కెటిఆర్ హరీష్‌రావులు ఆక్రమణలు జరిగిన చోట ప్రజల పక్షాన ఉండాల్సింది పోయి ప్రభుత్వం తప్పు చేస్తుందని చూపే ప్రయత్నాలు చేస్తున్నారని అద్దంకి దయాకర్ ఆవేదన చెందారు. కేసిఆర్ హాయంలో 27వేల ఆక్రమణలు జరిగాయని వాటిని రక్షించింది కెసిఆర్ కుటంబమే అని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు.బిజెపి నాయకులు తలా ఒక మాటా మాట్లాడుతున్నారని ప్రభుత్వాన్ని అబాసుపాలు చేయడానికి బిఆర్ఎస్ పరోక్ష మద్దతు ఇస్తున్నారని ఆయన అన్నానరు. ప్రభుత్వానికి పనిగట్టుకొని ప్రజా వ్యతిరేక విధానాలు చేయాల్సిన అవసరంలేదని ఆయన అన్నారు. కేంద్రప్రభుత్వ చట్టాలను అనుసరిస్తుంటే బిజెపి కూడా రాజకీయ విమర్శలు చేస్తున్నది అని అన్నారు,. బిఆర్ఎస్ పాలన వల్లే గత పదేళ్ళలో ఈ సమస్యలు వచ్చిపడ్డాయని ఆయన ఆరోపించారు. మధ్యతరగతి ప్రజలు ఎఫ్‌టిఎల్,బఫర్‌జోన్‌లో నివాసాలుకొనుగోలు చేసి నష్టపోతున్నారని అలాంటివారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళను లక్షల్లో కట్టించి ఇచ్చేప్రణాళిక ఉందని ఆయన వివరించారు.

## ఇంటర్ అడ్మిషన్ల గడువు అక్టోబరు 15 వరకు పొడిగింపు

### ఆరోసారి పొడిగించిన ఇంటర్ బోర్డు

### ప్రైవేటు కాలేజీల్లో చేరితే రూ. 500 లేట్ ఫీజు

**హైదరాబాద్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కాలేజీల్లో 2024-25 విద్యాసంవత్సరంలో ఇంటర్ అడ్మిషన్లకి ఆరోసారి గడువును పొడిగించారు. అక్టోబర్ 15 వరకు ఇంటర్ అడ్మిషన్లకి అవకాశం కల్పిస్తూ ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకుంది. ఇంటర్ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లకి రెండో విడత అడ్మిషన్లకి మరోసారి గడువు పొడిగించారు. ఇప్పటికే రెండో విడతలో గడువును ఐదు సార్లు పొడిగించగా.. ఇప్పుడు ఆరోసారి పొడిగిస్తూ ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకుంది. ఇప్పటి వరకు రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో సుమారు 98 వేల మంది విద్యార్థులు చేరినట్టు అధికారులు చెబుతున్నారు. ఇంటర్ మొదటి విడత అడ్మిషన్ల ప్రక్రియ జూన్ 30తో ముగిసింది. దాంతో రెండో విడత అడ్మిషన్ల ప్రక్రియను మొదటిసారి జులై 31 వరకు కొనసాగిస్తూ ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకుంది. అడ్మిషన్లకి ఎక్కువ విద్యార్థులు గడువు కోరుతున్నారని రెండో విడత అడ్మిషన్ల ప్రక్రియను ఆగస్టు 20 వరకు పొడిగించారు. ఆ తరువాత గడువును ఆగస్టు 31 వరకు పెంచారు. మరోసారి ఈ గడువును ఈ నెల 7 వరకు గడువును పెంచుతూ ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకుంది. ఆ తరువాత ఈ నెల 15 వరకు .. ఆ తరువాత ఈ నెల 30 వరకు పొడిగిస్తూ ఇంటర్ బోర్డు నిర్ణయం తీసుకుంది. ఇప్పుడు మరోసారి ఇంటర్ అడ్మిషన్లకి గడువును అక్టోబర్ 15 వరకు పొడిగించినట్టు ఇన్‌ఛార్జ్ ఇంటర్ బోర్డు కార్యదర్శి శ్రీదేవసేన శనివారం నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రంలోని ప్రైవేటు జూనియర్ కాలేజీల్లో చేరితే రూ. 500 లేట్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందని.. ప్రభుత్వ, ప్రభుత్వరంగ కాలేజీల్లో చేరితే లేట్ ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని ప్రకటనలో స్పష్టం చేశారు.

## ప్రధాన సమాచార కమిషనర్, కమిషనర్ల నియామకం తక్షణమే చేబట్టాలి

### ముఖ్యమంత్రికి ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రభుత్వ విభాగాల్లో జరుగుతున్న కార్యకలాపాల వివరాలు ప్రజలకు తెలిసేందుకు వెంటనే ప్రధాన సమాచార కమిషనర్, కమిషనర్ల నియామకం చేబట్టాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంస్థ కార్యదర్శి పద్మనాభ రెడ్డి శనివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాశారు. సమాచార హక్కు చట్టం 15 (1) ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం తప్పనిసరిగా ప్రధాన సమాచార కమిషనర్, కమిషనర్ల నియామం వెంటనే చేబట్టాల్సి ఉందని ఆయన తన లేఖలో తెలిపారు. రాష్ట్రంలో ప్రధాన కమిషనర్ 2020 ఆగస్టు నెలలో, ఐదుగురు కమిషనర్లు 2023 ఫిబ్రవరి నెలలో పదవీవిరమణ చేశారని ఆయన తెలిపారు. గత యేడాదిన్నరగా సమాచార కమిషన్ పని చేయడం లేదని, ఇది సరైన విధానం కాదని ఆయన వెల్లడించారు. ప్రజాస్వామ్య మనుగడకుగానూ సమాచార హక్కు చట్టం ప్రాముఖ్యత ఎంతగానో ఉందని ఆయన తెలిపారు. దీనిపై తమ సంస్థ 2023లో హైకోర్టులో పిల్ వేయగా దీనికి స్పందించిన అడ్వకేట్ జనరల్ వీటి భర్తీకి దరఖాస్తులు కోరామని వెల్లడించారని, అయితే ఇప్పటి వరకు ఎలాంటి భర్తీలు చేబట్టలేదని పద్మనాభరెడ్డి తెలిపారు. సమాచార కమిషన్ పనిచేయక పోవడం వల్ల 15వేల అప్పీళ్లు పెండింగ్‌లో ఉన్నాయని, ఇదే సమయంలో సమాచారం కోసం వచ్చే వారిని ఇక్కడి అధికారులు పట్టించుకోవడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో సర్కారు వెంటనే స్పందించి ఖాళీగా ఉన్న ప్రధాన సమాచార కమిషనర్, కమిషనర్ల నియామం వెంటనే చేబట్టాలని సిఎం రేవంత్‌రెడ్డిని ఆయన కోరారు.

## అంబేద్కర్ వర్సిటీ భూమిని జెఎన్‌ఎఫ్‌యుకి కేటాయించవద్దు

### సిఎం రేవంత్‌రెడ్డికి విద్యావంతులు లేఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకి చెందిన 10 ఎకరాల భూమిని జవహర్‌లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ (జేఎన్ఏఎఫ్ఏయూ)కి కేటాయించడంపై విద్యావంతులు, మేధావులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. భూ కేటాయింపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ పలువురు ప్రొఫెసర్లు, మేధావులు, విద్యావంతులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శనివారం లేక రాశారు. తెలంగాణకి చెందిన 61 మంది మేధావులు, విద్యావంతులు సీఎంకి లేఖ రాశారు. సీఎంకి లేఖ రాసిన వారిలో దేశంలోని పలు విద్యా సంస్థల్లో పనిచేసిన మాజీ వీసీలు, డైరక్టర్లు, మేధావులు, ప్రొఫెసర్లు ఉన్నారు. ఉన్నత విద్యను చదువుకోవడం కోసం పేదలకు, మహిళలకు, బడుగు బలహీన వర్గాల వారికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్‌నయూనివర్సిటీ ఎంతో ఉపయోగకరంగా ఉందని లేఖలో ప్రొఫెసర్లు పేర్కొన్నారు. ఉన్నత విద్య వ్యాప్తికి ఓపెన్ యూనివర్సిటీ చేస్తున్న కృషిని కొనియాడారు. తెలంగాణ సమాజానికి ఓపెన్ యూనివర్సిటీ ఎంతో అవసరమని.. అంతేకాకుండా మారుతున్న అవసరాలను దృష్టిలో ఉంచుకుని విశ్వవిద్యాలయం విస్తరించుకోవల్సిన అవసరం ఉందని ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్, మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కె నాగేశ్వర్, ప్రొఫెసర్ జి హరగోపాల్, టీజీపీఎస్సీ మాజీ చైర్మన్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, ప్రొఫెసర్ కె సీతారామారావు, ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్‌తోపాటు ఆంధ్రజ్యోతి పత్రిక ఎడిటర్ కె శ్రీనివాస్, మన తెలంగాణ పత్రిక ఎడిటర్ దేవులపల్లి అమర్, సీనియర్ పాత్రికేయులు డాక్టర్ కె రామచంద్రమూర్తి, వీక్షణం సంపాదకులు ఎన్ వేణుగోపాల్ తదితరులు సీఎంకి శనివారం లేఖ రాశారు.

## బుచ్చమ్మది ముమ్మాటికి ప్రభుత్వ హత్య

### ఎంపి ఈటల రాజేందర్

**కెపిహెచ్‌బి కాలనీ, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** బుచ్చమ్మది ఆత్మహత్య కానేకాదని, ముమ్మాటికి ఇదే ప్రభుత్వమే హత్య చేసిందని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఆరోపించారు. హైడ్రా భయంతో బుచ్చమ్మ ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన విషయం విధితమే. శనివారం ఎంపీ ఈటల రాజేందర్ బుచ్చమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆమె మృతదేహానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైడ్రా అధికారులు వందల మంది పోలీసుల సమక్షంలో షెడ్లు, ఇండ్లను కూల్చివేసారు. ఈ భూమిని తాము కొనుగోలు చేశామని, పట్టా భూమి అని చెప్పినప్పటికీ తమ భూమిపై వచ్చి కూల్చివేసే అధికారం ఎవరిచ్చారని బాధితులు ప్రశ్నించినట్లు పేర్కొన్నారు. బాధితులు అధికారుల కాళ్లమీద లక్షలు వెచ్చించి కొనుగోలు చేశామని, తమ కుటుంబాలు రోడ్లమీద పడ్డాయని వేడుకున్నారు. బుచ్చమ్మ కూతుర్లు మనభూమి పనికి రాదట అమ్మ అని అడిగితే ఆ తల్లి ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. శని, ఆదివారం వచ్చిందంటే కంటిమీద కునుకు లేకుండా పొయ్యి మీద కుండ పెట్టకుండా ఆందోళన చెందుతున్నారని అన్నారు. 50ఏళ్ల క్రితం చైతన్యపురి 60 ఫీట్ల పైన ఉన్న చుక్కనీరు వచ్చే పరిస్థితి లేని కాలనీలో ఉన్న ఇండ్లను ఖాళీ చేయాలని ఏడు లక్షల రూపాయలు డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని రెవెన్యూ, జిహెచ్ఎంసి అధికారులు హింసిస్తున్నారని పేర్కొన్నారు.

అనేక చెరువలో వందల ఇళ్లను కూల్చివేసి హైడ్రాధికారులు మేము ఎవరినని అడగాల్సిన అవసరంలేదు, ఎవరికి నోటీసులు ఇవ్వాల్సిన అక్కర్లేదు మేమే సుప్రీం రేవంత్‌రెడ్డి మాకు అండగా ఉన్నాడని చెప్పి అహంకార పూరితంగా వ్యవహ రిస్తున్నారు. తప్పకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మూల్యం చెల్లించుకోక తప్పదు. రేవంత్‌రెడ్డిని చూస్తే సంజయ్ గాంధీ గుర్తు కొస్తున్నాడు ఢిల్లీలో టర్క్‌మెన్ గుటే కాడ వేలాదిమంది పేదల ఇల్లను కూల్చివేసి ఆనాడు సంజయ్‌గాంధీ మారుతి కంపెనీకి భుములు తా కట్టు పెట్టాడు. పేదల ఇల్లు కూల్చి పెద్దలకు కట్టబెట్టే ప్రయత్నం రేవంత్ రెడ్డి చేస్తున్నట్లు తమకు అనిపిస్తుందన్నారు. హైడ్రా బాధితులకు బిజెపి అండగా ఉంటు ప్రభుత్వంపై యుద్ధం ప్రకటిస్తుం దన్నారు.



బచ్చమ్మ మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎంపి ఈటల రాజేందర్, రాజేశ్వరరావు

### బుచ్చమ్మది ఆత్మహత్య కాదు..మాజీ మంత్రి హరీశ్‌రావు

**హైదరాబాద్ (కంటోన్మెంట్):** హైడ్రా అధికారులు వచ్చి తమ ఇళ్లు కూలుస్తారేమోనన్న భయంతో కూకట్‌పల్లిలోని నల్ల చెరువు వద్ద నివాసం ఉంటున్న బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకోవడంతో ఆమె మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు.మాజీ మంత్రులు హరీశ్‌రావు, పి.సబితా ఇంద్రారెడ్డి, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావ్, తెలంగాణ ఎసీ ్,ఎస్టీ కమీషన్ తొలిచైర్మన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్, కంటోన్మెంట్ నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే నివేదితలు శనివారం గాంధీ ఆసుపత్రి మార్చురీ వద్దకు వచ్చారు. పోస్టుమార్టం పూర్తయ్యాక బుచ్చమ్మ మృతదేహానికి హరీశ్‌రావు, సబిత ఇంద్రారెడ్డి నివాళులర్పించారు. హరీశ్‌రావు మాట్లాడుతూ బుచ్చమ్మది ఆత్మహత్య కాదని రేవంత్ రెడ్డి ప్రభుత్వ హత్యని ఆరోపించారు.

## నిమ్స్‌లో 18 మంది గుండెజబ్బు చిన్నారులకు ఆపరేషన్‌లు


### మొత్తం 750 మంది చిన్నారులకు వైద్యపరీక్షలు

### ప్రాథమిక దశలోనే వ్యాధిని గుర్తిస్తే సత్ఫలితాలు..బ్రిటన్ వైద్యుడు రమణ

### నిమ్స్‌లో ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది: డాక్టర్ అమరేశ్వరరావు

**పంజగుట్ట, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో వందలమంది పేద కుటుంబాలకు చెందిన చిన్నారులు గుండె జబ్బులతో బాధపడుతున్నారని, జబ్బును ప్రాథమిక దశలోనే గుర్తించకపోతే తర్వాత పరిణామాలు ఇబ్బందికరంగా మారతాయకని ప్రముఖ బ్రిటన్ గుండె జబ్బుల వైద్య నిపుణులు డాక్టర్ రమణ దన్నపునేని వ్యాఖ్యానించారు. గత వారం రోజులుగా నిమ్స్ ఆసుపత్రిలో బ్రిటన్ వైద్యుల బృందం, నిమ్స్ గుండెజబ్బుల వైద్యులు సంయుక్త ఆధ్వర్యంలో చిన్నారులకు ఉచితంగా గుండె జబ్బుల నిర్ధారణ, శస్త్ర చికిత్సల ప్రత్యేక క్యాంప్ నిర్వహించారు. క్యాంప్ చివరి రోజు చిన్నారుల తల్లిదండ్రులు, వైద్యులతో ప్రత్యేక సమావేశం జరిగింది. రోజుకు 150 మంది చొప్పున మొత్తం 750మంది గుండె జబ్బులతో బాధపడుతున్న చిన్నారులను పరిక్షించడం జరిగిందన్నారు.అత్యంత అవసరమనుకున్న 18 మంది చిన్నారులను గుర్తించి వారికి విజయవంతంగా ఆపరేషన్ చేయడం జరిగిందని తెలిపారు. వీరిలో రెండు వారాల పాపకు ఆపరేషన్ అవసరమవడంతో తమ బృందం అత్యంత జాగురూకతతో ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. తెలంగాణాలో చాలామంది పిల్లలకు ఆపరేషన్‌లు అవసరం ఉందని, డబ్బులున్నవారు కార్పొరేట్ ఆసుపత్రులలో చేయించుకుంటుండగా పేదవారు తప్పని సరిగా నిమ్స్‌లాంటి ఆసుపత్రులను ఆశ్రయించాల్సిందేనన్నారు. నిమ్స్ గుండె జబ్బుల విభాగాధిపతి డాక్టర్ మాలెంపాటి అమరేశ్వరరావు మాట్లాడుతూ నిమ్స్‌లో ప్రభుత్వ సహకారంతో ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. బ్రిటన్ వైద్యుల బృందం సహకారంతో ఈ వారంలో ఎంతోమంది చిన్నారులకు స్వాంతన చేకూరిందని ఆయన తెలిపారు. ఈ క్యాంప్‌లో బ్రిటన్‌కు చెందిన 12 మంది వైద్య బృందం తమ సేవలను అందించింది. ఆపరేషన్‌లు విజయవంతంగా చేయించుకున్న చిన్నారులు, వారి తల్లిదండ్రులు సమావేశానికి వచ్చి వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కొత్తగూడెం జాతీయ లోక్‌అదాలత్‌లో బాధితురాలికి రూ.73 లక్షల చెక్కు అందజేత




బాధితురాలికి చెక్కును అందజేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్

**కొత్తగూడెం లీగల్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన కొత్తగూడెం కోర్టుల భవన సముదాయంలో శనివారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ అధ్యక్షతన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రమాద బాధితురాలికి రూ.73,94,871 చెక్కును జిల్లా జడ్జితో పాటు హైదరాబాద్ పంజాగుట్ట బ్రాంచ్ ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ డిప్యూటీ మేనేజర్ మోహన్ నుంచి చనిపోయిన వినోద్‌కుమార్ భార్య వినోద, ఆమె పిల్లలకు చెక్కును అందజేశారు. 2022 ఫిబ్రవరి 14న తెల్లవారుజామున బానోత్ రవికుమార్ పాల్వంచ నుంచి విధినిర్వహణ పూర్తి చేసుకొని చుంచుపల్లి మండలంలోని త్రీ ఇంక్లైన్ తండాలోని తన ఇంటికి వస్తుండగా పాల్వంచ నవభారత్ వెంకటేశ్వర స్వామి గుడి వద్ద బండిని వెనుకనుంచి వస్తున్న కారు ఢీ కొట్టింది. దీంతో రోడ్డుపై పడిపోయి తలకు బలమైన గాయమైంది. చికిత్స పొందుతూ మృతి చెందాడు. అతని భార్య వినోద్, కూతుళ్ల తరపున న్యాయవాదులు బాగా మాధవరావు, దేవదాసులో కొత్తగూడెం కోర్టులో మోటార్ యాక్సిడెంట్ ఎస్‌బీఐ డిప్యూటీ మేనేజర్ మోహన ద్వారా రూ.73,94,871 చెక్కును అందజేశారు.కార్యక్రమంలో ఖమ్మం నుంచి ఇన్సూరెన్స్ కంపెనీల న్యాయవాదులు కొత్తపల్లి రామారావు, గురజాల సీతారామారావు, శెట్టిపల్లి వెంకట రామారావు, అంబటి రమేష్‌లు పాల్గొన్నారు.

## ఉత్తమ పౌరుల ఉత్పత్తి కేంద్రాలు సరస్వతీ శిశుమందిరాలు

### నేనూ.. శిశుమందిర్ విద్యార్థినే : కేంద్రమంత్రి బండి సంజయ్

### హైడ్రా అంశంలో కొరివితో తలగోక్కుంటున్న కాంగ్రెస్

**నార్సింగి, సెప్టెంబరు 28, ప్రభాతవార్త :** ఉత్తమ భావిభారత పౌరుల ఉత్పత్తి కేంద్రాలు సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలని కేంద్రమంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్‌లో దాత సహకారంతో నిర్మించిన శిశుమందిర్ పాఠశాల నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. తల్లిదండ్రుల పాదసేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కేంద్రమంత్రి మాట్లాడుతూ మారుతున్న కాల, మాన పరిస్థితులకు అనుగుణంగా ఆధునిక జాతీయ విద్యను అందించేందుకు శిశుమందిరాలలో వస్తున్న మార్పు ఆహ్వానించదగ్గ విషయమన్నారు. సిబిఎస్ఇ విద్యా విదానంలోకి శిశుమందిరాలు మారిన తరువాత చాలా డిమాండ్ పెరిగిందని, తమ బిడ్డలకు సీట్లు ఇప్పించాలని చాలా మంది నన్ను అడుగుతున్నారని తెలిపారు. శిశుమందిరాలలో ర్యాంకుల సదువులు ఉండవని, ఆత్మ విశ్వాసం, మానవత్వం, దేశ, ధర్మ రక్షణ కోసం పాటుపడే శీల నిర్మాణం విద్యార్థులలో పెంచేందుకు కృషి జరుగుతుందన్నారు. దేశ వ్యాప్తంగా 20వేలకు పైగానే శిశుమందిరాలున్నాయని, అక్కడ లక్ష పైచిలుకు విద్యార్థులు చదువుకుంటున్నారన్నారు. పాఠశాల భవనాన్ని కట్టించిన అర్జున్ గౌడ్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎల్.సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బండి సంజయ్ హైడ్రా, తిరుపతి లడ్డూ, మూసీప్రక్షాళన, రైతు ఋణమాఫీ, పంచాయతీ ఎన్నికల వంటి కీలక అంశాలపై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా అంశంలో కొరివితో తలగోక్కున్నట్లుందన్నారు. ఇప్పటి వరకు హిందువుల ఇళ్లనే కూల్చారని పేర్కొన్నారు.



ధర్నానుద్దేసించి ప్రసంగిస్తున్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

## గురుకుల పాఠశాలల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి: ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

**హైదరాబాద్ (ధర్నాచౌక్), సెప్టెంబర్ 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉన్న 1,022 గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో గురుకుల పాఠశాలలో చదువుకుంటున్న ఐదున్నర లక్షల మంది విద్యార్థుల, 30వేల మంది సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీఎస్ యూటీఎఫ్ మరియు గురుకుల సంఘాల జేఏసీ సంయుక్త ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు. టీఎస్‌యూటీఎఫ్ అధ్యక్షులు కే.జంగయ్య, మామిడి నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాను టీజీఈజేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు ప్రారంభించి మాట్లాడుతూ పదేళ్ల తరువాత ప్రజాస్వా మికంగా హక్కులు వచ్చాయని, స్వేచ్ఛగా ధర్నా చేసే అవకాశం వచ్చిందని అన్నారు. ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి, ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలని కోరారు. ముఖ్యఅతిధిగా హాజరై నర్సిరెడ్డి మాట్లాడుతూ పాఠశాలల పనివేళలు విద్యార్థుల మానసిక వికాసానికి తగిన విధంగా శాస్త్రీయంగా నిర్ణయించాలని, మెస్‌చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో కాలమ్ నంబర్-5లో పూర్తి పేరు ఉండేలా చూడాలి

### సిఇఒకు సిపిఎం విజ్ఞప్తి

**హైదరాబాద్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** శాసనమండలి ఉపాధ్యాయ ఓటర్ల జాబితాలో కాలమ్ నంబర్-5లో విద్యా సంస్థపూర్తి పేరుతో పాటు, పోస్టల్ అడ్రస్‌ను కూడా పొందు పర్చాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ కోరుతోంది. ఇందుకు సంబంధించి సీపీఎం నాయకులు తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి(సీఈవో)కి శనివారం విజ్ఞప్తి చేశారు. సీఈవోని కలిసిన వారిలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు డీజీ నరసింహారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు జె బాబురావు ఉన్నారు. 2019 వరంగల్- ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికల సందర్భంగా ఓటర్ జాబితాలోని కాలమ్ నంబర్-5లో ఓటరు పనిచేసే పాఠశాల, కళాశాల, యూనివర్సిటీ యొక్క పేరు మాత్రమే ఉన్నదని.. పూర్తి అడ్రస్ ఆ కాలమ్‌లో లేదని.. అడ్రస్ లేనందువల్ల బోగస్ ఓట్లకు అవకాశం ఉంటుందని సీఈవో దృష్టికి సీపీఎం నేతలు తీసుకొచ్చారు. ప్రస్తుతం జరగబోయే వరంగల్- ఖమ్మం- నల్గొండ మరియు కరీంనగర్- మెదక్- నిజామాబాద్-ఆదిలాబాద్ ఉపాధ్యాయ నియోజకవర్గాలకు అక్టోబర్ 1 నుంచి ఓటర్ల నమోదు ప్రక్రియ ప్రారంభమవుతుందని. ఈ ఓటర్ల జాబితాలోని కాలమ్ నంబర్-5లో విద్యాసంస్థ పూర్తి పేరుతో పాటు, మండల, జిల్లా తదితర పూర్తి పోస్టల్‌అడ్రస్‌ను ప్రచురించేలా చూడాలని సీపీఎం నేతలు సీఈవోకి విజ్ఞప్తి చేశారు. సీఈవో సానుకూలంగా స్పందించినట్టు వారు తెలిపారు.

## ప్రజలను అనిశ్చితికి గురిచేస్తున్న ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్‌లు

**హైదరాబాద్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** హైడ్రా కూల్చివేతలు ఊపందుకోవడంతో ప్రజల్లో నీటివనరుల ఎఫ్‌టిఎల్ బఫర్‌జోన్‌లపై అనిశ్చితితో కూడిన చర్చ జరుగుతున్నది. ఫుల్ ట్యాంక్ లెవల్ విషయంలో ఇదమిద్దంగా ఒక అవగాహన సామాన్య ప్రజల్లో ఉన్నప్పటికి బఫర్ జోన్ విషయంలోనే తీవ్రమైన అనిశ్చితి నెలకొంది. తెలంగాణ ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి అడాప్ట్ చేసుకొన్న జివో 168 ఉత్తర్వులు బఫర్ జోన్‌లు నిబంధనలు నిర్వచించాయి. గరిష్ఠనీటి ప్రవాహనం నుంచి 50 మీటర్ల వరకు నదులకు బఫర్ జోన్ ఉంటుంది. నగర పంచాయతీ, మున్సిపాల్టీలు, మున్సిపల్ కార్పొరేషన్ హైదరాబాద్ మెట్రోపాటిటన్ డెవల్‌పెంట్‌అథారిటి అర్బన్ డెవలప్‌మెంట్ అథార్టి దీనిని జివో ను అనుసరించి అనుమతులు ఇవ్వాల్సి ఉంటుంది. చెరువులు,కుంటలు, సరస్సులు పదిహెక్టార్లు అంత కంటే ఎక్కువ విస్తీర్ణంలో ఉంటే వాటి ఫుల్ లెవల్‌ట్యాంక్ సరిహద్దునుంచి 30మీటర్లు జోన్ ఉంటుంది. బఫర్‌జోన్ స్ట్రిప్‌లో 12 అడుగుల వెడల్పులో వాకింగ్ సైక్లింగ్ ట్రాక్ ఇరిగేషన్ శాఖ అనుమతితో మాత్రమే వేసుకోవడానికి వీలు ఉంటుంది. పదిహెక్టార్లకంటే తక్కువ విస్తీరణంలో ఉంటే ఎఫ్‌టిఎల్ నుంచి 9 మీటర్ల వరకు బఫర్ జోన్ ఉంటుంది. పది మీటర్ల కంటే ఎక్కువ వెడల్పుతో కాలువ వాగు చిన్న ప్రవాహనం,నాలా లేదా మురికికాలువ యొక్క నిర్వచించిన సరిహద్దు నుంచి 9మీటర్ల వరకు బఫర్‌జోన్ ఉంటుంది.

# హెజ్బుల్లా చీఫ్ హత్యతో సురక్షిత స్థావరానికి ఇరాన్ సుప్రీం లీడర్

## ముస్లిం మతస్తులందరూ హెజ్బుల్లాకు అండగా నిలవాలని పిలుపు



**టెహ్రాన్, సెప్టెంబరు 28:** ఇరాన్ సుప్రీం నాయకుడు అయతొల్లా అలిఖమైనీ సురక్షిత ప్రాంతానికి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. హెజ్బుల్లా చీఫ్ హసన్ నస్ర ల్లాను ఇజ్రాయిల్ దళాలు అంతమొం దించిన తర్వాత ఖొమైనీ భద్రతను పెంచుతూ ఇరాన్ ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుంది. ఎవ్వరికీ తెలియని సురక్షిత స్థావరానికి తరలించినట్లు కొందరు ప్రాంతీయ అధికారులు టెహ్రాన్‌లో వెల్లడించారు. లెబనాన్ రాజధాని బీరూట్‌లో జరిగిన వైమానిక దాడిలో హెజ్బుల్లా చీఫ్ హసన్‌నస్రల్లాను అంతంచేసామని ఇజ్రాయిల్‌చేసిన ప్రకట నవెంటనే ఇరాన్ తక్షణ చర్యలు తీసుకుంది. ఇరాన్ ఎప్పటికప్పుడు హెజ్బొల్లాతో సంప్రదింపులు చర్చలు జరుపుతూనే ఉంది. హెజ్బు ల్లాతోపాటు ఇతర సానుకూల వాదుల గ్రూపులతోకూడి ఇరాన్ మద్దతిస్తోంది. కాగా ఇజ్రాయిల్ సాయుధ బలగం ఐడిఎఫ్ హసన్‌నస్రల్లాను అంతం చేస్తామని చేసిన ప్రకటన తర్వాత ఇరాన్ అధినేత తన ఎక్స్ పోస్టులో ప్రకటన చేస్తూ గాజా, లెబనాన్ లేదా మరెక్కడైనా సరే ఇజ్రాయిల్ మిలిటరీ దళాలు తమ శక్తివంతమైన ప్రతిఘటన శక్తిని అడ్డుకోలేవని ప్రకటించారు. హెజ్బుల్లాకు అన్ని కీల కవనరులను అందించి ఎదురయ్యే అరాచక జియోనిస్టు దాడులను తిప్పి కొట్టేందుకు హెజ్బుల్లాకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

## 36 గంటలుగా తీవ్ర జ్వరంతో బాధపడుతున్నా: కెటిఆర్ ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబర్28:** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర జ్వరంతో బాధ పడుతున్నారు. దగ్గు,జలుబుతో బాధపడుతున్న ఆయన వైద్యుల సూచన మేరకు యాంటీ వైరల్,యాంటీ బయాటిక్స్ మందులు వాడుతున్నారు. 36 గంటలుగా తీవ్ర జ్వరంతో బాధపడుతున్నానని, త్వరలోనే కోలుకుంటానని ఎక్స్ వేదికగా కెటిఆర్ ట్వీట్ చేశారు.

## 826కోట్లతో కెబిఆర్ చుట్టూ 6జంక్షన్ల అభివృద్ధి

### తొలిదశలో 421కోట్లు విడుదలకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్

**హైదరాబాద్, సెప్టెంబరు 28,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ మహానగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టింది. ఇందులోభాగంగా ఇప్పటికే మూసీ సుందరీకరణలో భాగంగా అక్రమకట్టడాలపై చర్యలు తీసుకుం టుంది. అలాగే కెబిఆర్ పార్కు చుట్టూ 6జంక్షన్ల అభివృద్ధికి ఆమోదం తెలి పింది. పార్క్ చుట్టూ రూ.826కోట్లతో ఆరు జంక్షన్ల అభివృద్ధికి అధికారులు ప్లాన్ సిద్ధం చేశారు. ఇందులో భాగంగా రూ.421 కోట్లతో తొలిదశలో జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ తోపాటు, కెబిఆర్ పార్కు ఎంట్రెన్స్ జంక్షన్లు అభివృద్ధి చేయనున్నారు. అలాగే రెండో దశలో రోడ్‌నెంబర్ 45 జంక్షన్, ఫిల్మ్‌నగర్ జంక్షన్,మహారాజా అగ్రసేన్, క్యాన్సర్ ఆసుపత్రి జంక్షన్ అభివృద్ధి చేసేం దుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈనులకు ప్రభుత్వం నిధులతో గ్రీన్ సిగ్నల్ ఇవ్వగా త్వరలోనే పనులు ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది.

## హైడ్రా కమిషనర్‌పై హెచ్‌ఆర్‌సీలో కేసు నమోదు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబర్28:** హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌పై మానవ హక్కుల కమిషన్‌లో కేసు నమోదైంది. హైడ్రా అధికా రులు ఇల్లు కూల్చేస్తామని భయభ్రాంతులకు గురి చెయ్యడంతో బుచ్చమ్మ అనే వృద్ధురాలు ఆత్మహత్య చేసుకున్నట్లు వార్తలు వినిపించిన విషయం తెలిసిందే. ఇదే విషయమై ఆమె కుటుంబ సభ్యులు హెచ్‌ఆర్‌సీలో హైడ్రా కమిషనర్‌పై ఫిర్యాదు చేశారు. దీంతో హెచ్‌ఆర్‌సి కేసు నమోదు చేసి విచారణ చేపట్టనున్నట్లు తెలిపింది.

## త్వరలోనే పూర్తి స్థాయిలో పిసిసి కార్యవర్గ ప్రక్షాళన

### మీడియా ప్రతినిధులతో మహేశ్‌కుమార్‌గౌడ్ చిట్ చాట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబర్28:** ఇతర పార్టీల ఎమ్మెల్యేల చేరికతో స్థానిక నేతలు ఇబ్బంది పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, కొత్త పాత నేతల మధ్య సమన్వయం కోసం ప్రయత్నిస్తున్నట్లు నూతన పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. హైడ్రా,మూసీ అభివృద్ధితో సామాన్యులకు కొంత ఇబ్బంది అయినా హైదరాబాద్ నగర ప్రజల మొత్తానికి లాభం జరుగు తుందని ఆయన తెలిపారు. శనివారం గాంధీభవన్‌లో మహేశ్‌కుమార్‌గౌడ్ మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ నిర్వ హించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పిసిసి కార్యవర్గంలో మూడు నుం చి ఐదు వర్కింగ్ ప్రెసిడెంట్ల పదవులు ఉంటాయని ఆయన వెల్లడించారు.

## సిసిటివి నిఘాలో సిబిఎస్ఇ పరీక్షలు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 28:** వచ్చే ఏడాది నుంచి 10, 12 పరీక్షలు సిసిటివి నిఘాలోనే జరపాలని సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఇ) తీర్మా నించింది. సిబిఎస్ఇ అనుబంధ పాఠశా లలకు ఈ విధంగా ఆదేశాలు జారీ చేసింది. 2025 విద్యాసంవత్సరం నుంచి బోర్డు పరీక్షలను నిర్వహించే కేంద్రాలలో నిఘా కెమెరాలు తప్పనిసరిగా ఉండాలని ఒక తాజా ప్రకటనలో వెల్లడించింది. సిబిఎస్ఇ 2025లో నిర్వహించే ఈ పరీక్షలకు భారత్‌తో సహా 26 దేశాల నుండి సుమారు 44 లక్షలమంది విద్యార్థులు హాజరవుతారని సిబిఎస్ఇ బోర్డు భావిస్తోంది. పరీక్షాకేంద్రాలుగా ఎంపికచేసిన సుమారు 8,000 పాఠశాలల్లో పెద్ద ఎత్తున వసతి కల్పించేందుకు ప్రయత్నాలు చేస్తోంది. ఆయా కేంద్రాల్లో సిసిటివి తప్పనిసరిగా ఉండాలని పాఠశాలలకు ఆదేశాలు పంపించింది.

## ఆగ్నేయ అమెరికాలో హెలెనా బీభత్సం



**వాషింగ్టన్, సెప్టెంబరు 28:** హెలెనా హరికేన్ ఆగ్నేయ అమెరికాను అతలాకుతలం చేస్తుంది. హెలెనా తుపాను సుమారు 44 మందిని పొట్టనబెట్టుకున్నట్లు అధికారులు వెల్లడించారు. సుమారుగా 15-28 బిలియన్ డాలర్ల ఆస్తినష్టం జరిగినట్లు అధికారులు భావిస్తున్నారు. హెలెనా తుపాను ప్రభావం ఆగ్నేయ అమెరికాలోని ఫ్లోరిడా, జార్జియా, నార్త్-కేరోలినా, వర్జీనియా రాష్ట్రాల్లో అధికంగా ఉందని, ఇది కేటగిరీ-4 తుపాను అని వివరించారు. ఈ ఘటనలో సుమారు 44 మంది మృతి చెంది నట్టు ధృవీకరించారు. మృతుల్లో నెలరోజుల వయసున్న చిన్నారితో సహా, ఒక మహిళ, ముగ్గురు అగ్నిమాపక సిబ్బంది ఉన్నారని తెలిపారు.

## సరిహద్దుల్లో దీక్షలుచేసే వారు రైతులు కాదు..

### హర్యానా మాజీ సిఎం ఖట్టర్ సంచలన ఆరోపణలు



**చండీగఢ్, సెప్టెంబరు 28:** కేంద్ర మాజీ మంత్రి హర్యానా మాజీ సీఎం మనోహర్ లాల్ ఖట్టర్ నిరసన తెలుపుతున్న రైతులపై వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో మళ్లీ రైతు సంఘాల్లో దుమారం రేగింది. పంజాబ్, హర్యానా, ఢిల్లీ సరిహద్దుల్లో నిరసనలు చేస్తున్నవారు రైతులు కాదని నిరసనలకు నాయకత్వం వహిస్తున్నవారు కేంద్రం, హర్యానా ప్రభుత్వాలను కూల్చడమే లక్ష్యంగా పెట్టుకున్నారని ఆరోపించారు. పంజాబ్‌కు చెందిన కొందరువ్యక్తులు వేషధారణలో తిరుగుబాటుకు ప్రణా ళించారు. కేంద్రం హర్యానా ప్రభుత్వా లను గద్దెదించడమే దీని వెనుక లక్ష్యమని ఆ మారువేషంలో ఉన్న వ్యక్తులు ట్రాక్టర్లతో రాజధాని ఢిల్లీకి చేరుకొని ఎర్రకోటపైనా దాడిచేసారు, వారు రైతులు కానేకాదని ఖట్టర్ ఆరోపించారు.





శనివారం బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో కళా మహోత్సవాన్ని ప్రారంభిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, కళాకారులతో నృత్యం

# దక్షిణాదికి ఈశాన్య కళాస్రవంతి: రాష్ట్రపతి ముర్ము

## బొల్లారం రాష్ట్రపతి నిలయంలో భారతీయ కళా మహోత్సవ్‌ను ప్రారంభించిన రాష్ట్రపతి

**హైదరాబాద్ (అల్వాల్), సెప్టెంబరు 28 ప్రభాతవార్త:** బొల్లారం రాష్ట్రపతి నిలయంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము భారతీయ కళా మహోత్సవ్‌ను శనివారం సాయంత్రం ప్రారంభించారు. ఎనిమిది రోజులు పాటు సాగే కళా మహోత్సవ్‌లో ఈశాన్య రాష్ట్రాల సంస్కృతి, సాంప్రదాయాలు, కళలను ప్రదర్శిం చనున్నారు. నాలుగు వందలకు మందికి పైగా కళాకారులు ఉత్సవంలో పాలు పంచుకుంటారు. మహోత్సవం ప్రారంభోత్సవం అనంతరం రాష్ట్ర పతి మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వంగా విరా జిల్లుతున్న భారతావనిలో పౌరులు మధ్య సంత్సంబందాలు బాంధవ్యాలు పెంపొందుచుకోవ డానికి కళా మహోత్సవ్ దోహదం చేస్తుందని తెలిపారు. ఈశాన్య దేశంతో దక్షిణ భారతం మమే కమవుతుందని పేర్కొన్నారు.

జానపద నృత్యాలు, సంగీతం, కళలు, వస్త్రధారణలు నేటి తరానికి పరిచయం చేయడం ద్వారా ప్రజలు మధ్య సహృ దయమైన వాతావరణం ఆవిష్కారం అవు తుందన్నారు. దక్షిణాది రాష్ట్ర ప్రజలు మహో త్సవాన్ని సందర్శించడం ద్వారా ఈశాన్య ప్రాం తాలు జీవన విధానం, శైలిని ప్రత్యక్షంగా తెలు సుకునే అవకాశం దక్కుతుందని తెలిపారు. మహోత్సవం ప్రారంభించిన అనంతరం రాష్ట్రపతి స్వయంగా కళాకారులుతో కలిసి జానపద నృత్యం చేయడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కళా మహోత్సవాన్ని ఉదయం 10నుంచి రాత్రి 8 గం టలు వరకు ప్రజలు తిలకించవచ్చు.

ఈ మహోత్సవం ప్రారంభోత్సవంలో ఎనిమిది ఈశాన్యరాష్ట్రాలకు చెందిన గవర్నర్‌లుతో పాటుగా కేంద్ర సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పాల్గొన్నారు.

# అధికరణం పునరుద్ధరణ కేంద్రం చేతిలోనిదే..

## జమ్ముకాశ్మీర్‌లో డిపిఎపి అధినేత గులాంనబీ ఆజాద్



**శ్రీనగర్, సెప్టెంబరు 28:** జమ్ముకాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతి పత్తిని కల్పించే రద్దయిన 370వ అధి రణాన్ని కేంద్ర ప్రభుత్వం మాత్రమే పునరు ద్ధరించగలదని డెమొక్రటిక్ ప్రొగ్రెసివ్ ఆజాద్ పార్టీ డిపిఎపి ఛైర్మన్ గులంనబీ ఆజాద్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్‌పై ఆయన మండిపడానదరు. కతువా జిల్లాలోని బని అసెంబ్లీ నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థి తరపున ఆయన ప్రచారంచేసారు. జమ్ముకామ్మీర్‌కు రాష్ట్రహోదా, 370వ అధికరణం పునరుద్ధరించాలని ఎన్సీ, కాంగ్రెస్ చేస్తున్న డిమాండ్లపై మీడియాప్రశ్నలకు ఆజాద్ స్పం దించారు. 370వ అధికరణం, రాష్ట్రహోదా డిమాండ్లపై నేషనల్ కాన్ఫరెన్స్, పిడిపిలు పార్లమెంటులో మాట్లాడలేదని, వాటిగురించి నేను మాత్రమే మాట్లాడానని అన్నారు. రాష్ట్రహోదా పునరుద్ధరిస్తామని ప్రధానికేంద్ర హోంమంత్రి చెప్పారన్నారు. 370వ అధికరణంను కేంద్ర ప్రభు త్వం మాత్రమే పునరుద్ధరించగలని ఏరాష్ట్ర పరిధిలోనూ ఈ అంశం ఉండదని ఆయన స్పష్టం చేసారు.

కాగా పదేళ్ల తర్వాత అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నందున ప్రజల్లో విపరీతమైన ఉత్సా హం కనిపిస్తోందన్నారు. జమ్ముకాశ్మీర్ అభివృద్ధి, పురోగతి కోసం ఓటువేయాలని ప్రజలను కోరారు. తప్పుడు వాగ్దానాల నినా దాలతో దోపిడీకి గురికావద్దన్నారు. బని ప్రజలు డిపిఎపికి ఓటువేయడంద్వారా సుసంపన్నమైన సమగ్ర భవిష్యత్తుకు మార్గం సుగమం చేస్తారని తాను విశ్వసిస్తున్నట్లు ఆజాద్ అన్నారు. అందరం కలిసి జమ్ముకాశ్మీర్‌ను పునర్నిర్మిస్తామని అన్నారు.



పారిశుద్ధ్య కార్మికుల కాళ్లను శుభ్రం చేస్తున్న ఏపి మంత్రి సత్యకుమార్

## పారిశుద్ధ్య కార్మికుల కాళ్లు కడిగిన ఏపి మంత్రిసత్యకుమార్

**ధర్మవరం, సెప్టెంబర్ 28 ప్రభాతవార్త:** స్వచ్ఛభారత్ నిర్మాణానికి పారిశుద్ధ్య కార్మికులే స్పూర్తి ప్రదాతలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందని జెఆర్.సిల్క్స్ అధినేత జింక రామాంజినేయులు దుస్తులు మంత్రికి అంద జేయగా వాటిని ఎన్‌డిఎ కార్యాలయంలో శనివారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ కార్మికులు చేస్తున్న కృషిని ప్రశంసించారు. మీరు ప్రతిరోజు సమాజానికి అందించే సేవలు ఎంతో కీలకమైనవన్నారు.

## ములుగు పంచాయతీని మున్సిపాలిటీగా మార్చే చట్టానికి ఆమోదం తెలపండి

### రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు మంత్రి సీతక్క వినతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబర్28:** ఎమ్మెల్యేగా తాను ప్రాతినిధ్యం వహించే ములుగు గ్రామ పంచాయతీని మున్సిపాలిటీగా మార్చే చట్టానికి ఆమోదం తెలపాలని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాష్ట్ర పంచాయతీ గ్రామీణాభివృద్ధి,మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క విన్నవించారు. శనివారం రాష్ట్రంలో ముర్ము పర్యటన సందర్భంగా సికింద్రాబాద్ బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ముర్ముతో ఆమె ప్రత్యేకంగా భేటీ అయ్యారు. రెండు సంవత్సరాలుగా రాష్ట్రపతి కార్యాల యంలో ములుగు మున్సిపాలిటీ బిల్లు పెండింగ్‌లో ఉందని సీతక్క... రాష్ట్రపతికి గుర్తు చేసినట్లు తెలిపారు. బిల్లును ఆమోదిస్తే ములుగుకి మున్సిపాలిటీ హోదా దక్కుతుందని వివరించారు. త్వరలో బిల్లు క్లియర్ అయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రపతి పర్యటన ఆద్యంతం మినిస్టర్ ఇన్ వెయిటింగ్ హోదాలో మంత్రి సీతక్క రాష్ట్రపతి వెంటే ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా రాష్ట్రపతి నిలయంలో భారతీయ కళా మహోత్సవ కార్యక్రమాన్ని రాష్ట్రపతి ప్రారంభించగా... అదే వేదిక నుంచి మంత్రి సీతక్క ప్రసంగించారు. ఈశాన్య రాష్ట్రాల సాంప్రదాయ నృత్యాలతో కళా మహోత్సవ కార్యక్రమం కొనసాగటం పట్ల సీతక్క హర్షం వ్యక్తం చేశారు. హైదరాబాద్ పర్యటన ముగించుకుని ఢిల్లీ బయలుదేరిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గారికి బేగంపేట విమానాశ్రయంలో తెలంగాణ పల్లె సంస్కృతి ఉట్టిపడే పెయింటింగ్‌ను రాష్ట్రపతికి మంత్రి సీతక్క బహూకరించారు. కాగా,రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ,సహచర మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్ కూడా రాష్ట్రపతికి వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు.

# ఎవరి మెడకు 'కల్తీ' లడ్డూ!

**● పోటు విభాగం అధికారులపై వేటు తప్పదా? ●తిరుపతి, తిరుమలలో 'సిట్'దర్యాప్తు**



తిరుమలలో సిట్ అధికారి సర్వశ్రేష్టత్రిపాఠి బృందం

**తిరుమల,సెప్టెంబరు 28ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదం తయారీలో కీలకమైన నెయ్యి కల్తీచేశారనే వివాదం ఎవరి మెడకు చుట్టుకోనుందనే విషయం టిటిడి ఉద్యోగుల్లో ఆందోళన కలిగిస్తోంది. పవిత్రమైన దేవుని లడ్డూల తయారీలో గత ఐదేళ్ల వైఎస్సార్సీ ప్రభుత్వంలోని గత టిటిడి ధర్మకర్తలమండలి తక్కువ రేటుకు టెండర్ కేటాయించి నాణ్యత లేని, కల్తీ నెయ్యి సరఫరా జరిగిందనే విషయం ఇప్పటికే తిరుమల పోటులోని శ్రీవైష్ణవబ్రాహ్మణులు ప్రస్తుత టిటిడి ఇఒ జె.శ్యామలరావుకు రెండునెలల క్రిందటే ఫిర్యాదు చేసిన విషయం విదితమే. లడ్డూ రుచి కరంగా, నాణ్యత తీసికట్టుగా తయారవడం వెనుక నాణ్యతలేని నెయ్యి, నాసిరకం ముడిసరుకులు వినియోగించారనే సమాచారం పోటులోని వైష్ణవ బ్రాహ్మణులు,కార్మికులు టిటిడి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆవునెయ్యిలో జంతువుల కొవ్వునూనె, చేపనూనెతోబాటు ఇతర శాఖాహార పదార్థాల నూనె వాడారనే ఆధారాలతో స్పష్టతకు వచ్చారు. ఆ తరువాత ఈ విషయాన్ని టిటిడి అధికా రులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు తెలి యజేశారు. పవిత్రమైన దేవుని లడ్డూలో జంతు వుల కొవ్వునూనె వాడారనే కల్తీనెయ్యి విషయం బయటకు వచ్చింది. గత పదిరోజులుగా దేశవ్యా ప్తంగా నేగాక ప్రపంచంలోని హిందుభక్తుల్లో అలజడి రేకెత్తించింది. నెయ్యికల్తీ విషయంభక్తుల్లో సంచ లనంగా మారింది.

**కల్తీనెయ్యి ఘటనపై ప్రభుత్వం సీరియస్:**

కోట్లాదిమంది హిందు భక్తులు పవిత్రంగా, భక్తితో స్వీకరించే లడ్డూ ప్రసాదం కల్తీనెయ్యితో తయారు చేశారనే ఘటనను ప్రభుత్వం తీవ్రంగా పరిగ ణించింది. జంతువుల కొవ్వునూనె వాడారనే ఆధా రాలతో ఇందుకు కారకులైన వారిపై చట్ట పరంగా కఠినచర్యలుతీసుకోవాలని, ఇలాంటి ఘటనలు మరోసారి పునరావృతం కాకుండా చూడాలని భక్తులు, ముఖ్యమంత్రి కోరారు. ఈ నేపద్యంలోనే లడ్డూలకు కల్తీనెయ్యి వినియోగించారనే ఆరోపణలపై దర్యాప్తుకు ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)ను ప్రభుత్వం నియ మించింది. ఈ బృందంలో అధిపతిగా గుంటూరు రేంజి ఐజి సర్వశ్రేష్టత్రిపాఠి, సభ్యులుగా విశాఖపట్నం రేంజ్ డిఐజి గోపీనాథజెట్టీ, కడప జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధనరాజు, తిరుపతి అదనపు ఎస్పీ వెంకట్రావు, డిఎస్పీలు జి.సీతారా మారావు, జె.శివనారాయణస్వామి, టి.సూర్యనారా యణ, అన్నమయ్యజిల్లా ఎస్‌బి సిఐ సత్యనారా యణ, ఎన్టీఆర్‌జిల్లా సిఐ కె.ఉమామహేశ్వర్, చిత్తూరు జిల్లా కల్లూరు సిఐ ఎం.సూర్యనారాయణ ఉన్నారు. ఈ సిట్ బృందం దర్యాప్తుకు శనివారం ఉదయం తిరుపతికి చేరుకుంది. తిరుపతిలోని పద్మావతివిశ్రాంతి భవనంలో తొలుత టిటిడిలో మార్కెటింగ్ విభాగం జిఎం మురళీకృష్ణ, సూపరింటెండెంట్,ఎఇఒలను ప్రత్యేకంగా విచారణ చేసింది. అంతేగాక కల్తీనెయ్యి సరఫరాకు టెండర్లు పిలిచిన టిటిడి బోర్డు ఛైర్మన్, కొనుగోలుకమిటీలో సభ్యులు ఎవరున్నారనే సమాచారం సేకరించారు. దీనికి సంబంధించి కొన్ని రికార్డులు కూడా స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఆ తరువాత సిట్ బృందంలోని ఐజి త్రిపాఠి, డిఐజి గోపీనాథజెట్టీ, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు శనివారం సాయంత్రం తిరు మలకు చేరుకున్నారు. తొలుత ఏడుకొండల వేం కటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆ తరువాత పోటులోని బ్రాహ్మణ వైష్ణ వులను, కొందరు కార్మికులను పలకరించి కొన్ని వివరాలు రాబట్టారు. ఈ వివరాలతో ఇప్పుడు పోటువిభాగంపై సిట్ దృష్టి సారించింది. లడ్డూ తయారీలో బూంది ప్రత్యేకమని, ఇందుకు వినియోగించే నెయ్యి. శనగపిండి, యాల కులు, జీడిపప్పు,ఎండుద్రాక్ష, కుంకుమపువ్వు ఇలా వాటిని ఎక్కడ నుండి సరఫరా చేసుకున్నారు? కాంట్రాక్టర్లు ఏ ప్రాంతం వాసులు, ఎక్కడ నుండి పంపారు అనే వివరాలు సేకరించారు. పోటులో కీల కంగా ఉన్న సూపరింటెండెంట్, ఎఇఒ అధికా రులను నేడు (ఆదివారం)తిరుపతిలో ప్రత్యేకంగా విచారణకు పిలవనున్నారు. కల్తీనెయ్యి ఘటనపై నిజానిజాలు వెలికితీసి నివేదికను ప్రభు త్వానికి అందించే వరకు తిరుపతిలోనే సిట్ బృందం అధికారులు ఉంటారు. వీరికి అవసరమైన తాత్కాలిక కార్యాలయం, వసతి ఏర్పాట్లు టిటిడి సమకూర్చింది.

**కొంత ప్రాథమిక సమాచారం సేకరించిన సిట్:**

లడ్డూల తయారీలో కల్తీనెయ్యి వాడారనే ఆరోప ణలపై ఏర్పాటైన సిట్ బృందం శనివారం తిరుపతికి చేరుకుని నెయ్యికల్తీకి సంబంధించి పలు విషయాలపై కీలకమైన ప్రాథమిక సమాచారం సేకరించినట్లు తెలుస్తోంది. ఇందులో పోటు కార్మికులు, కొందరు ఉద్యోగులను సిట్ విచారణచేసింది. అంతేగాక ఇప్పటికే కల్తీనెయ్యి ఘటనపై తిరుపతి ఈస్టు పోలీసులు కేసు కూడానమోదు చేసిన విషయం విదితమే. ఈ కేసు సిడి ఫైల్‌ను సిట్ అధికారులు తెప్పించుకుని ఆరా తీసింది. మరీ మరో మూడునాలుగు రోజుల్లో కల్తీనెయ్యి సరఫరా, జంతువుల కొవ్వునూనె వాడటంపై పూర్తిస్థాయిలో సిట్ చేపట్టే విచారణలో ఎలాంటి నిజాలు బయటకు వస్తాయనేది, ఎవరిని టార్గెట్ చేసి ఎవరిపై కేసులు నమోదు చేయనున్నారనేది అటు టిటిడి ఉద్యోగులు ఇటు శ్రీవారి భక్తులు ఆసక్తికరంగా చర్చ మొదలు పెట్టేశారు. మరీ ఇదే పోటులో కార్మికులు, పోటు అధికారులు నాణ్యతలేని నెయ్యిపై నోరుమెదవ లేదనే అంశంపై ఈనెల 23వతేదీ "వార్త"లో "అప్పుడు ఎందుకలా...!? ఇప్పుడు గోల ఇలా!!-"కల్తీ" నెయ్యి యవ్వారం "పోటు"పైనేనా!?" కథనం ముందుగానే ప్రచురించింది. ఇప్పుడు సిట్ బృందం కూడా ఆ కోణంలో విచారణ చేపట్టారు.



ఎసి టెక్నిషీయన్ వద్ద జప్తు చేసిన మెఫెన్‌టర్‌మైన్ ఇంజక్షన్లు

## స్టెరాయిడ్స్‌ను అమ్ముతున్న వ్యక్తి అరెస్టు

### 150 మెఫెన్‌టర్‌మైన్ ఇంజక్షన్లు జప్తు

**హైదరాబాద్, సెప్టెంబరు28, ప్రభాతవార్త:** జిమ్‌లలో కసరత్తులు చేసే యువ కులు మరింత ఆకర్షణీయంగా వుండేలా కృత్రిమ కండలు పెంచుకునేందుకు వాడుతున్న నిషిద్ధ మెఫెన్‌టర్‌మైన్ అనే ఇంజక్షన్లను అక్రమంగా నిలువ వుంచుకుని, వాటిని అమ్ముతున్న ఎసి టెక్నిషీయన్‌ను సిసిఎస్ స్పెషల్ జోన్ క్రైం టీం అరెస్టు చేసింది. ఈ స ందర్భంగా ఇతని వద్ద నుంచి 150 మెఫెన్ టర్‌మైన్ ఇంజక్షన్లను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను సిసిఎస్ డిసిపి శ్వేత శనివారం మీడియాకు వెల్లడించారు. నగరంలోని ఆసిఫ్‌నగర్‌కు చెందిన సయ్యద్ అఫాన్ (22) ఎసి టెక్నీషియన్‌గా పనిచేస్తున్నాడు. అయితే ఇందులో ఆశించిన మేరకు లాభాలు రాకపోవడంతో ఇతను దారితప్పాడు. తనకు తెలిసిన మెడికల్ ఏజెంట్ నుంచి అక్రమంగా మెఫెన్‌టర్‌మైన్ ఇం జక్షన్లను తక్కువ ధరకు కొంటూ వాటిని అధిక ధరలకు జిమ్‌లలో కసరత్తులు చేసే యువకులకు అమ్మసాగాడు.దీనిపై పక్కా సమాచారం సేకరించిన సిసిఎస్ స్పెషల్ జోన్ క్రైం టీం ఎసిపి వెంకటేశ్వర రెడ్డి నేతృత్వంలో అతనుండే ప్రాం తంలోనే దాడిచేసి పట్టుకుంది. నిందితుడి నుంచి 150 మెఫెన్‌టర్‌మైన్ ఇం జక్షన్లతో పాటు వీటికి సంబంధించిన పత్రాలను జప్తు చేశారు. పట్టుబడ్డ నిందితులను డ్రగ్స్ కంట్రోల్ అధికారులకు అప్పగించారు.

## రూ.3 కోట్లుపైగా విలువైన విదేశీ బంగారం పట్టివేత

### షాద్‌నగర్ రాయికల్ టోల్‌ప్లాజా వద్ద ఘటన

### డైరెక్టర్ ఆఫ్ రెవెన్యూ ఇంటలిజెన్స్ విభాగం వెల్లడి



స్వాధీనం చేసుకున్న బంగారం

**షాద్‌నగర్, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** మూడున్నర కోట్ల రూపాయలకు పైగా విలువైన విదేశీ బంగారాన్ని స్మగ్లింగ్ చేస్తున్న ముగ్గురిని డైరెక్టర్ ఆఫ్ రెవెన్యూ ఇంటలిజెన్స్ విభాగం అధికారులు చాకచక్యంగా పట్టుకున్నారు. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాయికల్ టోల్‌ప్లాజావద్ద ఓ బ్రీజా కారు నుండి 24 క్యారెట్ల 18 విదేశీ బంగారు కడ్డీలు స్వాధీనం చేసుకున్నట్లు రెవెన్యూ ఇంటలిజెన్స్ డైరెక్టర్ మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారంరాత్రి కోయంబత్తూరు నుండి హైద రాబాద్‌కు బంగారు కడ్డీలను స్మగ్లింగ్ చేస్తున్నారన్న సమాచారంతో డైరెక్టర్ ఆఫ్ రెవెన్యూ ఇంటలిజెన్స్ విభాగం అధికారులు ఆకస్మిక దాడులతో పట్టుకు న్నట్లు తెలిపారు. 99.9శాతం ప్యూరిటీ గల 4778 గ్రాముల విదేశీ బంగా రాన్ని బ్రీజా కారు స్టీరింగ్ వద్ద దాచి పెట్టి తీసుకువస్తున్నట్లు వారు తెలిపారు. పట్టుకున్న విదేశీ బంగారం విలువ 3కోట్ల 71లక్షల 25 వేల అరవై రూపా యల వరకు ఉంటుందని తెలిపారు. కోయంబత్తూరు నుండి హైదరాబాద్‌కు స్మగ్లింగ్‌చేస్తున్న తరుణంలో డైరెక్టర్ ఆఫ్ రెవెన్యూ ఇంటలిజెన్స్ విభాగం అధి కారులు పట్టుకున్నట్లు తెలిపారు.నిందితులు ముగ్గురుని అదుపులోనికి తీసు కుని శనివారం రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కస్టమ్స్ చట్టం 1962 నిభందనల ప్రకారం తదుపరి విచారణ కొనసాగుతుందని పేర్కొన్నారు.

## పబ్‌లలో పోలీసుల తనిఖీలు,17 కేసులు

**హైదరాబాద్ (గచ్చిబౌలి), సెప్టెంబరు 28 ప్రభాతవార్త:** సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఉన్న పబ్బుల్లో పోలీసులు తనిఖీలు నిర్వ హించారు. నిబంధనలకు విరుద్ధంగా పబ్‌లు వ్యవహరిస్తుండడం, అవాం ఛనీయ సంఘటనలు తరచూ చోటుచేసుకుంటుండడంతో ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా పోలీసులు పలు పబ్బుల్లో తనిఖీలు చేపట్టారు. తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డుతో కలిసి 3 బ ృందాలుగా ఏర్పడి పబ్బులు, వినోద ప్రదేశాల్లో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా లైసెన్సు లేకుండా, నిబం ధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న 17 పబ్బులను గుర్తించి వాటి మీద కేసు లు నమోదు చేశారు. లైసెన్సు లేకుండా నిర్వహించడంతో పాటు అనుమతికి మించి సౌండ్ ఏర్పాటు చేయడంతో పోలీసులు చర్యలు తీసుకున్నారు. ఈమే రకు మొత్తం 17 కేసులు నమోదు చేసిన పోలీసులు పలు పబ్బుల్లో ఉన్న సౌండ్ సిస్టమ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు.

## టాటా ఎలక్ట్రానిక్స్ ఫ్యాక్టరీలో భారీ పేలుడు



**కోయంబత్తూర్, సెప్టెంబరు 28:** తమిళ నాడులోని కోయంబత్తూర్‌లో టాటా ఎలక్ట్రానిక్స్ కర్మాగారంలో భారీ పేలుడు జరిగింది. ఫ్యాక్టరీకి చెందిన కెమికల్స్ గోడౌన్‌లో పేలుడు కారణంగా మంటలు ఉవ్వెత్తున చెలరేగాయి. ప్రమాదం జరగగానే ఫ్యాక్టరీ సిబ్బంది గోడౌన్‌లో ఉన్న వర్కర్లను బయటకు తీసుకుని వచ్చారు. భారీగా మంటలు చెలరేగ టంతో అగ్నిమాపక దళానికి సమా చారం అందించారు. వెంటనే అగ్నిమాపకదళం అక్కడకు చేరుకున్నారు. ఫైర్ ఇం జిన్లను ఉపయోగించి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఐఫోన్లలో విడిభా గాలను ఉత్పత్తి చేస్తోన్న టాటా ఎలక్ట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ (టిఇపిఎల్) సంస్థలో దాదాపు 4,500మంది సిబ్బంది ఉన్నారు. ప్రమాదం రాత్రిపూట జరిగింది. ఆ సమయంలో కొంతమంది ఉద్యోగులు మాత్రమే అక్కడ ఉన్నారు. ప్రమాదం సంభవించిన వెంటనే వారు జాగ్రత పడటంతో ప్రాణ నష్టం జరగలేదని పోలీసులు వెల్లడించారు. ఘటనా సమయంలో కొంతమంది ఉద్యోగులు శ్వాసకు సంబంధించిన ఇబ్బందులను ఎదుర్కోవటంతో, వెంటనే వారిని ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు సమాచారం అందించారు.

### వరదబాధితుల సహాయార్థం సిఎంఆర్ భారీ విరాళం

## ఎపి సిఎం చంద్రబాబుకు 50లక్షల చెక్కును అందజేత



**విశాఖపట్నం, సెప్టెంబరు 28, ప్రభాతవార్త:** అపత్కాలంలో అన్నివిధాలా ఆదుకుంటున్న సిఎంఆర్ సంస్థ మరో బృహత్ కార్యక్రమానికి ముందుకు వచ్చింది. విజ యవాడను అతలాకు తలం చేసిన బుడమేరు వరదబాది తుల్ని ఆదుకునేందుకు మరో మారు సిఎంఆర్ సంస్థ సిద్ధమైంది వరదబాదితుల్ని ఆదుకునేందుకు రూ.50 లక్షల సాయం ప్రకటించింది. సిఎంఆర్ ఫౌండర్ ఛైర్మన్ మావూరి వెంకట రమణ సిఎంరిలీఫ్ ఫండ్‌కు అందజేశారు. విజయవాడలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి 50లక్షల రూపాయల చెక్కు అందజేసి జ్ఞాపికను కూడా అందజేశారు.


తెలంగాణ ప్రభుత్వం
వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాయము, ఇచ్చోడ
నెం.వ్య.మా.క/ఇ/వే బ్రిడ్జి/05/2024-2025 టెండర్ నోటీసు తేది: 28.09.2024
ఇందుమూలముగా తెలియపరుచునదేమనగా, 2024-2025 సంవత్సరంనకు గాను వ్యవసాయ మార్కెట్ కమిటీ, ఇచ్చోడ యార్డు నందు గల ఎలక్ట్రానిక్ వే-బ్రిడ్జిల మరమ్మతులకై (Annual Maintenance) సీల్డ్ టెండర్లను కోరనైనది. అనుభవము వున్న ఆసక్తి గల వారు తేది: 30.09.2024 నుండి తేది: 02.10.2024 మధ్యాహ్నం 2.00లోపు షెడ్యూల్ ఫారములను కార్యాలయము పని దినములలో పొందగలరు. తేది: 03.10.2024 రోజు ఉదయం 11.00గం.లకు సీల్డ్ టెండర్లను శ్రీయుత పర్సన్ ఇన్‌ఛార్జ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ, ఇచ్చోడ గారి సమక్షములో తెరువబడును. ఇతర వివరములకు కార్యాలయ పని దినములలో సంప్రదించగలరు.
సం/-. కార్యదర్శి, వ్యవసాయ మార్కెట్ కమిటీ, ఇచ్చోడ.
DIPR.No.4738-PP/CL/Advt/1/2024-25 తేది: 28.09.2024

29-9-TERA PAGE 8:29-9-TERA PAGE 8.qxd 9/28/2024 8:10 PM Page 1



# 'దేవర'గా ఎన్టీఆర్ ఇరగదీశారు..

**నందమూరి కళ్యాణ్ రామ్**



మ్యాన్ ఆఫ్ మాసెస్ టైటిల్ పాత్రలో నటించిన భారీ బడ్జెట్ చిత్రం దేవర. కొరటాల శివ దర్శకత్వం వహించారు. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటించిన ఈ సినిమాలో మరో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్ కీలక పాత్ర లో నటించారు. నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె ఈ సినిమాను నిర్మించిన ఈ చిత్రం సెప్టెంబర్ 27న వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్ అయ్యింది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ సక్సెస్ సెలబ్రేషన్స్‌ను నిర్వహించింది. ఈ కార్యక్రమంలో చిత్ర దర్శకుడు కొరటాల శివ మాట్లాడుతూ ఇంత పెద్ద విజయాన్ని ఇచ్చిన తెలుగు ప్రేక్షకులకు ధన్యవాదాలు. మూడేళ్ల కష్టమే దేవర సినిమా. నా కెరీర్‌లో బెస్ట్ మూవీ అంటున్నారు. ఈ అవకాశం ఇచ్చిన ఎన్టీఆర్, కళ్యాణ్ రామ్, సుధాకర్‌కి థాంక్స్. నా నటీనటులు, సాంకేతిక నిపుణులకు స్పెషల్ థాంక్స్. జాన్వీ, శ్రీకాంత్, సైఫ్ అలీఖాన్, రత్నవేలు, సాబు సిరిల్, అనిరుధ్ సహా అందరూ తమ సినిమాగా భావించి చివరి నిమిషం వరకు కష్టపడ్డారు. అందుకే సినిమాకు ఇంత మంచి సక్సెస్ దక్కింది. ఈ జర్నీలో భాగమైన అందరికీ థ్యాంక్స్ అన్నారు. సాబు సిరిల్ మాట్లాడుతూ, సినిమాను ఇంత గొప్పగా ఆదరిస్తున్న ఎన్టీఆర్ అభిమానులకు, సినీ ప్రేమికులకు థ్యాంక్స్. ఈ మూవీ మాకెంతో స్పెషల్. అందరంఎంతో కష్టపడ్డాం. కొరటాల శివ నాపై నమ్మకంతో అవకాశం ఇచ్చారు. రత్నవేలు నా వర్క్‌ను తన కెమెరాతో ఇంకా గొప్పగా చూపించారు అన్నారు. నందమూరి కళ్యాణ్ రామ్ మాట్లాడుతూ, మా అందరి నాలుగేళ్ల కష్టమే. ఈ దేవర సినిమా. ప్రేక్షకులు చూపిస్తోన్న ఆదరాభిమానాలకు, ఇస్తున్న రికార్డ్ బ్రేకింగ్ కలెక్షన్స్‌కు ధన్యవాదాలు. నందమూరి అభిమానులకు మేమెప్పుడూ రుణపడి ఉంటాం. ఈ సినిమా కోసం కష్టపడిన కొరటాల శివకి థ్యాంక్స్. శివ రాసిన కథకు సాబు సిరిల్ న్యాయం చేశారు. రెండేళ్ళ కష్టపడ్డారాయన. ఎన్టీఆర్ ఇరగదీశాడు. మాటల్లేవు. నాకెంతో గర్వంగా ఉంది. తను వన్ మ్యాన్ షో చేశాడు. గూజ్ బమ్స్ వచ్చాయి. మరోసారి అందరికీ థ్యాంక్స్ అన్నారు. దిల్ రాజు మాట్లాడుతూ టాలీవుడ్ స్టార్ హీరో సినిమా వస్తుందంటే తెలుగు రాష్ట్రాల్లోనే కాదు, ఓవర్సీస్‌లోనూ పండుగ వాతావరణం ఉంటుంది. నేను రాత్రి షోకు వెళ్లాను. రాత్రంతా నిద్ర కూడా పోలేదు. అంత ఆతృతగా ఎదురుచూస్తున్నాను. ఈ సినిమాను ఆదరిస్తోన్న ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రేక్షకులకు ధన్యవాదాలు. కొరటాల శివ అండ్ టీమ్ మూడేళ్ల కష్టపడ్డారు. ఎన్టీఆర్‌ని రెండు గంటల 40నిమిషాలు అలా చూస్తుండిపోయారు. సినిమాలో టెంపో అలా మెయిన్‌టెయిన్ అవుతూ వచ్చింది. బిగ్గెస్ట్ ఓపెనింగ్ మూవీగా కలెక్షన్స్ వస్తున్నాయి. డే వన్ కలెక్షన్స్ పరంగా టాప్2 మూవీ అయ్యేలాఉంది. మేకర్స్ ఆ వివరాలను ప్రకటిస్తారు అన్నారు.

# మృణాల్ అల్ట్రా గ్లామర్..

మృణాల్‌ఠాకూర్ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. రెగ్యులర్‌గా గ్లామర్ ఫోటోషూట్స్‌ని ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేస్తూ ఉంటుంది. ఫ్యాషన్ ఈవెంట్స్‌లో మోడ్రన్ అవుట్‌ఫిట్‌లతో మృణాల్ సందడి చేస్తోంది. ఈ ఫోటోలు నిత్యం సోషల్ మీఇయాలో వైరల్ అవుతుంటాయి. ట్రెడిషనల్, క్యాజువల్ మృణాల్ ఠాకూర్ అందానికి పర్ఫెక్ట్‌గా సూట్ అవుతాయనే కామెంట్స్ వస్తున్నాయి. మరో స్టార్ క్లాతింగ్‌బ్రాండ్ షురూతాజాగా, మృణాల్ ఠాకూర్ ఐఫా ఈవెంట్‌లో ఎల్లో కలర్ డ్రెస్‌లో



కనిపించింది. ఆమె షేర్ చేసిన ఫోటోలు ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్‌అయ్యాయి. ఈ అవుట్‌ఫిట్‌లో ఆమె నవ్వుతో అందంగా కనిపిస్తోంది. చెవులకు మ్యాచింగ్ బుట్టలు ధరించి, గ్లామర్‌కు నిలువెత్తు రూపంలా మృణాల్ ఠాకూర్ చూపరులను ఆకట్టుకుంటోంది.

# గ్లామర్ ఫోటోషూట్‌లతో సమంత



గత యేడాది ఖుషి మూవీతో ప్రేక్షకుల ముందుకి వచ్చింది. ఈ సినిమా యావరేజ్ టాక్ సొంతం చేసుకుంది. సమంత నుంచి మా ఇంటి బంగారం అనే సినిమాకి సంబంధించిన ప్రకటన గతంలో వచ్చింది. అయితే ఆ మూవీ ఇప్పటి వరకు ప్రారంభం కాలేదు. రాజ్ అండ్ డికే దర్శకత్వంలో సమంత సిటాడెల్ సిరీస్‌లో నటించింది. ఈ సిరీస్ నవంబర్‌లో రిలీజ్ కాబోతోంది. స్టాక్ ఫ్యామిలీ గ్రూప్ హగ్ వైరల్ హిందీలో మరో వెబ్ సిరీస్ కూడా సమంత చేస్తోందనే టాక్ వినిపిస్తోంది. అయితే దానికి సంబంధించిన అఫీషియల్ ప్రకటన రాలేదు. సమంత కొత్త సినిమా కోసం ఆమె ఫ్యాన్స్ అయితే ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తెలుగులో ఒక పాన్ ఇండియా మూవీ కోసం సమంతని సంప్రదించాలనే ప్రచారం నడుస్తోంది. దీనిపై ఎలాంటి కన్ఫర్మేషన్ లేదు. ఇటీవల సమంత ముంబైకి షిఫ్ట్ అయ్యింది. బాలీవుడ్‌లో ఎంట్రీ కోసం సమంత ఎదురుచూస్తోంది. అందుకు తగ్గట్టుగా ప్లాట్‌ఫామ్ సిద్ధం చేసుకుంటుంది. రెగ్యులర్‌గా గ్లామర్ ఫోటోషూట్‌లతో సమంత మెస్మరైజింగ్ చేసే లుక్స్‌తో ఆకుట్టకుంటోంది. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోలకి లక్షల్లో లైన్ వస్తూ ఉన్నాయి. తాజాగా బ్లాక్ బస్టర్ కలర్ అవుట్‌తో అదిరిపోయే స్టిల్స్‌తో దిగిన ఫోటోలని సమంత ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. ఈ ఫోటోలు ప్రస్తుతం ట్రెండ్ అవుతున్నాయి. బ్లాక్ కలర్ లాంగ్ ఫ్రాక్‌లో సమంత ఈ లుక్‌లో ఇట్టే ఎట్రాక్ట్ చేస్తోంది. ఈ గ్లామర్ ఫోటోలకి ఫ్యాన్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది.

# ఎపికి మోహన్ బాబు, విష్ణు మంచు విరాళం

ఎపి, తెలంగాణలో వచ్చిన వరదలు, కలిగిన అపార నష్టం గురించి అందరికీ తెలిసిందే. రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలకు అండగా టాలీవుడ్ నిలిచింది. టాలీవుడ్ ప్రముఖులంతా కూడా విరాళాలను



అందించారు. ఈ క్రమంలో ఎపి సిఎం చంద్రబాబుని మర్యాద పూర్వంగా కలిసి విరాళానికి సంబంధించిన చెక్కుని కలెక్షన్ కింగ్ డా.మోహన్ బాబు, విష్ణు మంచు అందచేశారు. వరద బాధితులకు అండగా నిలిచేందుకు ఎపి ప్రభుత్వానికి రూ.25లక్షల విరాళాన్ని మోహన్‌బాబు ప్రకటించిన విషయం విదితమే. ఈ క్రమంలో ఆ చెక్కుని అందచేసేందుకు సిఎం చంద్ర బాబుని మర్యాద పూర్వకంగా కలిశారు. సిఎం చంద్రబాబుతో మోహన్ బాబు కుటుంబా నికి ఉన్న అనుబంధం అందరికీ తెలిసిందే. ఈ క్రమంలోనే ముఖ్యమంత్రిని కలిసి కాసేపు ముచ్చటిం చారు. అనంతరం ఇలా చెక్కుని అందచేశారు.

# 'శారీ' మూవీ హీరోయిన్ బర్త్ డే సెలబ్రేషన్



విలక్షణ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ డెన్ నుంచి శారీ అనే చిత్రం రాబోతుందన్న విషయం విదితమే. పాన్ ఇండియా మూవీగా తెలుగు, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో ఈ చిత్రం నవంబర్‌లో విడుదల కానుంది. గిరి కృష్ణకమల్ దర్శకత్వంలో శారీని ఆర్జీవీ ఆర్వీ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో ప్రముఖ వ్యాపారవేత్త రవి వర్మ ఈ చిత్రాన్ని నిర్మించారు. సత్య యాదు, ఆరాధ్య దేవి ముఖ్య పాత్రధారులుగా, పలు నిజజీవిత సంఘటనల ఆధారాలతో సైకలాజికల్ థ్రిల్లర్‌గా శారీ మూవీ రూపొందుతోంది. కాగా ఈ సినిమాలో బ్యూటీఫుల్ హీరోయిన్ ఆరాధ్య దేవి సెప్టెంబర్ 28న పుట్టిన రోజు. ఆరాధ్య దేవి కేరలకు చెందిన అమ్మాయి. ఇంతకుముందు శ్రీలక్ష్మి అనే పేరుతో సాగింది. ఈ చిత్రానికి శారీ ధరించే అమ్మాయి పాత్ర కోసం ఆరాధ్య దేవిని అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం విశేషం. ఆరాధ్యను రామ్ గోపాల్ వర్మ ఎవరో తనకు ఫార్వర్డ్ చేసిన ఓ ఇన్ స్టా రీల్‌లో తొలుత చూశారు. ఈ అమ్మాయి అయితే శారీలో బాగుంటుందని సూచించారు. ఇన్ స్టాలో ఆయనకు వచ్చిన రీల్‌లో తొలుత ఆయన దృష్టిని ఆరాధ్య ఆకర్షించింది. ఈ సినిమాలో హీరోయిన్‌గా ఛాన్స్ కొట్టేసింది. ఈ సందర్భంగా ఆరాధ్య బర్త్‌డే సెలబ్రేషన్స్ జరిగాయి. ఆమెకు బర్త్‌డే విశేష్ చెబుతూ వెరైటీగా భారీ కత్తితో కేక్ కట్ చేయించారు రామ్ గోపాల్ వర్మ. బర్త్ డే సెలెబ్రేషన్స్ లో శారీ మూవీ టీం సభ్యులైన నిర్మాత రవి వర్మ, దర్శకుడు గిరి కృష్ణకమల్, చిత్ర హీరో సత్య యాదు పాల్గొని ఆమెకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.



# సారా అలీ ఖాన్ నయా లుక్

# 'అమరన్' నుంచి ఇందు రెబెకా వర్గీస్‌గా సాయి పల్లవి పరిచయం

ప్రిన్స్ శివకార్తికేయన్ మల్టీలింగ్వల్ బయోగ్రాఫికల్ యాక్షన్ మూవీ అమరన్. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ఉలగనాయగన్ కమల్ హాసన్, ఆర్.మహేంద్రన్, సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, గాడ్ బ్లెస్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి నిర్మిస్తున్నారు. ఈ మూవీలో సాయి పల్లవి ఫిమేల్ లీడ్‌గా నటిస్తున్నారు. ఇందు రెబెక్కా, వర్గీస్‌గా సాయి పల్లవిని పరిచయం చేస్తూ, మేకర్స్ ఇంట్రో విడియో రిలీజ్ చేశారు. ఇది ముకుంద్, ఇందుల ఎమోషనల్ జర్నీని అద్భుతమైన గ్లింప్స్‌గా ప్రజెంట్ చేస్తోంది. రిపబ్లిక్ డే పరేడ్ సీక్వెన్స్‌తో గ్లింప్స్ ప్రారంభమవుతుంది. భారత ప్రధాని నరేంద్ర బోడీ, మాజీ యుఎస్ ప్రెసిడెంట్ బరాక్ ఒబామా వంటి ప్రముఖ వ్యక్తులతో పాటు ముకుంద్‌ను సత్కరిస్తున్న రియల్ ప్రజెంట్ చేయడం మనసుని హత్తుకుంది. ఇందు పాత్రలో సాయి పల్లవి కట్టిపడేసింది. తన ప్రజెన్స్, పెర్ఫార్మెన్స్‌తో ఇందు క్యారెక్టర్‌కు అథెంటిసిటీ తీసుకొచ్చింది. సాయి పల్లవి, శివకార్తికేయన్ కెమిస్ట్రీ అదిరిపోయింది. ఇంట్రో విడియో ప్రధానంగా సాయి పల్లవి క్యారెక్టర్‌పై ఫోకస్ చేసింది. టాప్ టెక్నికల్ టీం ఈ



సినిమాని పని చేస్తోంది. జివి ప్రకాష్ మ్యూజిక్ అందిస్తున్నారు. ప్రొడక్షన్ డిజైనర్ రాజీవ్, సినిమాటోగ్రాఫర్ సిహెచ్ సాయి, ఎడిటర్ ఆర్.కలైవానన్, అన్బరివ్ మాస్టర్స్‌తో పాటు స్టీఫన్ రిక్టర్ యాక్షన్ డైరెక్టర్లుగా ఉన్నారు. ఈ మూవీ శివ్ అరూర్, రాహుల్ సింగ్ రాసిన ఇండియాస్ మోస్ట్ ఫియర్‌లెస్ అనే పుస్తకంలోని మేజర్ వరదరాజన్ చాప్టర్ ఆధారంగా రూపొందించారు. అమరన్ ఈ దీపావళికి అక్టోబర్ 31న థియేటర్లలో విడుదల కానుంది.

# 'లగ్గం' రిలీజ్ డేట్ లాంచింగ్ పోస్టర్

సుబిషి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై వేణుగోపాల్ రెడ్డి నిర్మిస్తున్న సినిమా లగ్గం. ఈ సినిమాకు రమేశ్ చెప్పాల కథ-మాటలు-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం వహిస్తున్నారు. లగ్గం సినిమా రిలీజ్ డేట్ లాంచింగ్ పోస్టర్ ప్రముఖ హీరో సుధీర్ బాబు చేతుల మీదుగా ప్రారంభించారు. టీజర్ చూసిన సుధీర్ బాబు చాలా బాగుందని ప్రశంసించి, టీమ్ ఇటీవల విడుదలైన టీజర్‌కు, పాటలకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న లగ్గం సినిమా అక్టోబర్ 25న వరల్డ్ వైడ్ ఏషియన్ సురేష్ ద్వారా గ్రాండ్‌గా విడుదల కాబోతోంది. కుటుంబమంతా కలిసి చూడాల్సిన సినిమా లగ్గం అని నటకిరీటి రాజేంద్రప్రసాద్ అన్నారు. ప్రతి ప్రవాస భారతీయులు తప్పకుండా చూడాల్సిన సినిమా. ప్రతి ఆడపిల్ల తండ్రి కూతురికి పెళ్లి చేసే ముందు ఈ సినిమా చూడాలి అన్నారు ఎల్బి శ్రీరాం. ప్రతి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ తప్పకుండా చూడాల్సిన చిత్రం అని నిర్మాత




వేణుగోపాల్ రెడ్డి అన్నారు. మొత్తానికి ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఇది తెలంగాణ నేపథ్యంలో జరిగే తెలుగు సినిమా. చిత్రంలో నటీనటులు పూర్తి తెలంగాణ యాస మాట్లాడకుండా వాడుక భాషలో మాట్లాడుతారు. ఈ చిత్రం తప్పకుండా విజయం సాధిస్తుంది. ఇది లగ్గం సంవత్సరం కాబోతుందని దర్శకుడు ధీమా వ్యక్తం చేశాడు.

నటీనటులు: సాయి రోనక్, ప్రగ్యా నగ్రా, రాజేంద్రప్రసాద్, రోహిణి, సప్తగిరి, ఎల్బి శ్రీరామ్, కృష్ణుడు, రఘుబాబు, రచ్చ రవి, కనకవ్వ, వడ్లమని శ్రీనివాస్, కావేరి, చమ్మక్ చంద్ర, చిత్రం శ్రీను, సంధ్య గంధం, టి.సుగుణ, లక్ష్మణ్ మీసాల, ప్రభావతి, కంచరపాలెం రావు, ప్రభాస్ శ్రీను, సత్య ఏలేశ్వరం, అంజిబాబు, రాదండి సదానందం, కిరీటి, రవి వర్మ, వివా రెడ్డి తదితరులు ప్రముఖ పాత్ర పోషించారు. ఈ చిత్రానికి కథ-మాటలు-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం రమేశ్ చెప్పాల, నిర్మాత: వేణుగోపాల్ రెడ్డి.

# 'శ్వాగ్' నుంచి మెలోడీ సాంగ్ రిలీజ్

బ్లాక్‌బస్టర్ కాంబినేషన్ శ్రీవిష్ణు, హసిత్‌గోలి, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ టిజి విశ్వప్రసాద్ 'రాజా రాజ చోర' సూపర్ హిట్ తర్వాత మరో ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్ 'శ్వాగ్'తో అలరించడానికి సిద్ధమవుతున్నారు. అక్టోబర్ 4న థియేటర్లలో విడుదల కానున్న ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. గ్లింప్స్, టీజర్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. వివేక్ సాగర్ కంపోజ్ చేసిన ఫస్ట్ సింగిల్ సింగరో సింగ, సెకండ్ సింగిల్ గువ్వగూటి, థర్డ్‌సింగ్ ఇంగ్లాండు రాణి సాంగ్స్ చార్ట్ బస్టర్ హిట్ అయ్యాయి. తాజాగా మేకర్స్ నాస్టాల్జిక్ మెలోడీ నీలో నాలో సాంగ్‌ని రిలీజ్ చేశారు. వివేక్ సాగర్ ఈ సాంగ్‌ని సోల్ ఫుల్, నాస్టాల్జిక్ మెలోడీగా స్కోర్ చేశారు. భువనచంద్ర మీనింగ్ ఫుల్ అండ్ క్యాచి లిరిక్స్‌తో సాంగ్ ఇన్స్టంట్ చార్ట్ బస్టర్‌గా నిలిచింది. రాజేష్ కృష్ణన్, అంజనా సౌమ్య మెస్మరైజింగ్ వోకల్స్‌తో పాడిన ఈ సాంగ్ సెటప్, కాస్ట్యూమ్స్, కంపోజిషన్‌తో ఆడియన్స్‌ని 80, 90ఎస్‌లలోకి తీసుకెళ్లింది. పాటలో లీడ్ పెయిర్ శ్రీవిష్ణు, మీరా జాస్మిన్ కెమిస్ట్రీ అద్భుతంగా ఉంది. ఈ మెలోడీ ట్రాక్ వారి ప్రేమకథని బ్యూటీఫుల్‌గా ప్రజెంట్ చేస్తోంది. రీతూ వర్మ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి వేదరామన్ శంకరన్ సినిమాటోగ్రాఫర్ కాగా, జిఎం శేఖర్ ఆర్ట్ డైరెక్టర్, నందు మాస్టర్ స్టంట్స్ నిర్వహిస్తున్నారు.



# అది మర్చిపోవడం కాదు ..



'ఫ్రెండ్ బర్త్‌డే' ఈ నెలే కానీ.. తేదీ ఎప్పుడు? అని ఫేస్‌బుక్‌లో వెతికేయడం! చిన్న లెక్కకీ మెదడు తికమకపడిపోయి కాల్క్యులేటర్‌పై ఆధారపడటం. బాగా ఇష్టమైన సినిమా.. ఆస్వాదించే వంటకం.. మెచ్చిన పాట, నటుడు.. పేర్లు గుర్తుకు తెచ్చుకోవడానికి నానా తిప్పలు పడటం! చివరకు గూగుల్‌లో వెతికి.. అబ్బా.. ఎంత ఆలోచించినా తట్టలేదు అనుకోవడం. ఎప్పుడోకప్పుడు అందరికీ ఎదురయ్యేవే! కానీ తరచుగా జరుగుతోంటేనే డిజిటల్ డిమెన్షియా అయ్యుండొచ్చు అంటున్నారు నిపుణులు.

పిల్లలు స్కూలుకి వెళ్లారు. కాస్త సేదతీరుదామనో.. ఆఫీసు పని కోసమనో అస్తమానం 'తెర'కే అతుక్కుపోతోంటే దీని బారిన పడటం ఖాయం. కొన్నిసార్లు ఆలోచించడానికి బద్ధకించి ప్రతిదానికీ ఫోన్ తీయడం వల్ల కూడా మెదడు వేగంగా స్పందించడం, చకచకా జ్ఞాపకాలను వెతికేయడం వంటివి ఆపేస్తుంది. ఫలితమే ఈ మర్చిపోవడమనే సమస్య. చిన్నదే అని పక్కన పెట్టేస్తే.. దీర్ఘకాలంలో మానసిక సమస్యలకు గురికావాల్సి వస్తుంది. కాబట్టి, స్క్రీన్ వాడకాన్ని తగ్గించుకోండి. ఆఫీసులో అయినా సరే.. అస్తమానం కుర్చీకే పరిమితం కాక గంటకోసారి అయినా లేచి అలా నాలుగు అడుగులు వేయండి.

వ్యాయామం సంగతేంటి? ఇంట్లో పని ఎక్సర్‌సైజ్‌కి ప్రత్యామ్నాయం కాదు. వారానికి 5 గంటలు వ్యాయామానికి కేటాయించాలినసందే. ఇది శరీరానికే కాదు మెదడునీ దృఢంగా, ఉత్సాహంగా మారుస్తుంది. ధ్యానానికీ అందులో చోటివ్వాలి. ఇక నిద్రకి ఉండే మ్యాజిక్కే వేరు. మెదడుకీ, శరీరానికీ విశ్రాంతినివ్వడమే కాదు జ్ఞాపకాలను జాగ్రత్తగా పొందుపరుస్తుంది. కాబట్టి, దానికి తగిన ప్రాధాన్యం ఇవ్వాల్సిందే. అమ్మాయిలు.. మీకేం మల్టీ టాస్కింగ్ సులువుగా చేసేయ్యగలరు. అంటే పొగడ్తలా తీసుకుని పనులన్నీ నెత్తిన వేసుకునేరు! ఒక సమయంలో ఒక పనినే చేయండి. మెదడుకు కాస్త భారం తగ్గుతుంది. ఏకాగ్రతా కుదురుతుంది. చివరగా ఫోన్ అయినా.. కంప్యూటర్ తెర అయినా బ్లూ లైట్ ఫిల్టర్ తప్పక వేయండి. నీలికాంతి ప్రభావం మెదడుపై పడకుండా ఉంటుంది. □

# క్రీడాలోకం ప్రశంసలు కురిపిస్తోంది..

మనలోని లోపాల్ని తలచుకుంటూ కూర్చుంటే అక్కడే ఆగిపోతాం.. అదే వాటిని అధిగమించే ప్రయత్నం చేస్తే నలుగురికీ స్ఫూర్తినివ్వగలుగుతాం.. తాజాగా ఈ విషయం మరోసారి నిరూపించి చూపించింది యువ ఆర్చర్ శీతల్ దేవి. పుట్టుకతోనే చేతులు లేకపోయినా.. సమాజంలో తనకంటూ గుర్తింపు సంపాదించు కోవాలనుకుంది. ఈ పట్టుదలే తనను విలు విద్యలో ఆరితేరేలా చేసింది. చేతుల్లేకపోతేనేం. కాళ్లతో బాణం వేయడం నేర్చుకొని.. అంతర్జాతీయ స్థాయిలో పతకాలు కొల్లగొడుతోంది. ప్యారిస్ పారాలింపిక్స్ క్రీడల్లోనూ అత్యుత్తమ ప్రదర్శనే చేసిందామె. తొలి షాట్‌లోనే 10 పాయింట్లు సాధించిన ఆమె వీడియో సోషల్ మీడియాలో వైరలవుతోంది. త్రుటిలో పతకాన్ని చేజార్చుకున్నా.. అంగ వైకల్యాన్ని జయించి ఆమె చేసిన అద్భుత ప్రదర్శనకు క్రీడా లోకం ఆమెపై ప్రశంసలు కురిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ యువ ఆర్చర్ స్ఫూర్తిదాయక క్రీడా ప్రయాణం గురించి తెలుసుకుందాం..

జమ్మూకశ్మీర్‌లోని ఓ మారుమూల గ్రామంలో పుట్టి పెరిగింది పదహారేళ్ల శీతల్. ఆమెది నిరుపేద కుటుంబం. తండ్రి రైతు. తల్లి మేకల కాపరి. Phocomelia Syndryme అనే అరుదైన సమస్య కారణంగా రెండు చేతుల్లేకుండానే పుట్టింది శీతల్. దీంతో తమ కూతురిలోని వైకల్యాన్ని చూసి వారు తొలుత చాలా బాధపడ్డారు. అయినా తనకు ఆసక్తి ఉన్నరంగంలో ప్రోత్సహించాలనుకున్నారు.

**ఫోన్ కాల్ ఇచ్చిన ఆలోచన...** శీతల్ కూడా తన శారీరక లోపాన్ని చూసి ఎప్పుడూ అధైర్యపడలేదు. దీన్ని అధిగమించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకోవాలనుకుంది. ఆ సమయం కోసం వేచి చూసింది. అయితే అనుకోకుండా ఓ రోజు స్థానిక ఆర్చరీ కోచ్ నుంచి వచ్చిన ఫోన్ కాల్ తన జీవితాన్నే మార్చేసిందంటోంది శీతల్. అసలు నేను క్రీడల్లోకి అడుగుపెడతానని కలలో కూడా అనుకోలేదు. అందులోనూ చేతుల్లేకపోయినా అర్చరీలో రాణిస్తానని అస్సలు ఊహించలేదు. అయితే ఓ రోజు ఇక్కడి 'మాతా వైష్ణోదేవి ష్రైన్ బోర్డ్ అర్చరీ అకాడమీ' కోచ్ కుల్‌దీప్ సర్ నాకు ఫోన్ చేశారు. ఓ ఆర్మీ ఆఫీసర్ ద్వారా నా గురించి తెలుసుకున్నట్లు చెప్పారు. ఓసారి అకాడమీకి రమ్మని ఆహ్వానించారు. అక్కడికెళ్లాక.. ఎంతో మంది శారీరక, మానసిక లోపాలున్న వారు ఆర్చరీ సాధన చేయడం చూశా.. తమ లోపాల్ని అధిగమిస్తూ రాణించడం చూసి స్ఫూర్తి పొందా.. అప్పుడే నేనూ విలువిద్య సాధన చేయాలని నిర్ణయించుకున్నా.. అంటోంది పారా అథ్లెట్.

**ఆరు నెలల్లోనే ఆరితేరింది!..** విల్లు ఎక్కు పెట్టి బాణం సంధించాలంటే రెండు చేతులే కీలకం! కానీ చేతుల్లేని శీతల్ కాళ్లతో ఆర్చరీ సాధన చేయాలనుకుంది. ఇలా తనలోని పట్టుదలను గుర్తించిన కోచ్ కుల్‌దీప్ ఆమె కోసం ప్రత్యేక విల్లును తయారుచేయించారు. రెండు కాళ్లతో విల్లును ఎక్కుపెట్టి మెడ-భుజం సహాయంతో బాణానినన సంధించడం నేర్చుకుందామె. ఇలా ఆరు నెలల్లోనే ఈ క్రీడలో ఆరితేరింది శీతల్. చేతుల్లేకుండా కాళ్లతో బాణం వేయడానికి తొలుత చాలా ఇబ్బంది పడ్డా. ఈ సమయంలో కుల్‌దీప్ సర్ నాకు ఓ స్ఫూర్తిదాయక వీడియో చూపించారు. ప్రపంచంలోనే తొలి చేతుల్లేని ఆర్చర్‌గా గుర్తింపు పొందిన అమెరికన్ ఆర్చర్ మట్ స్టుజ్‌మ్యాన్ కూడా కాళ్లతో బాణం వేస్తూ కీర్తి గడించారు. ఆ వీడియో చూశాక నాలో పట్టుదల పెరిగింది. ఫలితంగా నేను ఆరు నెలల్లోనే పర్‌ఫెక్ట్‌గా లక్ష్యానికిగురిపెట్టేలా నైపుణ్యాలు సాధించగలిగాను. అంటోన్న ఈ యువ ఆర్చర్. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా చేతుల్లేకుండా రాణిస్తోన్న ఆరుగురు ఆర్చర్లలో ఒకరిగా గుర్తింపు పొందింది. వీరిలో శీతల్ ఒక్కరే అమ్మాయి కావడం విశేషం!



**.ఆ ఘనత శీతల్‌దే !........** ప్రస్తుతం శీతల్ ఆర్చరీ క్రీడలోకి అడుగుపెట్టి దాదాపు రెండున్నరేళ్లు పూర్తైంది. ఇంత తక్కువ సమయంలోనే అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడుతూ పలు పతకాలూ సాధించిందామె. గతేడాది మేలో జరిగిన యూరోపియన్ పారా ఆర్చరీ కప్‌లో రజత పతకం కైవసం చేసుకున్న శీతల్.. మరో అంతర్జాతీయ పోటీలో కాంస్యం చేజిక్కించుకుంది. ఆపై చెక్ రిపబ్లిక్ వేదికగా జరిగిన 'ప్రపంచ పారా ఆర్చరీ ఛాంపియన్ షిప్‌లో పసిడి పతకమే లక్ష్యంగా బరిలోకి దిగిన ఆమె.. రెండు పాయింట్ల తేడాతో రన్నరప్‌గా రజత పతకంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అయితేనేం.. ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్ ఫైనల్స్ చేరిన తొలి చేతుల్లేని మహిళా ఆర్చర్‌గా చరిత్ర సృష్టించింది శీతల్.



**ఆమె షాట్‌కు ఫిదా!..** ప్రతిష్టాత్మక ప్యారిస్ పారాలింపిక్స్‌లో ఏకంగా పసిడి పతకానికే గురిపెట్టిన ఈ ఆర్చర్.. తొలి షాట్‌లోనే పది పాయింట్లు సాధించింది. అయితే త్రుటిలో పతకం చేజారినా.. కాళ్లతో ఆమె చేసిన అద్భుత ఆర్చరీ ప్రదర్శనపై క్రీడాలోకం ప్రశంసలు కురిపిస్తోంది. ఇలా ఆమె ఆర్చరీ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరలవుతోంది. ప్రముఖ వ్యాపారవేత్త ఆనంద్ మహీంద్రా స్పందిస్తూ.. శీతల్ తన మండే మోటివేషన్ అంటూ కొనియాడారు. గతేడాది మాటిచ్చినట్లుగా ఆమె కోరుకున్న కారును బహుమతిగా ఇచ్చేందుకు ఎదురుచూస్తున్నట్లు ఎక్స్‌లో రాసుకొచ్చారు. ప్యారిస్ పారాలింపిక్స్‌లో శీతల్ ప్రదర్శనకు సంబంధించిన వీడియోను ఎక్స్‌లో పోస్ట్ చేసిన ఆయన.. అసాధారణ ధైర్యం, నిబద్ధత, పట్టుదలకు పతకాలతో సంబంధం ఉండదు. శీతల్ దేవి..నువ్వు ఈ దేశానికి యావత్ ప్రపంచానికి స్ఫూర్తిదాయకం. నీ అలుపెరగని ప్రయాణానికి అభినందనగా.. మా కంపెనీ నుంచి ఓ కారు బహుమతిగా తీసుకోవాలని ఏడాది కిందట కోరా. నీకు నచ్చిన కారును సౌకర్యవంతంగా ఉండేలా కస్టమైజ్ చేసిస్తాననీ మాటిచ్చా. అయితే 18ఏళ్లు వస్తేనే గానీ ఆ ఆఫర్ తీసుకోలేదని అప్పుడు నువ్వు చెప్పావు. వచ్చే ఏడాది నువ్వు 18 పడిలోకి అడుగు పెట్టబోతు న్నావ్. నీకిచ్చిన మాటను నెరవేర్చుకోవడానికి ఎదురుచూస్తున్నా. అంతేకాదు.. నువ్వే నా మండే మోటివేషన్! అంటూ శీతల్ ప్రదర్శనను కొనయాడారాయన. □

# చర్మ నిగారింపుకు కాఫీ మాస్క్



ఫేస్ మాస్క్‌ను వేయడానికి కాఫీ గ్రౌండ్‌లను పెరుగు లేదా పాలతో కలపాలి. దీన్ని ముఖానికి అప్లయ్ చేసి, 15 నిమిషాల పాటు అలాగే ఉంచి చర్మాన్ని ప్రకాశంతంగా మార్చుకోవచ్చు.

కాఫీ తాగగానే మంచి ఫీల్ వస్తుంది. ఇందులోని కెఫిన్ ఉత్సాహంగా ఉండేలా చేస్తుంది. అదే కాఫీ పొడిని ముఖానికి అప్లయ్ చేసి చూడండి. ముఖ చర్మం ఎంత నిగారింపుతో మెరుస్తుందో..

**కాఫీ స్క్రబ్...** స్క్రబ్ చేయడానికి కొబ్బరి నూనె లేదా తేనెతో కాఫీ గ్రౌండ్‌ఖ్ను కలపండి. మృత చర్మ కణాలను ఎక్స్ ఫోలియేట్ చేయడానికి, కణాలను తొలగించడానికి చర్మంపై సున్నితంగా మసాజ్ చేయాలి.

**కాఫీ ఫేస్ మాస్క్...** ఫేస్ మాస్క్‌ను వేయడానికి కాఫీ గ్రౌండ్‌లను పెరుగు లేదా పాలతో కలపాలి. దీన్ని ముఖానికి అప్లయ్ చేసి, 15 నిమిషాల పాటు అలాగే ఉంచి, చర్మాన్ని ప్రకాశవంతంగా మార్చుకోవచ్చు. చర్మం మరింత శుభ్రంగా కూడా మారుతుంది. □

# రోజంతా తాజాగా..



లడ్డూల తయారీలో పచ్చ కర్పూరాన్ని వాడటం తెలిసిందే. దీనివల్ల ఆహార పదార్థాల రుచీ, వాసనా పెరుగుతుంది.

ఇది సువాసనను మాత్రమే కాకుండా ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలనూ అందిస్తుంది.

కీళ్ల, కండరాల నొప్పుల నివారణకు తోడ్పడుతుంది. కొబ్బరి నూనెను వెడిచేసి పచ్చకర్పూరం కలిపి నొప్పి ఉన్న చోట రాసేనత ఉపశమనం లభిస్తుంది.

1. స్నానం చేసే నీటిలో కాస్త పచ్చకర్పూరం కలపడం వల్ల చర్మం తాజాగా ఉండటంతోపాటు సువాసనలూ వెదజల్లుతుంది.
2. పంటి నొప్పిని కూడా దీంతో తగ్గించుకోవచ్చు. కొబ్బరి నూనెలో కర్పూరాన్ని కరిగించి.. దూది ముంచి పంటి నొప్పి ఉన్న చోట పెడితే ఫలితం ఉంటుందంటారు.
3. గంధంలో పచ్చ కర్పూరం, కొన్ని నీళ్లు కలిపి ఆ మిశ్రమాన్ని నుదిటికి రాస్తే జ్వర తీవ్రత తగ్గుతుంది.
4. దీని వాసనను పీల్చడం ద్వారా శ్వాస సంబంధిత సమస్యల నుంచీ ఉపశమనం పొందొచ్చు.
5. జీర్ణసంబంధిత ఇబ్బందులనూ ఇది నియంత్రిస్తుంది. □

# 'యేసుక్రీస్తు అందరికి ప్రభువు'

'యేసుక్రీస్తు అందరికి ప్రభువు' (అపొ 10:36). యూదుడని లేదు గ్రీసుదేశస్తుడని లేదు, సమరయుడని లేదు యేసుప్రభువును ఎవరైతే తమ సొంత రక్షకుడిగా అంగీకరిస్తారో వారందరూ ప్రభువు మహిమరాజ్యంలో ప్రవేశించి, ఆయనను సదాకాలం ఆరాధించే ధన్యత కలిగి ఉంటారు. యేసుక్రీస్తు విదేశీ దేవుడని, ఈ మతం భారతదేశానికి సంబంధించినది కాదని, కాబట్టి క్రైస్తవులు ఈ దేశంలో జీవించే హక్కులేదని ఎన్నో వాదనలు, విబేధాలు వినిపిస్తున్నాయి. ఎవరి వాదన ఎలాగున్నా ప్రభువు క్రైస్తవ మతాన్ని స్థాపించేందుకు రాలేదు. నిత్యరాజ్యం గురించి, మారమనసు, పాపక్షమాపణ గురించి ప్రకటించేందుకు వచ్చాడు. అందుకే 'క్రైస్తవ్యం' అనేది ఒక మతం కాదు, అదొక 'జీవమార్గం'. తాము పుట్టుకతోనే పాపులమని, ప్రభువు తమకోసం సిలువలో మరణించాడని, ఆయన నామంలో రక్షణ ఉందని విశ్వసించి, ప్రభువును శరణువేడుకునే వారు ఎవరైనా 'రక్షణ' భాగ్యాన్ని ఉచితంగా పొందవచ్చు. ఇదే సువార్తను ఆదిఅపొస్తలులు ప్రకటించారు. క్రైస్తవ మిషనరీలు బోధించారు. నేడు కూడా క్రైస్తవులు వీధుల్లో, సంఘాల్లో ప్రకటిస్తూనే ఉన్నారు. ప్రభువును విశ్వసిస్తే, ఉద్యోగం వస్తుందని, రోగాలు నయమవుతాయని, అప్పులు తీరతాయని, లేదా కుటుంబ సమస్యలు తీరతాయనే తప్పుడు బోధనలను విని, అనేకులు వీటికోసం చర్చిలకు పరుగులుతీస్తూ వస్తున్నారు. మనకు ఏదో దొరుకుతుందని కాదు, ప్రభువు మనకు ఇచ్చిన రక్షణను బట్టి, ఆయనను సదా ఆరాధిస్తూ, ఆయనతో కలిసి పయనించాలి. నిత్యం ప్రభువు సన్నిధిలో గడపాలి. ఆయనతో మన జీవితం పెనవేసుకుని జీవించాలి. మనకు చక్కటి జీవితాన్ని ఇచ్చి, రక్షణ భాగ్యాన్ని ఇచ్చిన దేవుడిని ఎంతగా ఆరాధించినా తనివితీరనిది. ప్రభువులో మన ప్రతి అవసరం తీరుతుంది, ప్రతి సమస్య పరిష్కారం అవుతుంది. ఇందులో ఎలాంటి సందేహం లేదు. కానీ సమస్యల పరిష్కారం కోసం కాదు లేదా ఇంకేదో దొరుకుతుందని కాదు, ఆయన సమస్తం మనకు ఇచ్చాడు. ఆయన ప్రాణాలనే మనకు ఇచ్చాడు. నిత్యరాజ్యాన్ని కూడా మనకు ఇచ్చాడు. మనకు ఇంతకంటే ఏం కావాలి? కాబట్టి ప్రభువును కలిగి ఉండేందుకు మనం ప్రయాస పడదాం. ఆయన కోసమే జీవిద్దాం. భౌతికమైన ప్రతి అవసరాలు ప్రభువుకు తెలుసు. మనం వేడుకొనకముందే దేవుడికి తెలుసు. ఆయన ప్రేమను లోతుల్లో అనుభవించడం అలవర్చుకోవాలి. ఆయన పరిశుద్ధుడు కాబట్టి మనం పరిశుద్ధంగా జీవించాలి. మనం భావోద్వేగమైన ప్రవర్తనతో అనేకసార్లు దేవుడిని బాధిస్తూ ఉండవచ్చు. ఇది మన శరీరంలో ఒక ముల్లుగా మనతో పోరాడుతూనే ఉంటుంది. కాబట్టి వాటిని ప్రభువు శక్తితో అదుపులో ఉంచుకుంటూ, క్షమాపణలతో ముందుకు సాగిపోదాం. నొప్పించే మాటలు మాట్లాడితే క్షమాపణ వేడుకునేందుకు వెనుకాడకూడదు. అన్నింట్లో మనం అందరినీ మెప్పించలేం. సాధ్యమైనంత వరకు ప్రభువు మెచ్చే జీవితాన్ని జీవిద్దాం.



-పి.వాణిపుష్ప

అంతర్వాణి

# రుచికరమైన స్టార్టర్లు

పండుగలు మొదలయ్యింది కదా! మీ పాకశాస్త్ర నైపుణ్యం చూపించడానికి ఇదే మంచి అవకాశం అనుకుంటున్నారా? అయితే రుచికరమైన స్టార్టర్లతో శుభారంభం చేయండి. ఇంటిల్లపాదీ మనసు దోచేయండి..

## చికెన్ పాప్‌కార్న్

**కావాల్సినవి :** బోన్‌లెస్ చికెన్-500గ్రా

మారినేషన్ కోసం : అల్లంవెల్లుల్లి పేస్ట్-చెంచా, ఉప్పు-తగినంత, కారం-చెంచాన్నర, పసుపు-పావుచెంచా, ధనియాలపొడి-అరచెంచా, వెనిగర్-చెంచా, కొత్తిమీర తరుగు-చెంచాన్నర, గుడ్డు-1, మొక్కజొన్నపిండి-చెంచాన్నర, కోటింగ్ కోసం: బ్రెడ్‌క్రంబ్స్-ముప్పావుకప్పు, కార్న్ ఫ్లేక్స్ పొడి-కప్పులో మూడోవంతు, ఉప్పు-అరచెంచా, కారం-చెంచా, నూనె- వేయించడానికి సరిపడ.



**తయారీ :** ఒక పాత్రలో చికెన్ వేసుకుని మారినేషన్ చేయడానికి కావాల్సిన పదార్థాలన్నీ బాగా కలిపి ఫ్రిజ్‌లో రెండు గంటపాటు ఉంచాలి. మరొక పాత్ర తీసుకుని దీనిలో కోటింగ్ కోసం మొక్కజొన్నపిండి, బ్రెడ్‌క్రంబ్స్, కార్న్‌ఫ్లేక్స్ పొడి, ఉప్పు, కారం అన్నీ బాగా కలపాలి. మారినేట్ చేసి సిద్ధంగా పెట్టుకుననన చికెన్ ముక్కలని ఈ కోటింగ్ పొడిలో వేసి దొర్లించుకోవాలి. వీటిని నూనెలో ఎర్రగా వేయించుకుంటే చికెన్ పాప్‌కార్న్ సిద్ధం. వెజ్, నాన్‌వెజ్ ఏ స్టార్టర్‌లు చేసినా.. పదార్థాల్ని ఒకటి రెండు గంటలు మారినేట్ చేసి పెట్టుకుంటే ఆ రుచి ప్రత్యేకంగా ఉంటుంది.

## మష్రూమ్ 65..

**కావాల్సినవి :** పెరుగు-అర కప్పు, అల్లంవెల్లుల్లి పేస్ట్-చెంచా, ఎర్రని కశ్మీరి కారం-రెండు చెంచాలు, జీలకర్ర-చెంచా, ధనియాల పొడి-రెండు చెంచాలు, గరం మసాలా-చెంచా, కరివేపాకు-రెబ్బ, కార్న్‌ఫ్లోర్-రెండు చెంచాలు, మైదా-4 చెంచాలు, నిమ్మరసం-అరచెంచా, ఉప్పు-తగినంత, పుట్టగొడుగులు-200 గ్రా, నూనె-వేయించడానికి సరిపడ, ఉల్లికాడ-ఒకటి, బియ్యప్పిండి-రెండు చెంచాలు.



**తయారీ :** ముందుగా పుట్టగొడుగులని శుభ్రం చేసుకుని నిలువుగా తరిగి పెట్టుకోవాలి. ఒక పాత్రలో పెరుగుని క్రీంలా అయ్యేలా చిలికి పెట్టుకోవాలి. దీనికి అల్లం, వెల్లుల్లిపేస్ట్, గరంమసాలా, కారం, జీలకర్ర పొడి, ధనియాలపొడి, సన్నగా తరిగిన కరివేపాకు, మొక్కజొన్న పిండి, మైదా, బియ్యప్పిండి, ఉప్పు చివరిగా నిమ్మరసం వేసుకోవాలి. స్టౌ వెలిగించి కడాయి పెట్టుకుని నూనె పోసి వేడెక్కాక.. అప్పుడు మొక్కజొన్నపిండి మిశ్రమంలో మష్రూమ్స్‌ని వేసుకోవాలి. ముందే వేసుకుంటే వాటి నుంచి నీళ్లు ఊరి పిండి పలచబడుతుంది. వీలైనంత వరకూ పిండి పలచగా లేకుండా జాగ్రత్తపడాలి. లేదంటే కాస్త వియ్యప్పిండి వేసుకోవాలి. పిండిలో ముంచి మష్రూమ్స్‌ని నూనెలో దోరగా వేయించుకోవడమే. ఉల్లికాడల్ని సన్నగా తరిగి వడ్డించుకుంటే సరి.

## చట్‌పటా ఆలూ..



**కావాల్సినవి :** బేబీ ఆలూ (చిన్న బంగాళాదుంపలు)-15 (ఆలూ ముక్కలు కూడా తీసుకోవచ్చు), ధనియాల పొడి-రెండు చెంచాలు, కారం-చెంచా, ఆమ్‌చూర్ పొడి-రెండు చెంచాలు, గరంమసాలా- చెంచా, వేయించిన నువ్వులు-రెండు చెంచాలు, సోంపు పొడి-చెంచా, ఉప్పు-రుచికి తగినంత, నూనె-తగినంత, కరివేపాకు-రెబ్బ.

**తయారీ :** బంగాళా దుంపల్ని ఉడికించి పొట్టు తీసి పక్కన పెట్టుకోవాలి. వీటిని నూనెలో ఎర్రగా వేయించుకోవాలి. స్టౌ వెలిగించి మరొంక కడాయి పెట్టుకుని కొద్దిగా నూనె పోసుకుని వేడెక్కాక అందులో కరివేపాకు, వేయించిన ఆలూ,పైన చెప్పుకొన్న మసాలా పొడులు వేసి రెండు నిమిషాలు వేయించుకుంటే చట్‌పటా ఆలూ సిద్ధం.

## ప్రాన్ 65 ..

**కావాల్సినవి :** రొయ్యలు-250 గ్రా, పసుపు-పావుచెంచా, మిరియాలపొడి-పావుచెంచా, జీలకర్రపొడి- అరచెంచా, ఉప్పు-తగినం, ధనియాల పొడి-చెంచా, కారం-చెంచా, మొక్కజొన్న పిండి-చెంచా, సెనగపిండి-చెంచా, బియ్యప్పిండి-చెంచా, కరివేపాకు-రెబ్బ, నిమ్మరసం-చెంచా, నూనె తగినంత.



తయారీ : పసుపు వేసి రొయ్యల్ని శుభ్రం చేసుకోవాలి. గిన్నెలో రొయ్యలు, మసాలా పొడులు, పిండ్లు వేసి రొయ్యలకు బాగా పట్టించాలి. చివరిగా నిమ్మరసం, ఉప్పువేసి మరో కలపాలి. ఈ మసాలా పట్టించిన రొయ్యలని ఒక్కోటిగా నూనెలో వేయించుకుంటే ప్రాన్ 65 సిద్ధం.

## క్రిస్పీ కార్న్..

**కావాల్సినవి :** స్వీట్‌కార్న్-కప్పు, మైదా-రెండు చెంచాలు, మిరియాలపొడి-అరచెంచా, వెల్లుల్లి పలుకులు-అరచెంచా, ఉప్పు-తగినంత, నూనె-వేయించడానికి సరిపడ, టాంపరింగ్ కోసం: నూనె-రెండు చెంచాలు, వెల్లుల్లి రెబ్బలు-మూడు, పచ్చిమిర్చి- రెండు, ఉల్లికాడల తరుగు-పావుకప్పు, టొమాటోసాస్-పావుకప్పు, చిల్లీసాస్-చెంచా, సన్నగా తరిగిన క్యాప్సికమ్ ముక్కలు-పావు కప్పు, వెనిగర్-చెంచా, సోయాసాస్-చెంచా, ఉప్పు-తగినంత.



**తయారీ :** ఒక పాత్రలో మొక్కజొన్నపిండి, మైదా, ఉప్పు, మిరియాలపొడి చెంచాన్నర నీళ్లు పోసి కలిపి అందులో మొక్కజొన్న గింజల్ని కలిపి.. డిప్ ఫ్రై చేసుకోవాలి. ఎక్కువగా ఉన్న నూనె పీల్చుకొనేందుకు ఒక టిష్యూ పేపర్‌పై వేసుకోవాలి. వేరే కడాయిలో.. కొద్దిగా నూనె పోసుకుని వెల్లుల్లి పలుకులు, పచ్చిమిర్చి వేయించుకోవాలి. తర్వాత ఉల్లికాడలు. వీటిని సన్నగా తరిగి ఒక నిమిషం వేయించుకుని.. క్యాప్సికమ్ ముక్కలని వేయించుకోవాలి. ఇందులో టొమాటో సాస్, చిల్లీసాస్, సోయాసాస్, వెనిగర్ వేశాక డీప్‌ఫ్రై చేసి పెట్టుకున్న కార్న్ గింజలు, ఉప్పు వేసి వేయించుకుంటే క్రిస్పీకార్న్ సిద్ధం. □

# నీళ్లు చిందవిక !

చిన్న చిన్న గిన్నెలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసేస్తాం. లేదంటే సింక్ చుట్టూ పేరుకుపోయి వికారంగా కనిపిస్తాయి. కడిగే పని తెల్లగానే అయిపోతుంది. కానీ.. చుట్టూ నీళ్లు చిందడం, దుస్తులు తడవటమే చిరాకు తెప్పిస్తుంది. ఆ బాధ నుంచి తప్పించేందుకు 'స్ప్లాష్ గార్‌నడ బోర్డ్' వచ్చేసింది. దీనినన సింక్ కు అమర్చితే.. ఇక నీళ్లు చిందవు. నాణ్యమైన మెటీరియల్‌తో తయారై నదున ఎక్కువ కాలం మన్నుతుంది. ఇదెంత మెత్తగా ఉంటుందంటే అమర్చేటప్పుడు, తీసి శుభ్రం చేసేటప్పుడు చేతులకు ఇబ్బంది ఉండదు. స్టీలు, చెక్క కాదు కనుక తుప్పుపట్టదు. అరిటాకు లాంటి ఈ సాధనం వంటింటి అందాన్నీ పెంచుతుంది. □



# గ్రూప్ ఆఫ్ డెత్‌లో టీమిండియా




## బడా జట్లతో కఠిన పరీక్ష

### ఛాలెంజ్‌గా ఉమెన్స్ టి20 వరల్డ్ కప్

**న్యూఢిల్లీ:** మహిళల టి20 వరల్డ్ కప్-2024 కోసం భారత్ మహిళా జట్టు రెడీ అవుతోంది. అక్టోబరు 3వ తేదీ నుండి యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ వేదికగా ఈ టోర్నమెంట్ జరగనుంది. ఉమెన్స్ టి20 వరల్డ్ కప్ టోర్నమెంట్ టీమిండియాకు గ్రూప్ ఆఫ్ డెత్ కానుంది. బడా జట్లతో కఠిన పరీక్షను ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఈ వరల్డ్ కప్ టోర్నీలో పాల్గొనే జట్లను రెండు గ్రూప్‌లుగా విభజించారు. ప్రతీ గ్రూప్‌లో 5 జట్లు ఉన్నాయి. గ్రూప్ ఎ లో ఇండియా, ఆస్ట్రేలియా, పాకిస్థాన్, న్యూజిలాండ్, శ్రీలంక ఉన్నాయి. ఇక గ్రూప్ బి లో దక్షిణాఫ్రికా ఇంగ్లండ్, వెస్టిండీస్, బంగ్లాదేశ్, స్కాట్లాండ్ ఉన్నాయి. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 23 మ్యాచ్‌లు జరగనున్నాయి. అయితే హర్మన్ ప్రీత్ సేనకు ఈ వరల్డ్ కప్ టోర్నమెంట్‌లో గట్టి పోటీ ఎదురు కానుంది.

ప్రధానంగా మహిళా జట్లలో బలమైన ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, పాకిస్థాన్ వంటి టాప్ టీమ్‌ను ఓడిస్తేనే టోర్నీలో ముందుకు వెళుతుంది. ఆస్ట్రేలియా ఉమెన్స్ టీమ్ ఎంత స్ట్రాంగ్ అనేది ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. వారిని ఓడించాలంటే టీమిండియా అసాధరణ ప్రదర్శన చేయాల్సి ఉంటుంది. ఆస్ట్రేలియా ఉమెన్ టీమ్ 6 సార్లు ఛాంపియన్లు, డిఫెండింగ్ టైటిల్ హోల్డర్‌ను కూడా దక్కించుకున్న చరిత్ర జట్టుకు ఉంది. ఇక న్యూజిలాండ్ మహిళల జట్టు సైతం బలమైనదే. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టీ20 ర్యాంకింగ్స్‌లో ఆ టీమ్ మూడో స్థానంలో ఉంది. మరోవైపు టీమిండియా మొదటిసారి టి20 ప్రపంచ కప్ కైవసం చేసుకునేందుకు లక్ష్యంగా పెట్టుకుంది. ఆస్ట్రేలియా, పాకిస్థాన్‌తో ఇండియా ఆడే మ్యాచ్‌లపై భారీ అంచనాలు ఉన్నాయ. అయితే గ్రూప్ ఎ లో శ్రీలంక మినహాయిస్తూ, మిగిలిన మూడు జట్లపై గెలవడం అంత ఈజీ కాదు. అందుకే టీమిండియాకు ఇది గ్రూప్ ఆఫ్ డెత్ అవుతుందని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి.

**ఇండియా స్క్వాడ్:** హర్మన్ ప్రీత్ కౌర్ (కెప్టెన్), స్మృతి మందాన, షఫాలీ వర్మ, దీప్తి శర్మ, జెమిమా రోడ్రిగ్స్, రిచా ఘోష్, యాస్తికా భాటియా (ఫిట్‌నెస్ సాధించాల్సి ఉంది), పూజా వస్త్రాకర్, అరుంధతి రెడ్డి, రేణుకా సింగ్ ఠాకూర్, దయాళన్ హేమలత, ఆశా శోభన, రాధా యాదవ్, శ్రేయాంక పాటిల్ (ఫిట్‌నెస్ సాధిస్తే), సజన సజీవన్.

**ఆస్ట్రేలియా స్క్వాడ్:** అలిస్సా హీలీ (కెప్టెన్), డార్సి బ్రౌన్, యాష్ గార్డనర్, కిమ్ గార్త్, గ్రేస్ హారిస్, అలానా కింగ్, ఫొటో లిచ్‌ఫీల్డ్, తహ్లియా మెక్‌గ్రాతత్ (వికెట్ కీపర్), సఫీ మోలినక్స్, బెత్ మూనీ, ఎల్లీస్ పెర్రీ, మేగాన్ షట్, అన్నాబెల్ సదర్లాండ్, టేలా వ్లామిన్క్, జార్జియా వేర్‌హామ్.

**పాకిస్థాన్:** ఫాతిమా సనా (కెప్టెన్), అలియా రియాజ్, దయానా బేగ్, గుల్ ఫిరోజా, ఇరామ్ జావేద్, మునీబా అలీ, నష్రా సంధు, నిదా దార్, ఒమైమా సోహైల్, సదాఫ్ షహాస్ సాదియా ఇక్బాల్ (షిట్‌నెస్ సాధిస్తే), సిద్రా అమీన్, సయ్యదా, అరూబ్ షా, తస్మియా రుబాబ్, తుబా హసన్.

**న్యూజిలాండ్:** సోఫీ డివైన్ (కెప్టెన్), జుజీ బేట్స్, ఈడెన్ కార్సన్, ఇజ్జీ గేజ్, మ్యాడీ గ్రీన్, బ్రూక్ మాలిడె, ఫ్రాన్స్ జోనాస్, లి కాస్పెరెక్, మెలీ కెర్, జెస్ కెర్, రోజ్మేరీ మెయిర్, మోలీ పెన్ ఫోల్డ్, జార్జియా ప్లిమ్మర్, హన్నా రోవ్, లీ తహు.




## ఓపెన్ వరల్డ్ బ్యాడ్మింటన్ సెమీస్‌లో భారత్ జోడీ

### చైనీస్ తైపీ జంటపై గెలిచిన గాయత్రి, జాలీ

### క్వార్టర్ ఫైనల్లో ఓడిన వరల్డ్ మాజీ నంబర్ వన్ శ్రీకాంత్

**న్యూఢిల్లీ:** వరుసగా ఐదు టోర్నమెంట్లలో క్వార్ట్ ఫైనల్ దాటి ముందుకు వెళ్ల లేకపోయిన భారత్‌కు చెందిన పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ ద్వయం ఆ అడ్డంకిని ఎట్టకేలకు ఆరో ప్రయత్నంలో అధిగమించింది. మకావ్ ఓపెన్ వరల్డ్ టూర్ సపర్-300 బ్యాడ్మింట్ టోర్నమెంట్‌లో మూడో సీడ్ గాయత్రి-జాలీ జంట సెమీ ఫైనల్లోకి దూసుకెళ్లింది. మకావ్‌లో జరిగిన క్వార్టర్ ఫైనల్లో గాయత్రి-జాలీ జోడీ 21-12, 21-17తో ఆరో సీడ్ చైనీస్ తైపీకి చెందిన సు యిన్ హుయ్-లోన్ జియున్ జంటపై గెలిచింది. గత జూన్‌లో సింగపూర్ ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-750 టోర్నీలో సెమీ ఫైనల్ చేరి తర్వాత గాయత్రి-జాలీ జోడీ ఐదు టోర్నీలు ఆడారు. అయితే ఈ ఐదు టోర్నీలో వారు క్వార్టర్ ఫైనల్ దాటలేకపోయారు. మరోవైపు పురుషుల సింగిల్స్ విభాగంలో భారత్ ఆటగాళ్లు అర్ధంతరంగా ఇంటిదారి పట్టారు. బరిలో మిగిలిన భారత్‌కు చెందిన ఒకే ఒక్కడు ప్రపంచ మాజీ నంబర్ వన్ క్రీడాకారుడు కిడాంబి శ్రీకాంత్ క్వార్టర్ ఫైనల్లో పరాజయంతో వెనుదిరిగాడు. హాంకాంగ్‌కు చెందిన ఎన్జీ కా లాంగ్ అంగుస్‌తో జరిగిన మ్యాచ్‌లో శ్రీకాంత్ 16-21, 12-21తో ఓడిపోయాడు.

## వన్డేలో ఆసిస్ అతి పెద్ద ఓటమి

### ఇంగ్లండ్ చేతిలో ఘోర పరాజయం

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తో జరిగిన వన్డే మ్యాచ్‌లో ఆస్ట్రేలియా ఘోర పరాజయాన్ని చవిచూడాల్సి వచ్చింది. వన్డేల్లో ఇది 4వ అతి పెద్ద ఓటమిగా నమోదైంది. ఇంగ్లండ్-ఆస్ట్రేలియా జట్ల మధ్య ఐదు వన్డేల సిరీస్‌లో నాలుగో మ్యాచ్ లార్డ్స్ వేదికగా జరిగింది. వర్షం కారణంగా అంపైర్లు మ్యాచ్‌ను 39-39 ఓవర్లకు కుదించారు. తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 39 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 312 పరుగులు చేసింది. అనంతరం ఆస్ట్రేలియా జట్టు 24.4 ఓవర్లలో 126 పరుగులలకే కుప్పకూలింది. ఆస్ట్రేలియా కెప్టెన్ మిచెల్ మార్ష్ టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్నాడు. ప్రారంభం నుండి ఇంగ్లండ్ వైపు నుండి చాలా దూకుడు బ్యాటింగ్ కనిపించింది. ఓపెనర్ ఫీల్‌స్టార్ 27 బంతుల్లో 22 పరుగులు చేశాడు. ఇది కాకుండా బెన్ డకెట్ 62 పరుగులు చేశాడు. మిచెల్ స్టార్క్ వేసిన ఒకే ఓవర్‌లో లియామ్ లివింగ్‌స్టోన్ 28 పరుగులు ఇచ్చాడు. ఇక లక్ష్య ఛేదనలో ఆస్ట్రేలియాకు శుభారంభం లభించింది. ఓపెనర్ ట్రావిస్ హెడ్, కెప్టెన్ మిచెల్ మార్ష్‌లు తొలి వికెట్‌కు 8.4 ఓవర్లలో 68 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. మార్ష్ 34 బంతుల్లో 2 ఫోర్లు, 1 సిక్స్ సాయంతో 28 పరుగులు చేశాడు. కాగా ట్రావిస్ హెడ్ 23 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్సర్ల సాయంతో 34 పరుగులు చేశాడు. అయితే ఆ తర్వాత ఇన్నింగ్స్ తడబడింది. జట్టులోని మిడిల్, లోయర్ ఆర్డర్ పూర్తిగా ఫ్లాప్ అయింది. ఇంగ్లండ్ తరపున మాథ్యూ పాట్స్ 4 వికెట్లు తీయగా, బ్రైడెన్ కార్సే 3 వికెట్లు తీయడంతో వెంటనే ఇన్నింగ్స్‌ను ముగించారు. ప్రస్తుతం 5 మ్యాచ్‌ల సిరీస్ 2-2తో సమమైంది. ఇంగ్లండ్ కెప్టెన్ హ్యారీ బ్రూక్ తన అద్భుతమైన ఇన్నింగ్స్‌తో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.



### చైనా ఓపెన్‌లో క్వార్టర్స్‌కు ముందే

## బోపన్న ఓటమి

**న్యూఢిల్లీ:** భారత్ సీనియర్ టెన్నిస్ స్టార్ ఆటగాడు రోహన్ బోపన్న ఓటముల పరంపర కొనసాగుతోంది. యూఎస్ ఓపెన్‌లో క్వార్టర్స్‌కు ముందే ఇంటిదారి పట్టిన బోపన్న తాజాగా శనివారం జరిగిన చైనా ఓపెన్‌లోనూ నిరాశపరిచాడు. అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఎటిపి)-500 టోర్నీ అయిన చైనా ఓపెన్ పురుషుల డబుల్స్‌లో క్రొయేషియాకు చెందిన ఇవాన్ డోడిగ్‌తో కలిసి ఆడిన భారత్ స్టార్‌కు తొలి రౌండ్‌లోనే చుక్కెదురైంది. ఈ మ్యాచ్‌లో బోపన్న ద్వయానికి అన్‌సీడెడ్ ఆటగాళ్లు చెక్ పెట్టారు. చైనా ఓపెన్‌లో ఫేవరెట్‌గా అడుగుపెట్టిన బోపన్న-ఇవాన్ జోడీకి ఫ్రాన్సిస్కోకు చెందిన సెరునుడొలో, నికోలస్ ద్వయం బోపన్న జంటకు గట్టి పోటీ ఇచ్చింది. తొలి సెట్‌ను ఒక్క పాయింట్ తేడాతో గెలుపొంది, రెండో సెట్‌ను కూడా అంతే తేడాతో సొంతం చేసుకుంది. దాంతో బోపన్నద్వయం 5-6, 6-7తోఅనూహ్యంగా ఓటమిపాలైంది.

# రెండో రోజు ఆట రద్దు

## నిరాశలో భారత్, బంగ్లా జట్లు

**న్యూఢిల్లీ:** టీమిండియా-బంగ్లాదేశ్ జట్ల మధ్య జరుగుతున్న రెండో టెస్టు మళ్లీ రద్దయింది. శనివారం నాడు కాన్పూర్ వేదికగా జరగాల్సిన రెండో రోజు ఆట ఒక్క బంతి కూడా పడకుండానే రద్దయింది. వర్షం కారణంగా రెండో రోజు మ్యాచ్‌ను నిర్వహించడం సాధ్యం రాలేదని, అందువల్ల ఈ మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు రిఫరీలు ప్రకటించారు. ఇక కాన్పూర్‌లో గురువారం రాత్రి నుండి వర్షం కురుస్తోంది. దీంతో మైదానం చిత్తడిగా మారింది. అందుకే తొలి రోజు శుక్రవారం ఉదయం 9 గంటలకు టాస్ వేయాల్సి ఉండగా, గంట సేపు ఆలస్యం అయ్యింది. ఇక మ్యాచ్ 10.30 గంటలకు ప్రారంభమైంది. 8.3 ఓవర్ వద్ద ఓపెనర్ జకీర్ హసన్‌ను పేసర్ ఆకాశ్ దీప్ డకౌట్ చేశాడు. ఆకాశ్ వేసిన బంతిని డిఫెన్స్ ఆడబోయిన జకీర్ స్లిప్‌లో యశస్వీ జైస్వాల్‌కు చిక్కాడు. కాసేపటికే మరోఓపెనర్ షదమన్ స్లామ్ 24 పరుగులు చేసేటప్పటికి ఆకాశ్ పెవిలియన్ పంపాడు. అతడిని ఎల్‌బీడబ్ల్యూగా ఔట్ చేశాడు. ఈ దశలో మొమినుల్ హక్,



నజ్ముల్ షాంటో 31పరుగులతో ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేశారు. వీరద్దరూ 3 వికెట్‌కు 51 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. బాంగ్లాదేశ్ 3 వికెట్ల నష్టానికి 107 పరుగులు చేసే సమయానికి వర్షం భారీగా పెరగడంతో ఆ మ్యాచ్‌ను రిఫరీలు రద్దు చేశారు. ఆ సమయంలో బంగ్లా బ్యాటర్లు మొమినుల్ హక్ 40 పరుగులు, ముష్ఫికర్ రహీమ్ 6 పరుగులతో క్రీజులో ఉన్నారు. కాగా ఇప్పటికే రెండు టెస్టుల సిరీస్‌లో భాగంగా ఒక టెస్టు గెలిచిన భారత్ 1-0 ఆధిక్యంలో కొనసాగుతోంది.


# ఇకపై ఈజీగా రుణాలు: ఆర్‌బిఐ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28:** పెద్ద సంఖ్యలో రుణ గ్రహీతలకు ఉపశమనం కలిగించేలా రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. లోన్ల జారీని మరింత సులభతరం చేసే దిశగా, న్యూ టెక్నాలజీ ప్లాట్‌ఫామ్ యూనిఫైడ్ లెండింగ్ ఇంటర్‌ఫేస్ (యుఎల్ఐ) తీసుకురాబోతుంది. ఇది ఒక డిజిటల్ ప్లాట్‌ఫాం. ఇది రుణాల జారీ ప్రక్రియను క్రమబద్ధీకరించి, మరింత సులభతరం చేస్తుందని చెప్పారు స్ప్రెస్ మనీ ఫౌండర్ అండ్ సిఇఒ దిలీప్ మోడీ. ముఖ్యంగా గామీణ ప్రాంతాల్లోని రైతులకు పంట రుణాల జారీకి, చిన్న మొత్తాల్లో లోన్లు పొందాలనుకునే చిన్న వ్యాపారులు వంటి వారికి ఈజీగా లోన్లు అందించేందుకు తోడ్పడుతుంది. యుఎల్ఐని ఇండియాలో మరో యుపిఐగా చెప్పొచ్చు. యుపిఐలా ప్రాచుర్యం కల్పించాలని ఆర్‌బిఐ చూస్తోంది. యుఎల్ఐ అనేది సదరు రుణ గ్రహీత సంబంధిత సమాచారాన్ని అంతా ఒకే ప్లాట్ ఫాంలో నిక్షిప్తం చేస్తుంది. ఇక్కడ ఫైనాన్షియల్, నాన్ ఫైనాన్షియల్ సమాచారం పొందవచ్చు. రుణ గ్రహీత అర్హతను నిర్ధరించేందుకు ఆధార్, ఇ-కెవైసి రికార్డులు, పాన్ వివరాలు, స్టేట్ ల్యాండ్ రికార్డ్స్ వంటివి సరిపోతాయని భావిస్తోంది. రియల్ టైమ్ ప్రాతిపదికన రుణ గ్రహీత డేటా మొత్తం ఒకే ప్లాట్‌ఫాంలో కనిపిస్తుంది. దీంతో రుణం పొందే అర్హతను తెలుసుకునేందుకు పెద్దగా సమయం అవసరం లేదు. దీంతో లోన్ అప్లికేషన్ల పరిశీలన, జారీ ఈజీ అయిపోతుంది. బ్యాంకు బ్రాంచ్‌ను సందర్శించాల్సి అవసరం లేకుండానే సమయాన్ని ఆదా చేస్తూ క్షణాల్లో లోన్ పొందే వెసులుబాటును కూడా ఇది కల్పిస్తుందని తెలుస్తోంది.




## ఎన్ఎస్ఇ, బిఎస్ఇ ట్రాన్సాక్షన్ ఛార్జీలు పెంపు ..

**ముంబై, సెప్టెంబర్ 28:** దేశీయ స్టాక్ మార్కెట్లు కొన్ని నెలలుగా తమ ప్రతాపాన్ని చూపిస్తున్నాయి. ఈ క్రమంలో బుల్ జోరును కొనసాగిస్తూ సరికొత్త జీవిత కాల గరిష్టాలకు ఎగబాకుతున్నాయి. ఈ క్రమంలో బెంచ్ మార్క్ సూచి సెన్సెక్స్ ఇటీవల 85వేల మార్కును అధిగమించింది. మార్కెట్లో రోజు రోజుకూ కొత్త కంపెనీ ఐపిఒలు రావడం కూడా మార్కెట్ బెంచ్ మార్క్ సూచీల పెరుగుదలకు కారణంగా కొందరు నిపుణులు చెబుతున్నారు. వాస్తవానికి భారతీయ స్టాక్ మార్కెట్లు క్రమంగా పెరగడానికి గల కారణాలను పరిశీలిస్తే బలమైన ఆర్థిక అంచనాలు, ప్రపంచ మార్కెట్ పరిస్థితులను మెరుగుపరచడం, సహాయక విధాన నిర్ణయాలు, దేశీయ స్థాయిలో పెట్టుబడులను పెంచడం వంటి కీలక కారణాలు తోడ్పాటును అందిస్తున్నాయి. దీనికి తోడు భారీగా రిటైల్ ఇన్వెస్టర్లు రాకతో లిక్విడిటీ, డిమాండ్ పెరిగిందని నిపుణులు చెబుతున్నారు. సెన్సెక్స్‌ను ట్రాక్ చేస్తున్న కొందరు నిపుణులు వచ్చే యేడాది ప్రారంభంలో సెన్సెక్స్ సూచి లక్ష పాయింట్లకు చేరుకోవచ్చని భావిస్తున్నారు. కాబట్టి కొంతమంది నిపుణులు ఈ విషయంలో భిన్నమైన అభిప్రాయాలను కలిగి ఉన్నారు. వారు మాత్రం బెంచ్ మార్క్ సూచి లక్ష పాయింట్ల స్థాయికి చేరుకోవడానికి దాదాపు మూడేళ్లు పట్టొచ్చని వాదిస్తున్నారు. ఇదిలా ఉండగా, భారతీయ స్టాక్ ఎక్చేంజీలు ఎన్ఎస్ఇ, బిఎస్ఇ కరెన్సీ, ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ డీల్స్ కోసం తమ లావాదేవీల ఛార్జీలను సవరించాయి. ఎన్ఎస్ఇ, బిఎస్ఇ సవరించిన లావాదేవీ ఛార్జీలు అక్టోబర్ 1 నుంచి వర్తిస్తాయని స్టాక్ ఎక్చేంజీలు వేర్వేరు సర్క్యూలర్లలో తెలిపాయి. సెబి స్టాక్ ఎక్చేంజీలతో సహా మార్కెట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో వ్యవహరించే సంస్థల సభ్యులందరికీ ఒకే విధమైన రుసుము నిర్మాణాన్ని తప్పనిసరి చేసిన తర్వాత ఈ చర్య వచ్చింది. ఛార్జీలు సవరించిన తర్వాత కోటి ప్రీమియం ట్రేడ్‌కు రూ.3,250 చెల్లించాల్సి ఉంది. మార్కెట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్‌స్టిట్యూషన్‌ల ఛార్జీలకు సంబంధించి సెబి జులైలో సర్క్యులర్‌లను జారీ చేసింది.




అయితే ప్రస్తుతం మార్కెట్లో ఇన్వెస్టర్లు, నిపుణులు త్వరలోనే సెన్సెక్స్ సూచి లక్ష పాయింట్ల మార్కును తాకుతుందని భావిస్తున్నారు. అయితే ఈ యేడాదే సూచి మార్కును అందుకోవడంలో విజయం సాధిస్తుందా లేక ఇంకా సమయం పడుతుందా అనే దానిపై మార్కెట్లో పెద్ద చర్చ కొనసాగు తోంది.

# భారత్‌లో పెరుగుతున్న వైద్య ఖర్చులు..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28:** దేశంలో వైద్య ఖర్చులు మరింత భారంగా మారుతున్నాయి. ద్రవ్యోల్బణం కారణంగా వీటి వ్యయం వార్షికంగా 14 శాతం మేర పెరుగుతోంది. ఇది కుటుంబాలపై ఆర్థికభారం కానుంది. ఈ విషయాన్ని ఎసికెఒ ఇండియా హెల్త్ ఇన్సూరెన్స్ ఇండెక్స్ 2024 నివేదికలో వెల్లడించింది. దీంతో పాటు పలు ఆసక్తికర విషయాలను ఈ నివేదిక విడుదల చేసింది. ఎసికెఒ విడుదల చేసిన నివేదిక ప్రకారం, చాలా మంది ఆసుపత్రి ఖర్చుల్లో 23శాతం మొత్తాన్ని రుణాల ద్వారా తీరుస్తున్నట్లు తెలిసింది. దీంతో ఈ కుటుంబాలపై తీవ్ర ఆర్థికభారం పడుతోంది. ఆరోగ్య సంరక్షణ ఖర్చుల్లో 62 శాతాన్ని జేబుల నుంచి స్వయంగా వెచ్చిస్తున్నారని తెలుస్తోంది. అనుకోకుండా వచ్చే అనారోగ్య సమస్యల నుంచి బయపడేందుకు మెరుగైన ఆరోగ్య కవరేజీ ముఖ్యమని ఈ నివేదిక అభిప్రాయపడింది. ఢిల్లీ ఎన్‌సిఆర్‌లోనే కిడ్నీకి సంబంధించి ఎక్కువగా క్లెయిమ్‌లు నమోదయ్యాయని నివేదిక తెలిపింది. ఆ తర్వాత కొచ్చి, సికింద్రాబాద్, బెంగళూరు, జైపూర్ నగరాల్లో కిడ్నీ సంబంధిత క్లెయిమ్‌ల సంఖ్య సగటు కంటే అధికంగా ఉందని వెల్లడించింది. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న వారి సగటు వయసు 47 కాగా, ఈ సమస్య కారణంగా అందించిన చికిత్సతో నమోదైన బిల్లు మొత్తం ఒక్కరికి గరిష్టంగా రూ.24,73,894గా ఉందని తెలిపింది. కోల్‌కత్తా, ముంబై నగరాల్లో మరీ ముఖ్యంగా 31-35 మధ్య వయసున్న వారు ఎక్కువగా గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నట్లు వెల్లడించింది. కేన్సర్ రేటు రానున్న యేళ్లలో పెరిగే అవకాశం ఉందని నివేదిక తెలిపింది. 2020 నుంచి 2025 నాటికి కేన్సర్ కేసులు 13శాతం పెరగొచ్చని అంచనా వేసింది. ఇదిలా ఉండగా, తాజాగా కేంద్రకేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోని 70 యేళ్లు, అంతకంటే ఎక్కువ వయసు కలిగిన సీనియర్ సిటిజన్లందరికీ ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా కింద బీమా కవరేజ్ అందిస్తున్నట్లు ప్రకటించింది. దీంతో ఆర్థికస్థితితో సంబంధం లేకుండా రూ.5 లక్షల వరకు ఉచిత చికిత్స సౌకర్యాన్ని పొందొచ్చు.



# భారీగా పెరిగిన నిత్యావసరాల ధరలు


**ముంబై, సెప్టెంబర్ 28:** దసరా పండుగకు ముందు నిత్యవసర సరుకుల ధరలు పెరగడంతో సామాన్యుడు భగ్గుమంటున్నాడు. కూరగాయల ధరలు, పప్పులు, నూనెలు, బియ్యం ఇలా ఒక్కటేమిటీ దేనిని పట్టుకున్నా షాక్ కొట్టేలా ఉంది పరిస్థితి. పిల్లల చదువులు, ఇంట్లో నిత్యావసర సరుకులు, ఇంటి కిరాయిలు ఇతర ఖర్చులకు అరకొర సంపాదించే సామాన్యుడి జీతం నెల తిరిగేసరికి ఆవిరైపోతుంది. ఇక దినసరి కూలీ విషయం సరేసరి. నిత్యావసర సరుకులు పెరుగుదలపై ప్రభుత్వ నియంత్రణ లేకపోవడంతో ఇష్టారీతిగా సరుకులధరలు పెరిగిపోతున్నాయి. ఫలితంగా సామాన్యుడు పెరిగిన ధరలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నాడు. గత కొంతకాలంగా పెరిగినధరలు, ఇతర వ్యయాలతో కుటుంబ బడ్జెట్ తలకిందులవుతుంది. ఇంటి కిరాయిలు, పాలు, చక్కెర, పప్పులు, బియ్యం, కూరగాయలు, ఇలా ఒక్కటేమిటి అన్ని రకాల నిత్యావసర ధరలు భగ్గుమంటున్నాయి. పెరిగిన ధరలతో సామాన్యుల నోట మాట రావడం లేదు. ప్రస్తుతం లీటరు నూనె ప్యాకెట్‌పై ఏకంగా రూ.20 నుంచి రూ.45కు పెరిగింది. బియ్యం ధరలు క్వింటాల్‌కు రూ.300 నుంచి రూ.500 పెరిగాయి. ఇక పప్పుల ధరలు కూడా కొండెక్కి కూర్చున్నాయి. అందులో భాగంగా కందిపప్పు కేజీ రూ.150నుంచిరూ.175, పెసరపప్పుకేజీరూ.135 నుంచి రూ.150, మినపప్పు రూ.135కి చేరింది. అల్లం కిలో రూ.100 నుంచి రూ.150 వరకుఉంది. వెల్లుల్లి కిలోరూ.300 నుంచి రూ.360, ఎండు మిర్చి రూ.200గా ఉంది. ఇక ఉల్లిధరలు అయితే రూ.60 నుంచి కిందకు దిగడం లేదు. అటూ కూరగాయల ధరలు కూడా అంతే ఉన్నాయి.



## వాణిజ్యం

# బుక్ మై షో సిఇఒకు సమన్లు

**ముంబై, సెప్టెంబర్ 28:** ప్రముఖ టిక్కెట్ బుకింగ్ ప్లాట్‌ఫామ్ బుక్ మై షో సిఇఒ, సహ వ్యవస్థాపకుడు అశీష్ హేమరాజనికి చుక్కెదురైంది. బ్రిటిష్ రాక్ బ్యాండ్ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి సంబంధించిన టిక్కెట్లను బ్లాక్‌లో విక్రయించిన ఆరోపణ తీవ్ర వివాదానికి దారితీసింది. దీంతో ముంబై పోలీసులు ఆయనకు సమన్లు జారీ చేసినట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. సిఇఒతో పాటు కంపెనీ టెక్నికల్ హెడ్‌కు కూడా సమన్లు పంపినట్లు తెలుస్తోంది. వచ్చే యేడాది జనవరిలో 19 నుంచి 21 వరకు నవీ ముంబైలోని డివై పాటిల్ స్టేడియంలో కోల్డ్ ప్లే కార్యక్రమం జరగనుంది. బ్రిటిష్ రాక్‌బ్యాండ్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కన్సర్ట్‌కు అనూహ్య స్పందన వస్తోంది. దీంతో బ్లాక్‌లో ఈ ప్రోగ్రామ్ టిక్కెట్ల విక్రయం జరిగినట్లుగా ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ అంశంపై న్యాయవాది అవిత్ వ్యాస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కోల్డ్‌ప్లే టిక్కెట్ ధర వాస్తవానికి రూ.2500 ఉందని, కానీ థర్డ్‌పార్టీ ద్వారా రూ.3 లక్షలకు విక్రయిస్తున్నారని అందులో ఆరోపించారు. కోల్డ్‌ప్లే అభిమానులను బుక్‌మై షో మోసం చేసిందని, అందుకుగానూ వీరిపై కేసు నమోదుచేయాలని ఆయన కోరారు. ఇచ్చిన ఫిర్యాదుపై ముంబై పోలీస్ ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ విచారణ ప్రారంభించింది. ఇప్పటికే పలువురు బ్రోకర్లను గుర్తించింది.




# 4 బిలియన్ డాలర్లతో అదానీ డేటా సెంటర్

**ముంబై, సెప్టెంబర్ 28:** ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా డేటా సెంటర్లకు భారీ డిమాండ్‌ఏర్పడింది. దీంతో దిగ్గజ కంపెనీలు ఈ వ్యాపారంపై దృష్టిసారించాయి. ఈ నేపథ్యంలో దేశీయ దిగ్గజ సంస్థ అదానీ గ్రూప్ ఒకడుగు ముందుకేసి 4 బిలియన్ డాలర్లతో డేటా సెంటర్‌విస్తరన చేపట్టడానికి ప్రయత్నాలను వేగవంతం చేస్తుంది. డేటా సెంటర్ సేవలతో అదానీ గ్రూప్ తన అవసరాలను తీర్చుకోవాలని చూస్తుంది. ఇప్పటికే సంస్థ ఆధ్వర్యంలోని అదానీ కన్నెక్స్ ప్రైవేట్ లిమిటెడ్, అదానీ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్, వర్జీనియా-ఆధారిత ఎడ్జ్‌కనెక్ట్ మధ్య జాయింట్ వెంచర్, ప్రస్తుతం 17 మెగావాట్ల డేటా సెంటర్ సామర్థ్యాన్ని నిర్వహిస్తోంది. దీనితో పాటు నిర్మాణ దశల్లో 210 ఎండబ్ల్యూల ప్రాజెక్ట్ జరుగుతుంది. డేటా సెంటర్ సేవలకు డిమాండ్ విపరీతంగా పెరగడంతో, అదానీ గ్రూప్ ఇప్పుడు ఒకటి నుంచి 1.5 గిగావాట్ల డేటా సెంటర్ సామర్థ్యాన్ని రాబోయే ఒకటి నుంచి రెండు సంవత్సరాలలో సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీంతో భారీ ఖర్చులకు కూడా వెనుకాడడం లేదు. అందుకే వేగంగా ఈ సామర్థ్యాన్ని సాధించడానికి అదనంగా 4బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టాలని కంపెనీయోచిస్తోంది. వ్యూహాత్మక మార్పులో భాగంగా డేటా సెంటర్ వ్యాపారంలోకి నిధులను మళ్లించడానికి ఇతర రంగాల్లో పెట్టుబడులు తగ్గించే అవకాశం ఉంది. ప్రస్తుతం అదానీగ్రూప్ భారత దేశ డేటాసెంటర్ మార్కెట్లో కేవలం 2.5 శాతంవాటాను మాత్రమే కలిగి ఉంది. ఇది దాని ప్రస్తుత సామర్థ్యం 700 ఎండబ్ల్యూ నుంచి 2030 నాటికి 4 జిడబ్ల్యూకి విస్తరిస్తుంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.